| 7 | **పాఠం పేరు యుద్ధకాండ**<br>• వ్యక్తీకికరణ – సృజనాత్మకత<br>• లఘుప్రశ్నలు<br><br>• వ్యాసరూప ప్రశ్నలు<br><br>• పాత్రస్వభావాలు: | | • లఘుప్రశ్నలు<br>1. ఉత్తమ సేవకుని గూర్చి చెప్పించటం<br>2. చెవిటి వాని ముందు శంఖమూదినట్లయిన హితబోధను చెప్పించటం.<br>3. సుగ్రీవుని రావణుడు గర్జించిన విధము చెప్పించడం<br><br>1. వానరసైన్యం లంకను చేరిన విధము చెప్పించటం.<br>2. రామ రావణ యుద్ధాన్ని వర్ణించి చెప్పించటం<br>3. శ్రీరామ రాజ్యాన్ని గురించి చెప్పించడం.<br>4. సేతువు నిర్మాణం గూర్చి చెప్పించటం<br>• విభీషణుడు, కుంభకర్ణుడు, ఇంద్రజిత్తు స్వభావాలను చెప్పించడం. | • ఉత్తమ సేవకుని గూర్చి రాయగలుగును.<br>• విభీషణుని హితబోధను రాయగలుగును.<br>• రావణ గర్జనను రాయగలుగును.<br><br>• రామరావణయుద్ధాన్ని రాయగలుగును.<br><br>• సేత నిర్మాణం గూర్చి రాయగలుగును.<br>• ఇంద్రజిత్తు, విభీషణుడు స్వభావములు రాయగలుగును. | • వానర సైన్యం లంకను చేరుటను రాయగలుగును.<br><br>• శ్రీరామ రాజ్యాన్ని గురించి రాయగలుగును.<br><br>• కుంభకర్ణుని స్వభావం రాయగలుగును. |

# A.P. Government 2020-2021 వార్షిక విద్యా ప్రణాళిక
# 10వ తరగతి తెలుగు

విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • జాతీయాలు<br><br>• వాక్యాల అంతరార్థం గ్రహింప చేయుట<br><br>• వాక్యాల గుర్తింపు. | | • చెవిటివాని ముందు శంఖం ఊదినట్లునకు సందర్భం చెప్పించటం.<br>1. నీవు యుద్ధంలో అలసిపోయావు. సేద దీర్చుకానిరా అన్న రాముని మాటలు నుండి గ్రహించిన విషయాన్ని చెప్పించటం.<br>2. వానరా! భళా! నాకు శత్రువువే అయినా, నీ శక్తిని మెచ్చుకుంటున్నాను అన్న రావణుని మాటల అంతరార్థాన్ని చెప్పించటం.<br>3. సీతను రామునికి అప్పగించడమే అన్ని విధాల మంచిది అన్న విభీషణుని మాటల అంతర్థాన్ని చెప్పించడం.<br>1. అన్నా! అనవసరంగా కోపించడం మంచిది కాదు. అది ధర్మానికి ఆటంకమౌతుంది.<br>2. శ్రీరాముడు సుగ్రీవుణ్ణి సున్నితంగా మందలించాడు.<br>3. రామ లక్ష్మణులు నాగాస్త్ర ప్రభావం నుండి విముక్తులైనారు.<br>1. యుద్ధ స్ఫూర్తిని చాటడం రావణుడు:<br>2. రామరాజ్యం అన్న మాట ఆదర్శమై నిలిచింది.<br>3. వ్యక్తులు జీవించి ఉన్నంత వరకే వైరముండాలి<br>4. నలుడు శిల్పకళా నిపుణుడు | • సందర్భముగ రాయగలుగును<br><br>• రాముని మాటల అంతరార్థము రాయగలుగును.<br><br>• విభీషణుని మాటల అంతరార్థాన్ని రాయగలగును.<br><br>• యుద్ధకాండకు చెందిన వాక్యము అని రాయగలగును<br>• ఈ వాక్యము యుద్ధకాండకు చెందిననదిగా రాయగలుగును.<br>• వరుసక్రమంలో సంఘటనలను రాయగలుగును. | • రావణుని మాటల అంతరార్థము: రాయగలుగును.<br><br>• ఈ వాక్యం యుద్ధకాండకు చెందినది రాయగలుగును. |

# 10వ తరగతి - తెలుగు

## 1. మాతృభావన

పాఠానికి సంబంధించిన వీడియోలు QR SCAN చేసి చూడగలరు

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. ఏ ప్రశ్నగానైనా అడగవచ్చు.**
**కవి పరిచయం, నేపథ్యం, ప్రక్రియ)**

### కవి పరిచయం

| | | |
|---|---|---|
| కవి | : | శ్రీ గడియారం వేంకట శేషశాస్త్రి |
| కాలం | : | 20వ శతాబ్దం (1901-1981) |
| మూలగ్రంథం | : | శ్రీశివభారతం |
| ఇతర రచనలు | : | 1. మురారి 2. పుష్పబాణ విలాసం 3. మల్లికామారుతం 4. శ్రీనాథ కవితాసామ్రాజ్యం 5. రఘునాథీయం |
| బిరుదులు | : | 1. కవితా వతంస 2. కవిసింహ 3. అవధాన పంచానన |

ఇతర విషయాలు :
- ఈయన కడప జిల్లా జమ్మలమడుగు తాలూకా, నెమళ్ళదిన్నె గ్రామంలో జన్మించారు.
- ఈయన తల్లిదండ్రులు నరసమాంబ, రామయ్యలు.
- ఆధునిక కవులలో ప్రముఖుడైన ఈయన దుర్భాక రాజశేఖర శతావధానితో కలిసి కొన్ని కావ్య నాటకాలు రచించారు.
- 'మాతృభావన' అనే పాఠ్యభాగం 'శ్రీ శివభారతం' అనే చారిత్రక కావ్యం నుండి స్వీకరించడిందీ.

### పాఠ్యభాగ నేపథ్యం

మొదటి దండయాత్రలో 'కళ్యాణి' దుర్గాన్ని జయించిన తరువాత అబ్బాజీ, సోన్ దేవుడు, విజయోత్సాహంతో శివాజీ వద్దకు వస్తాడు. అప్పుడు సోన్‌దేవుడు శివాజీతో "దేవా మీ ఆజ్ఞ ప్రకారం కళ్యాణి దుర్గాన్ని జయించి, దాని సర్దారులను, రాణివాసపు స్త్రీలను బందీలుగా తెచ్చాను" అని మనవి చేశాడు. ఇది విన్న శివాజీ పరస్త్రీలు తల్లులతో సమానమని చెప్పి, ఆమెకు అగౌరవం కలిగించినందుకు చింతిస్తూ, ఇలా చేయడం తగదని శివాజీ, అబ్బాజీ సోన్‌దేవునితో హితవు పలకటమే ఈ పాఠ్యభాగ నేపథ్యం.

### 'చారిత్రక కావ్యం' (సాహిత్య ప్రక్రియ)

- ప్రసిద్ధ ఇతివృత్తాలతో, ఉదాత్తమైన నాయకా నాయకులతో కూడి, శ్రోతలకు, పఠితలకు మనోల్లాసాన్ని కల్గించగలది కావ్యం.
- కావ్యంలో శృంగార, భక్తి, వీర రసాలకు ప్రాధాన్యం ఎక్కువగా ఉంటుంది.
- కథాకథనానికి కూడా ప్రాధాన్యం ఉంటుంది.
- కావ్యంలో చరిత్రపరమైన అంశాలను ఇతివృత్తంగా స్వీకరించి, కావ్యాన్ని రచిస్తే దానిని 'చారిత్రక కావ్యం' అంటారు.

ఉదా : శ్రీ శివభారతం, రాణా ప్రతాపసింహ చరితము

**Note :- ఈ క్రింది పాఠ్యభాగ సారాంశం మొత్తం గుర్తుండేదాకా చదువుకొని పరీక్ష నందు లఘు, వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం మీ సొంతమాటల్లో వ్రాయగలరు.**

### పాఠ్యభాగ సారాంశం

సోన్‌దేవుడు కళ్యాణదుర్గం సర్దారులను రాణివాసపు స్త్రీలను బంధించి తీసుకువచ్చాడు. దానితో శివాజీకీ కోపం వచ్చింది. అపుడు శివాజీ "ఆ... ఏమిటీ? పవిత్రమైన రాణివాసపు స్త్రీలను బంధించి తెచ్చావా? ఏ హిందువైనా ఈ విధంగా న్యాయం తప్పి ప్రవర్తిస్తాడా? నేను స్త్రీలను గౌరవంగా చూడాలనే ఆజ్ఞ ఇచ్చాను. దానిని నీవు పాటించవా? కళ్యాణిదుర్గాన్ని జయించాననే గర్వం చేత నీ ప్రాణానికి నీవే ఆపద తెచ్చుకుంటావా? నీవు చేసిన ఈ చెడు పనిని నేను సహించను" అని అన్నాడు.

శివాజీకి కోపంతో కన్నులు ఎర్రబడ్డాయి. పెదవులు అదిరిపడ్డాయి. కనుబొమ్మలు ముడుచుకున్నాయి. భయంకరంగా 'హుం'కరిస్తున్నాడు. ఇలా కోపంతో ఉన్న శివాజీ తన కోపాన్ని దిగమింగుకొని రాణివాసపు స్త్రీలను బంధవిముక్తులను చేయమని సోన్‌దేవుడిని ఆజ్ఞాపించాడు. అప్పుడు సోన్‌దేవుడు వెంటనే వారికి బంధవిముక్తులను చేసి, వినయంతో శివాజీతో ఇలా అన్నాడు. ప్రభూ! నన్ను క్షమించండి. కళ్యాణిదుర్గపు సర్దారులను బంధించి తీసుకు వచ్చే తొందరలో నేను స్త్రీలను కూడా బంధించి తెచ్చాను. నాకు ఈ స్త్రీల పట్ల ఎటువంటి చెడు ఆలోచన లేదు. "మీ పాదాల మీద ఒట్టు" అని అనగానే శివాజీ కొంత శాంతించాడు.

శివాజీ మేలి ముసుగులో ఉన్న యవనకాంతతో "అమ్మా! మా సోన్‌దేవుడు చేసిన తప్పును క్షమించు. ఈ హిందూ దేశంలో స్త్రీలు పుణ్యదేవతల వంటి వారు. ఈ తప్పు మన్నించు. అనసూయాదేవి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను సైతం తన పాతివ్రత్య శక్తితో చంటి బిడ్డలుగా మార్చి జోలపాడింది. సతీ సావిత్రి తన భర్త ప్రాణాలు దక్కించుకోవడం కోసం యమధర్మరాజునే ఎదిరించింది. సీతమ్మ అగ్ని పరీక్షను ఎదుర్కొని, మండే మంటలలో పూలరాశిలో సంచరించినట్లు సంచరించి బయటకు రాగలిగింది. సుమతీ అనే పతివ్రత తన భర్త ప్రాణాలను రక్షించుకోవడానికి, సూర్యుణ్ణి ఉదయించకుండా ఆపగలిగింది. పుట్టినింటికీ, మెట్టినింటికీ కీర్తిప్రతిష్టలు తెచ్చిన పుణ్యస్త్రీలు ఈ హిందూదేశంలో ఎందరో ఉన్నారు. వీళ్ళందరిని అవమానించిన వారు సర్వసంపదలు పోగొట్టుకుంటారు. వారి వంశం కూడా నిలవదు. పూర్వం రావణుడు సీతాదేవిని అపహరించి తాను నాశనం అయ్యాడు. భారత భూమిపై ఇలాంటి చెడు పనులు జరుగవు. నీవు యవన స్త్రీవి అయితే కావచ్చు. కానీ ఈ హిందువులు చేసే పూజను స్వీకరించు. నీ రూపం నాలో లేకపోవచ్చు. కానీ నీవు నాకు తల్లివంటి దానివి. నేను నిన్ను కన్నతల్లిని గౌరవించినట్లే గౌరవిస్తాను. మా సర్దారుడు తొందరలో చేసిన తప్పును క్షమించు. నా సైన్యాన్ని నీకు తోడుగా ఇచ్చి మీ ఇంటికి నిన్ను గౌరవంగా పంపిస్తాను." అని శివాజీ అన్నాడు.

శివాజీ ఆ యవన స్త్రీకి బహుమతులు ఇచ్చి సన్మానించాడు. మిగిలిన బంధించబడిన సర్దారులకు హితవు చెప్పి వారిని కూడా బీజాపురానికి తిరిగి పంపాడు. వారికి రక్షణగా తన సైనికులను కూడా పంపించాడు. శివాజీ సోన్‌దేవునితో ఇలా అన్నాడు. పరస్త్రీలు తల్లులవలె పూజార్హులు. వాళ్ళని ఏ పరిస్థితులలోనూ అవమానించగూడదు. ఇదే నా ఆదర్శం. నా ఆజ్ఞ కూడా ఇదే. నా సేనాధిపతులు దీన్ని ఆచరించాలి. నీవు కావాలని ఇలా చేయలేదని భావిస్తున్నాను. నీ యందు తప్పులేదని భావిస్తున్నాను. ఈ విధంగా శివాజీ స్త్రీలను తల్లులవలె గౌరవించాలనే ఆదర్శాన్ని ఆచరించి చూపాడు.

## పద్యాలు - ప్రతిపదార్థాలు - భావాలు

*** (పువ్వు) గుర్తు గల పద్యాలు మాత్రమే పరీక్షల్లో వస్తాయి కాబట్టి వాటికి మాత్రమే ప్రతిపదార్థాలు ఇవ్వడం జరిగింది.**

1. * శా॥"ఆ-యేమీ? యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వా? యే హైందవుడైన నీ గతి నమర్యాదన్ బ్రవర్తించునే?
మాయాజ్ఞన్ గమనింపవో? జయ మదోన్మాదంబునన్ రేఁగి, నీ
యాయుస్సూత్రము లీవత్రుంచుకొనెదో? యౌద్ధత్య మోర్వన్ జుమీ"

**ప్రతిపదార్థం :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆ-యేమీ? (ఆ+ఏమీ) | = | ఆ...... ఏమిటి? | మా + ఆజ్ఞన్ | = | నా ఆజ్ఞను |
| పుణ్య + ఆవాసమున్ | = | పుణ్యానికి నిలయమైన | గమనింపవో? | = | పాటించవా? |
| ఒక | = | ఒక | జయ | = | యుద్ధంలో పొందిన విజయం వలన |
| రాణివాసమును | = | అంత:పుర స్త్రీలను | మద+ ఉన్మాదంబున్ | = | గర్వం మత్తులో |
| తెచ్చినావా? | = | బందీగా తీసుకొచ్చావా? | రేఁగి | = | విజృంభించి |
| ఏ హైందవుడు + ఐనన్ | = | హిందూ దేశస్థుడు, ఎవడైనా (హిందువు అనువాడు ఎవడైనా) | నీ ఆయు: సూత్రాలు | = | నీ యొక్క ప్రాణాలనే సూత్రాలు |
| | | | ఈవ | = | నీవే |
| ఈ గతిన్ | = | ఈ విధంగా | త్రుంచుకొనెదో? | = | తెంచుకుంటావా? |
| అమర్యాదన్ | = | మర్యాద లేకుండా | ఔద్ధత్యం | = | ఈ తెగింపును |
| ప్రవర్తించునే? | = | ప్రవర్తిస్తాడా? | ఓర్వన్+చుమీ | = | సహింపను సుమా! |

**భావం:** ఆ ........... ఏమిటి? పుణ్యానికి నిలయమైన ఒక రాణివాసాన్ని బందీగా తెచ్చినావా? ఏ హైందవుడైనా ఈ విధంగా మర్యాద తప్పి ప్రవర్తిస్తాడా? నా ఆజ్ఞను నీవు గమనించలేదా? విజయ గర్వం మత్తులో చెలరేగి నీ ప్రాణానికి నీవే ఆపద తెచ్చుకొంటావా? నీవు చేసిన ఈ పనిని నేను సహించను" అని శివాజీ, సోన్ దేవునితో పలికిన భావం.

2.✱ మ॥ "శివరాజంతట మేల్ముసుంగుదెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిఁబోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱగ జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవభూజంగమ పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమీ!"

**ప్రతిపదార్థం :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| అంతట | = | అప్పుడు | పాఱగన్ | = | ప్రసరించగా |
| శివరాజు | = | శివాజీ మహారాజు | చూచి | = | ఆమె వైపు చూచి |
| మేల్ముసుంగున్ | = | మేలు ముసుగు యొక్క (బురఖా) | వనితా రత్నంబుల్ | = | రత్నాల వంటి స్త్రీలు |
| తెరలోన్ | = | తెర లోపల (ముసుగు చీరలో) | ఈ భవ్య హైందవ భూ | = | ఈ శుభప్రదమైన భారత భూమిపై |
| స్నిగ్ధ+అంబుద | = | దట్టమైన మేఘముల యొక్క | జంగమ | = | సంచరించే |
| ఛాయలోన్ | = | నీడలో | పుణ్యదేవతలు | = | పవిత్రమైన దేవతా స్వరూపులు |
| నవసౌదామినిన్ | = | క్రొత్త మెరుపు తీగను | మాతా! | = | తల్లీ! |
| పోలున్ | = | పోలినట్లు ఉన్న | తప్పున్ | = | చేసిన తప్పును |
| ఆ యవన కాంతా రత్నమున్ | = | రత్నము వంటి ఆ యవన దేశపు స్త్రీ మీద (మహమ్మదీయ స్త్రీమీద) | సైరింపుమీ | = | క్షమింపుము |
| | | | (అని) పల్కెన్ | = | అని పలికెను |
| భక్తి గౌరవముల్ | = | భక్తి గౌరవాలు | | | |

**భావం :** అప్పుడు శివాజీ, "మేలు ముసుగు తెరలో, దట్టమైన నీలి మేఘం చాటున ఉన్న మెరుపు తీగ లాంటి యవన స్త్రీని భక్తి గౌరవాలతో చూస్తూ "స్త్రీలు శుభప్రదమైన ఈ హైందవ భూమిపై సంచరించే పుణ్య దేవతలు. తల్లీ మా తప్పును క్షమించు" అని యవనస్త్రీతో పలికిన భావం.

3.✱మ॥ అనలజ్యోతుల నీ పతివ్రతల ఁబాపాచారులై డాయు భూ
జనులెల్లన్ నిజసంపదల్ దొఱఁగి యస్తధ్వస్తులై పోరె? వి
త్తనమే నిల్చునె? మున్నెఱుంగమె పులస్త్యబ్రహ్మసంతాన? మో
జననీ! హైందవ భూమి నీ పగిది దుశ్చారిత్రముల్ సాగునే?

**ప్రతిపదార్థం :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఓ జననీ! | = | ఓ తల్లీ! | విత్తనమే | = | వంశమే |
| అనల జ్యోతులన్ | = | అగ్ని జ్వాలల వంటి | నిల్చునె? | = | నిలబడుతుందా? |
| ఈ పతివ్రతలన్ | = | పాతివ్రత్యం గల పుణ్య స్త్రీలయందు | మున్ను | = | పూర్వం |
| పాప+ఆచారులు+ఐ | = | నీచమైన ప్రవర్తన (కలవారై) | పులస్త్య బ్రహ్మసంతానమున్ | = | పులస్త్య బ్రహ్మ వంశంలోని రావణుని గూర్చి |
| డాయు | = | సమీపించునట్టి | ఎఱుంగమె? | = | మనకు తెలియదా? |
| భూజనులు+ఎల్లన్ | = | భూమి మీదున్న ప్రజలందరూ | హైందవ భూమిన్ | = | భారత భూమిపై |
| నిజసంపదల్ | = | తమ సంపదలను | ఈ పగిదిన్ | = | ఈ విధమైన |
| తొఱగి | = | పోగొట్టుకొని | దుశ్చారిత్రముల్ | = | చెడు పనులు |
| అస్తధ్వస్తులై | = | సర్వనాశనమై | సాగునే | = | సాగుతాయా? (సాగవు) |
| పోరె? | = | పోకుండా ఉంటారా? | | | |

**భావం :** ఓ తల్లీ! "అగ్ని జ్వాలల వంటి పతివ్రతల పట్ల అపచారం చేసేవారు, తమ సంపదలు కోల్పోయి నాశనమైపోరా? అసలు వంశం నిలుస్తుందా? పులస్త్య బ్రహ్మ సంతానమైన రావణాసురుని పతనం గురించి మనకు తెలియదా? భారతభూమిపై ఇటువంటి చెడుపనులు సాగుతాయా?" అని శివాజీ ఆ యవన స్త్రీతో పలికిన భావం.

4.✱శా॥ మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గని నొచ్చుకోకు, నినుఁజేర్తున్ నీ గృహం బిప్పుడే,
నా సైన్యంబును దోడుగా బనిచెదన్, నా తల్లిగా ఁదోడుగా
దోసిళ్లన్ నడిపింతు; నీ కనులయందున్ దాల్మి సారింపుమీ!

ప్రతిపదార్థం :

| | | | | | |
|---|---|---|---|---|---|
| మాసర్దారుడు | = | మా సేనాని సోన్ దేవుడు | చేర్తున్ | = | చేరుస్తాను |
| తొందరన్+పడి | = | తొందరపాటు పడి | తోడుగాన్ | = | నీకు సహాయంగా (రక్షణగా) |
| అసన్మార్గంబునన్ | = | చెడు మార్గంలో | పనిచెదన్ | = | పంపుతాను |
| పోయెన్ | = | వెళ్ళాడు | నా తల్లిగాన్ | = | నా తల్లివలె |
| ఈ దోసంబున్ | = | ఈ అపరాధాన్ని (తప్పును) | తోడుగాన్ | = | నా తోబుట్టువు వలె |
| కని | = | చూచి | దోసిళ్ళన్ | = | (నా) అర చేతులపై |
| నొచ్చుకోకు | = | బాధపడకు | నడిపింతున్ | = | నడిపిస్తాను |
| ఇప్పుడే | = | ఈ సమయంలో (ఈ క్షణమే) | నీ కనుల+అందున్ | = | నీ కళ్ళయందు |
| నినున్ | = | నిన్ను | తాల్మిన్ | = | సహనాన్ని |
| నీ గృహంబు | = | నీ ఇంటికి | సారింపుమీ! | = | ప్రదర్శించుము |

**భావం :** మా సర్దారుడు తొందరపాటు వల్ల జరిగిన ఈ దోషానికి బాధపడకు. నిన్ను ఇప్పుడే నీ ఇంటికి చేరుస్తాను. నా సైన్యాన్ని తోడుగా పంపిస్తాను. నా తల్లిగా భావించి నిన్ను దోసిళ్ళపై నడిపిస్తాను. నీ కళ్ళలో సహనం చూపుము" అని శివాజీ యవన కాంతతో పలికిన భావం.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. శివాజీ కొలువులోని వారంతా నిశ్చేష్టులవటానికి కారణం ఏమిటి?**

జ. సోన్‌దేవుడు కళ్యాణి దుర్గాన్ని జయించి, ఆ దుర్గంలోని రాణివాసపు స్త్రీని కూడా, ఆ సర్దారుతో పాటు బంధించి తెచ్చాడు. శివాజీ దానిని సహించక "ఆ.... ఏమిటి? పుణ్యానికి నిలయమైన ఒక రాణివాసపు స్త్రీని బందీగా తీసుకొని వచ్చావా? ఏ హైందవుడైనా ఈ విధంగా మర్యాద తప్పి ప్రవర్తిస్తాడా? నా ఆజ్ఞను నీవు గమనించలేదా? విజయం పొందిన గర్వం అనే మత్తులో చెలరేగి నీ ప్రాణానికి నీవే ఆపద తెచ్చుకొంటావా? నీవు చేసిన ఈ పనిని నేను సహించను" అంటూ ఎర్రబడిన కన్నులతో, అదిరిపడే పై పెదవితో గొప్ప 'హుంకారంతో, కదలాడే కనుబొమ్మలముడితో గర్జిస్తున్న శివాజీ యొక్క ఆ కోపాన్ని చూసి కొలువులోని వారంతా నిశ్చేష్టులయ్యారు.

**2. భారతదేశ భాగ్యకల్పలతలని శివాజీ ఎవరిని ఎలా కీర్తించాడు?**

జ. **1. అనసూయ :** త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను, అనసూయ తన పాతివ్రత్యంతో వారిని చంటి బిడ్డలుగా చేసి, జోలపాటలు పాడిన మహనీయురాలు.

**2. సావిత్రి :** యమధర్మరాజు పాశాన్ని (త్రాడును) ఎదిరించి తన భర్త ప్రాణాన్ని రక్షించుకున్న పరమ పావనమూర్తి

**3. సీత :** భగభగమండే అగ్నిగుండంలో పూలరాసిలో తిరిగినట్లు తిరిగి బయటకు వచ్చిన పరమ పతివ్రతామూర్తి సీతమ్మతల్లి,

**4. సుమతీ :** భర్తకోసం సూర్య భగవానుని ఉదయించకుండా నిలిపిన పుణ్యస్త్రీ సుమతీ.

ఈ విధంగా ఎందరో భారతీయ స్త్రీలు, తమ పాతివ్రత్యంతో పుట్టినింటికీ, మెట్టినింటికీ కీర్తిని పెంచారు. వీరంతా భారతదేశ భాగ్యకల్పలతలని శివాజీ కీర్తించాడు.

**3. సోన్‌దేవుని మనస్తత్వాన్ని గురించి పాఠం ఆధారంగా సొంత మాటల్లో వ్రాయండి.**

జ. సోన్‌దేవుడు శివాజీ సైన్యానికి సేనాధిపతి, ప్రభుభక్తి పరాయణుడు, ఆవేశపరుడు, నిగర్వి, నిస్వార్థపరుడు. ఆవేశంలో యుక్తాయుక్త విచక్షణను కోల్పోయి ప్రవర్తించే స్వభావం కలవాడు.

సోన్‌దేవుడు రాణివాసపు స్త్రీని బంధించి తెచ్చినందుకు శివాజీ ఆగ్రహించాడు. వెంటనే వారిని విడిపించి, తీసుకుని రమ్మని శివాజీ ఆజ్ఞాపించాడు. శివాజీ ఆజ్ఞానుసారం సోన్‌దేవుడు యవన స్త్రీ బంధనాలు వెంటనే తొలగించి తీసుకొని వచ్చాడు. దీనినిబట్టి సోన్‌దేవుడు శివాజీ ఆజ్ఞలను తప్పకుండా పాటించే స్వభావం కలవాడని తెలుస్తుంది.

సోన్‌దేవుడు తప్పుచేస్తే క్షమాపణ కోరతాడని, వినయ సంపన్నుడని, శివాజీ అంటే భయభక్తులు కలవాడని తెలుస్తుంది. కాకపోతే కొంచెం తొందరపాటు కలవాడని తెలుస్తుంది.

**4. మీ తోటి బాలికలను మీరెలా గౌరవిస్తారు?**

జ. "భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు" అంటూ మేము ప్రతి దినం ప్రతిజ్ఞ చేస్తాం. ఉపాధ్యాయుల మాటల ప్రభావం మాపై ఎక్కువగా ఉంది. కాబట్టి మా తోటి బాలికలను మాతో సమానంగా గౌరవిస్తాం.

శివాజీ మహారాజు మహిళల పట్ల ఎంత గౌరవ భావాన్ని ప్రకటించాడో, అదేవిధంగా నేను కూడా స్త్రీలను గౌరవించే సద్గుణాన్ని అలవరుచుకుంటాము. బాలికల పట్ల ఏనాడు అమర్యాదగా ప్రవర్తించము. వారికి రక్షణగా నిలుస్తాము. వాళ్ళను మా అక్కాచెల్లెళ్ళుగా భావిస్తాం. ఏ అమ్మాయిలోనైనా మా అక్కనో, చెల్లెలినో చూస్తాం. ఎవరైనా అమ్మాయిలను అగౌరవపరిస్తే సహించం. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెడితే అందరం కలిసి బుద్ధి చెబుతాం. అమ్మాయిలు ధైర్యంగా ఉండేలా చేస్తాం. స్త్రీలను గౌరవించడం మా ప్రధాన కర్తవ్యంగా భావిస్తాము.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. 'మాతృభావన' పాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.**

జ. 'వ్యక్తిత్వం' అనగా వ్యక్తి యొక్క తత్వాన్ని చెప్పేది వ్యక్తిత్వం. శివాజీ వ్యక్తిత్వం పరిశీలించినట్లయితే ఆదర్శమైన వ్యక్తిత్వ గుణాలు మనకు కనిపిస్తాయి.

**శివాజీ పరమత సహనం :** శివాజీకి హిందూమతం పట్ల, మనదేశ సంప్రదాయాల పట్ల ఎంత గౌరవమో అలాగే ఇతర మతాల వారిపట్ల, వారి సంప్రదాయల పట్ల అంతే గౌరవ భావం కలిగినవాడు. తన సైనికులు గానీ, అధికారులు గానీ తప్పుచేస్తే సహించేవాడు కాదు. యవనకాంతను బంధించి తెచ్చినపుడు శివాజీ మాట్లాడిన మాటలు పరమత సహనాన్ని వ్యక్తపరుస్తున్నాయి.

**పరస్త్రీల పట్ల గౌరవ భావం కలిగి ఉండుట :** శివాజీ స్త్రీల విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపించేవాడు. పరస్త్రీలను కన్నతల్లిగా భావించేవాడు. ఒకసారి సోన్‌దేవుడు యవనకాంతను బీజాపురం నుండి బందీగా తీసుకొని వచ్చాడు. శివాజీ స్త్రీలను అవమానిస్తే సహించడని తెలుస్తుంది.

ఎర్రబడిన కన్నులతో, అదిరిపడే పై పెదవితో, గొప్ప 'హుం'కారంతో, కదలాడే కనుబొమ ముడితో గర్జిస్తున్న శివాజీని చూసి రాజసభ అంతా భయపడింది.

**స్త్రీలు భారతదేశ కల్పలతలుగా భావించటం :** అనసూయ, సావిత్రి, సీత, సుమతి మొదలైనవారు పతివ్రతలనీ, భారతదేశానికి కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టిన వారని ప్రశంసించారు. సోన్‌దేవునితో "స్త్రీలు పూజింపదగినవారు. వారిని ఏ విధంగా అవమానించకూడదు. ఇది నా ఆదర్శం. సైనికులందరూ నా ఆజ్ఞను తప్పనిసరిగా ఆచరించాలి" అని వివరించిన శివాజీ వ్యక్తిత్వం ఎంతో మహోన్నతమైనది.

**పశ్చాత్తాప గుణం కలిగియుండటం :** సోన్‌దేవుడు యవన కాంత స్త్రీని బంధించి తీసుకొని వచ్చినపుడు, శివాజీ యవన కాంతతో "మా సర్దారు తొందరపడి నిన్ను బంధించి తీసుకొని వచ్చాడు. నిన్ను ఇప్పుడే నీ ఇంటికి చేరుస్తాను. నా తల్లిగా భావించి నా సైన్యాన్ని నీకు తోడుగా పంపిస్తాను. నీ కనుల యందు ఓర్పును చూపుము ?" అని వేడుకున్నాడు. తాను రాజై ఉండి కూడా, తన సర్దారు చేసిన తప్పుకు తనను క్షమించమని, తన పశ్చాత్తాపాన్ని తెలియజేసినాడు.

**శివాజీ క్షమాగుణం కలిగియుండటం :** యవనకాంత స్త్రీని బంధించి తీసుకొని వచ్చినపుడు, శివాజీ సోన్‌దేవునిపై మండిపడ్డాడు. అప్పుడు సోన్‌దేవుడు "దేవా! మన్నించండి. ఈ సర్దారును పట్టి తెచ్చే ఉత్సాహం నా కళ్ళను కప్పేసింది. ఎటువంటి చెడు ఆలోచన నాకు లేదు. "మీ పాదాలపై ఒట్టు" అనగానే శివాజీ శాంతించాడు. దీనిని బట్టి శివాజీ ఉన్నత వ్యక్తిత్వం కలవాడని చెప్పవచ్చు.

**2. "స్త్రీ రత్నములు పూజ్యులు" అన్న శివాజీ మాటలను, మీ సొంత అనుభవాల ద్వారా సమర్థించండి ?**

జ. 'మాతృదేవోభవ', 'పితృదేవోభవ' అను వాక్యాలను బట్టి మాతృమూర్తికి గల స్థానమేమిటో తెలియుచున్నది. తల్లిదండ్రులు, సీతారాములు, పార్వతీ పరమేశ్వరులు అనే పదాలను మనం గమనిస్తే స్త్రీ మూర్తికి ఎంత అగ్రతాంబూలం ఇవ్వబడిందో అర్థమౌతుంది.

భారతదేశానికి పుణ్యభూమి అనే పేరుంది. ఈ పుణ్యభూమిలో స్త్రీలకు గౌరవం ఉంది. స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు ఆనందిస్తారు.

- తెలుగు సాహిత్య చరిత్రలో తాళ్ళపాక తిమ్మక్క, మొల్ల గొప్ప విదుషీమణులు. నేటి కాలంలో మెహెజబీన్, మృణాళినీ వంటి రచయిత్రులు తెలుగు సాహిత్య లోకానికి సేవలు అందిస్తున్నారు.
- రాజకీయ రంగంలో ఇందిరాగాంధీ, దుర్గాభాయి, సరోజినీ నాయుడు మొదలగు వారు మనదేశానికి అందించిన సేవలు మరువలేనివి.
- సామాజిక సేవారంగంలోనూ, సంస్కరణ రంగంలోనూ సేవాభావంతో పనిచేసిన కనుపర్తి వరలక్ష్మమ్మ, సంగం లక్ష్మీబాయి మొదలగువారు ముఖ్యులు.
- క్రీడారంగంలో ప్రసిద్ధి పొందిన పి.టి. ఉష, కరణం మల్లీశ్వరి, సానియా మీర్జా, కోనేరు హంపి మొదలగువారు మనదేశ కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచానికి చాటిచెప్పారు.
- కల్పనా చావ్లా - సునీతా విలియమ్స్ వంటివారు అంతరిక్ష రంగంలో ఘనవిజయాలు సాధించారు.

ఈ విధంగా బిడ్డలను కనిపెంచే తల్లిగా, భార్యగా, సోదరిగా, స్నేహితురాలిగా, అక్కగా, గురువుగా ఎన్నో పాత్రలను సమర్థవంతంగా పోషిస్తూ సామాజిక, రాజకీయ, క్రీడా, సాంకేతిక రంగాలలో ఘన విజయాలు సాధించిన "మేము అబలలం కాదు సబలలం" అని నిరూపించుకున్నారు. ఈ విధంగా స్త్రీ రత్నాలు వారి వారి రంగాలలో విజయాలు సాధించి భావితరాలకు పూజనీయులుగా, మార్గదర్శకులుగా నిలిచిపోయారు.

# 2. అమరావతి

## పాఠ్యభాగ నేపథ్యం

పాఠానికి సంబంధించిన వీడియోలు QR SCAN చేసి చూడగలరు

ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధానిగా అమరావతి నిర్మితమౌతుంది. చారిత్రక, సాంస్కృతిక, అధ్యాత్మిక నేపథ్యం గల అమరావతిని గురించి ఈనాటి ఆంధ్రులు తెలుసుకోవలసిన అవసరం ఉంది. మన రాజధాని నగరపు పూర్వవైభవమును తెలియజేయడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశం.

## వ్యాసం (సాహిత్య ప్రక్రియ)

- 'వ్యాసం' అనే పదానికి ఇంగ్లీషులో 'ఎస్సే' (Essay) అను పదం సమానార్థకంగా వాడబడుతుంది.
- ఏదేని ఒక ప్రత్యేక అంశంపై వివరణాత్మకంగా వ్రాసిన పరిశోధనాత్మక రచన 'వ్యాసం' అనవచ్చు.
- సాధారణంగా ఇది గద్యరూపంలో ఉంటుంది. వ్యాసంలో ఆధారాలతో కూడిన సమగ్రమైన సమాచారాన్ని అందిస్తారు.
- వ్యాసాన్ని కొన్ని పేరాలుగా విభజించి, చెప్పదలచుకున్న అంశాన్ని ప్రాధాన్యతా క్రమంలో పునరుక్తి లేకుండా వివరిస్తారు.

**Note :- ఈ క్రింది పాఠ్యభాగ సారాంశం మొత్తం గుర్తుండేదాకా చదువుకొని పరీక్ష నందు లఘు, వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం మీ సొంతమాటల్లో వ్రాయగలరు.**

## పాఠ్యభాగ సారాంశం

**అమరావతి చారిత్రక వైభవం :**

తొలి తెలుగు రాజులు శాతవాహనులు. వీరి రాజధాని ధాన్యకటకం. దీన్నే 'ధరణికోట' అని కూడా అనేవారు. తరువాత కాలంలో అదే 'అమరావతి'గా పేరు పొందింది. కృష్ణానది ఒడ్డున ఉన్న అమరావతి ఒకటవ శతాబ్దం నాటికే మహానగరంగా విరాజిల్లింది. గౌతమీపుత్ర శాతకర్ణి, పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి మొదలైన శాతవాహన రాజులు తమ రాజధానియైన అమరావతిని ఎంతో అభివృద్ధి పరిచారు. ఇక్ష్వాకులు, పల్లవులు, చాళుక్యులు, విష్ణుకుండినులు కూడా అమరావతి అభివృద్ధికి కృషిచేశారు. అయితే ఢిల్లీ సుల్తానులు, బహమనీ సుల్తానులు, విజయనగర రాజుల కాలంలో అమరావతి ప్రాభవం కొంత తగ్గింది. కొండపల్లిని జయించిన తరువాత శ్రీకృష్ణదేవరాయలు అమరాతిలోని అమర లింగేశ్వరస్వామిని దర్శించి విలువైన కానుకలు సమర్పించారు. రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు అమరావతిని వైభవోపేతమైన రాజధాని నగరంగా తీర్చిదిద్దాడు. బౌద్ధ, జైన, శైవ, వైష్ణవ, ముస్లిం, క్రైస్తవ మత సంప్రదాయ సంస్కృతుల ప్రభావాలు అమరావతిలో కనిపిస్తాయి.

**అమరావతి సాంస్కృతిక వైభవం :**

అమరావతి ప్రముఖ బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లింది. 2006వ సం॥లో ప్రపంచ బౌద్ధమత గురువు దలైలామా అమరావతిలో కాలచక్ర పరివర్తనం నిర్వహించాడు. అమరావతిలో బుద్ధుని ధాతువులను భద్రపరిచి మహాచైత్యం నిర్మించబడింది. బౌద్ధ మతాచార్యుడు, నాగార్జునుడు, ధరణికోటలో బౌద్ధ విశ్వవిద్యాలయం నెలకొల్పాడు. ఆచార్య బుద్ధ ఘోషుడు, ఆర్యదేవుడు, ధర్మకీర్తి మొదలైన తత్వవేత్తలు ఇక్కడ బోధనలు చేసేవారు. అనేక దేశాల నుండి విద్యార్థులు ఇక్కడకు వచ్చి ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్జన చేసేవారు. తరువాత కాలంలో అమరావతి కేంద్రంగా జైనమతం విస్తరించింది. ఇందుకు సాక్షీభూతంగా పార్శ్వనాథుని ఆలయం నేటికీ అలరారుతుంది. 12,13వ శతాబ్దాలలో శైవమతం వ్యాప్తి చెందింది. ఇంద్రుడు శివుని ఆత్మలింగాన్ని అమరావతిలో ప్రతిష్ఠించాడనే కథ ప్రచారంలో ఉంది. ఇక్కడ అమరలింగేశ్వరాలయం పంచారామాలలో ఒకటి. రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు వైకుంఠపురంలో వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాడు.

**అమరావతి శిల్ప వైభవం :**

అమరావతిలోని అద్భుతమైన శిల్పాలు ఇక్కడ సాంస్కృతిక వైభవాన్ని, శిల్పకళా వైశిష్ట్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాయి. ఇక్కడ అశోకుడు మహా బౌద్ధస్థూపాన్ని నిర్మించాడు. దానిచుట్టూ ఆచార్య నాగార్జునుడు మహాప్రాకారాన్ని నిర్మించాడు. కల్నల్ కాలిన్ మెకంజీ దీపాల దిన్నెలో శిల్ప సంపదను గుర్తించాడు. ఒక చర్మకారుడు పూర్ణకుంభ శిల్పాన్ని దీపాల దిన్నెపై చెక్కించాడు. నాగార్జున కొండ, దంతగిరి, నేలకొండపల్లి, భట్టిప్రోలు, మొదలైన ప్రదేశాలలో లభించిన బౌద్ధ శిల్పాలను అమరావతి స్కూల్ ఆఫ్ ఆర్ట్ అని పిలుస్తారు. సున్నపురాతి మీద చెక్కిన 120కి పైగా అమరావతి కళారూపాలు బ్రిటీష్ మ్యూజియంలో 'అసాహిషింబున్' గ్యాలరీలో ఉన్నాయి. మరికొన్ని శిల్పాలను, కలకత్తా, మద్రాసు మరియు నాగార్జున కొండ మ్యూజియంలో భద్రపరిచారు. చిత్రకళలో మాత్రమే సాధ్యమైన హావభావ ప్రకటనలు శిల్పకళలోనూ ప్రదర్శితం కావడం అమరావతి శిల్పాల ప్రత్యేకత.

**అమరావతి రాజధాని - శంకుస్థాపన :**

అమరావతి రాజధాని శంకుస్థాపనకు దేశంలోని పవిత్రక్షేత్రాల నుండి సేకరించిన మట్టి, నీటితో సంప్రోక్షణ చేశారు. 02-10-2015న (విజయదశమి పర్వదినం) భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా రాజధాని అమరావతికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అప్పటి మాన్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధునిక రాజధానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలుపుతానని ప్రతిన పూనారు. మూడు దశలలో ముప్పై ఐదు ఏళ్ళలో సంపూర్ణ అమరావతిని నిర్మించటానికి ప్రణాళిక రూపొందించారు. సింగపూర్, జపాన్ దేశాల భాగస్వామ్యంలో నవనగరాలు నిర్మితం కాబోతున్నాయి. పర్యాటక నగరంగా ఉండవల్లి, ఆరోగ్య నగరంగా కృష్ణయ్యపాలెం, ఎలక్ట్రానిక్ నగరంగా బేతపూడి, విజ్ఞాన నగరంగా శాఖమూరు, విద్యానగరంగా ఐనవోలు, పరిపాలనా నగరంగా రాయపూడి, న్యాయ నగరంగా నేలపాడు, క్రీడానగరంగా అబ్బరాజుపాలెం, ఆర్థిక నగరంగా ఉద్దండరాయ పాలెం, ఆధ్యాత్మిక నగరంగా అనంతవరం అభివృద్ధి చెందనున్నాయి.

# 3. జానపదుని జాబు

పాఠానికి సంబంధించిన వీడియోలు QR SCAN చేసి చూడగలరు

## కవి పరిచయం

కవి : డా॥ బోయి భీమన్న

కాలం : 20వ శతాబ్దం (1911-2005)

మూలగ్రంథం : 'జానపదుని జాబులు'

ఇతర రచనలు : 1. గుడిసెలు కాలిపోతున్నాయ్ 2. పాలేరు (నాటకం) 3. ఉశారులు 4. రాగవైశాఖి 5. పిల్లీ శాతకం 6. ధర్మం కోసం పోరాటం మొ॥వి.

**బిరుదులు** : పద్మశ్రీ, పద్మభూషణ్, కళాప్రపూర్ణ

**ఇతర విశేషాలు :** అ) స్వాతంత్ర్యోద్యమ సమయంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాలుపంచుకొన్నారు.

ఆ) గాంధీ, అంబేద్కర్ బోధనలతో ప్రభావితుడై అస్పృశ్యతను తన కలం ద్వారా రూపుమాపాలని తలచిన మేధావి.

## 'జానపదుని జాబు' - పాఠ్యభాగ నేపథ్యం

భారతదేశం వ్యవసాయ ప్రధానమైన దేశం. అందువల్లనే భారతదేశం గ్రామాల్లో నివసిస్తోంది అంటారు. అయితే గ్రామాలు ఎలా ఉన్నాయి ? వారి జీవితాలు ఎలా ఉంటాయి ? అనే విషయాలను వివరిస్తూ, చదువుకొని పేదరికం వల్ల చదువు కొనసాగించలేక స్వగ్రామంపోయి, పల్లెటూరి పనుల్లో మునిగిపోయిన 'జానపదుడు' పట్టణంలోని శ్రీమంతుడైన తన మిత్రునికి తన అవస్థలను, గ్రామాల్లో దీన పరిస్థితులను తెలపడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశం.

## లేఖ (సాహిత్య ప్రక్రియ)

- ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియల్లో 'లేఖా' రచన ప్రక్రియ ముఖ్యమైనది.
- 'లేఖ' అంటే 'జాబు', ఉత్తరం అని అర్థం. ఉర్దూలో 'ఖత్' అని, ఆంగ్లంలో 'లెటర్' అని అంటారు.
- ఉత్తరాలు వ్రాయడం ఇరువురు వ్యక్తుల మధ్య జరుగుతుంది. ఇవి ఆ వ్యక్తుల ఆత్మీయతలను, మర్యాదలను, బంధుత్వాన్ని ప్రేమను, ఆప్యాయతలను, ఆవేదనలను, ఆకాంక్షలను వ్యక్తం చేయటానికి దోహదపడతాయి.
- ప్రసిద్ధ రచయితలు, కవులు, కళాకారులు వ్రాసిన ఉత్తరాలు వ్యక్తిగతంగా ఉండవు. లేఖల్లో సమకాలీన అంశాలు కూడా ప్రతిఫలిస్తాయి.

**Note :- ఈ క్రింది పాఠ్యభాగ సారాంశం మొత్తం గుర్తుండేదాకా చదువుకొని పరీక్ష నందు లఘు, వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం మీ సొంతమాటల్లో వ్రాయగలరు.**

## పాఠ్యభాగ సారాంశం

పట్టణంలో ఉన్న తన మిత్రుడికి రచయిత లేఖ ఆలస్యంగా రాస్తున్నందుకు క్షమాపణ అడుగుతూ తన లేఖను ప్రారంభించాడు. మిత్రమా ! తీరిక లేని పని ఒత్తిడి వలన లేఖ రాయలేకపోయాను. మా గ్రామాల్లో ఒక రోజు తీరిక లేకుండా పని ఉంటుంది. మరుసటి రోజు అసలు పనే ఉండదు. కాలం చాలా విలువైంది. గ్రామాలు ఈ విలువ గ్రహించడానికి ఇలాంటి అస్థిరభావం తొలగాలి. దీపం బుడ్డి దగ్గర కూర్చుని లేఖ రాయడానికి ప్రారంభించగానే రచయిత వద్దకు తన చెల్లి వచ్చి 'రూపాయిలను అణాలు చేయడం ఎలా' అని అడిగింది. దుకాణం దగ్గరకి వెళ్ళి మార్చాలని తమ్ముడు అన్నాడు. పిల్లలతో ఆనందంగా గడపడానికి అమ్మ తమ్ముడి పక్షం వహించింది. అప్పుడు రచయితకు ఆశ్చర్యం కలిగింది. ఎందుకంటే అమ్మ పదిరోజులు కష్టపడి పనిచేస్తే ఒక రూపాయి కూలి వస్తుంది. పట్టణాల్లో రూపాయిని దమ్మిడిలాగా ఖర్చు పెడతారు.

మనం చదివే చదువుకీ, చేయబోయే పనికీ ఎంతో తేడా ఉంటుంది. స్వార్థం కోసమే బ్రతుకు. సమాజం ఎంత దిగజారిపోతున్నా మనకు పట్టదు. పట్టణాల్లో సౌఖ్యాలు అనుభవిస్తూ ఉంటే మాత్రం పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నాయి. గ్రామోద్ధరణ ప్రచారం ద్వారా రాదు. ఆడంబరం అవసరం లేదు. ఇంతలో "వరిచేలో నీరు పడ్డది నువ్వు రావాలి" అంటూ కోటయ్య పిలిచాడు. ఆ వేళ నీకు లేఖ రాయడానికి వీలుకుదర్లేదు.

# 4. వెన్నెల

పాఠానికి సంబంధించిన వీడియోలు QR SCAN చేసి చూడగలరు

## కవి పరిచయం

| | | |
|---|---|---|
| కవి | : | ఎఱ్ఱన |
| కాలం | : | 14వ శతాబ్దం (ప్రథమార్ధం) |
| మూలగ్రంథం | : | నృసింహ పురాణం |
| ఇతర రచనలు | : | 1. హరివంశం<br>2. రామాయణం<br>3. భారతారణ్య పర్వశేషం |
| బిరుదులు | : | 1. ప్రబంధ పరమేశ్వరుడు 2. శంభుదాసుడు |
| ఇతర అంశాలు | : | • ఎఱ్ఱన కవిత్రయంలో మూడవవాడు.<br>• ఎఱ్ఱన రచనల్లో వర్ణనలు అధికంగా ఉంటాయి. |

## పాఠ్యభాగ నేపథ్యం

హిరణ్య కశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత ఋతువును, సాయం సమయాన్ని చంద్రోదయాన్ని కవి వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపచేసిన సూర్యుడు ఇంకా ఉష్ణతాపాన్ని పెంచితే, అసుర నాయకుడు అయిన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా ప్రక్కకు తొలగిపోయాడు. తదనంతరం ప్రకృతిలో వచ్చిన మార్పులను రమణీయంగా వర్ణించిన రీతిని తెలియజేయటమే ఈ పాఠం నేపథ్యం.

### కావ్య ప్రక్రియ (సాహిత్య ప్రక్రియ)

1) 'కవనీయం ఇతి కావ్యం' వర్ణించి చెప్పబడునదే 'కావ్యం'.
2) ప్రసిద్ధ ఇతివృత్తాలతో ఉదాత్తమైన నాయకా నాయకులతో కూడి శ్రోతలకు, మనోల్లాసాన్ని కలిగించేది కావ్యం.
3) ఇందులోని వస్తువు పురాణ ప్రసిద్ధం లేదా కల్పితమై ఉంటుంది.
4) కావ్యంలో శృంగార, భక్తి, వీర రసాలకు ప్రాధాన్యం ఉంటుంది.
5) కథాకథనానికి కూడ ప్రాధాన్యం ఉంటుంది.
6) కావ్యంలో వర్ణనలు ప్రధానంగా ఉంటాయి.

**Note :- ఈ క్రింది పాఠ్యభాగ సారాంశం మొత్తం గుర్తుండేదాకా చదువుకొని పరీక్ష నందు లఘు, వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం మీ సొంతమాటల్లో వ్రాయగలరు.**

## పాఠ్యభాగ సారాంశం

వర్ణనలకు ఆద్యుడని పేరు పొందిన ఎఱ్ఱన వెన్నెలను ఎంతో మనోహరంగా వర్ణించాడు.

**పద్మాలు ముడుచుకొనటం :** అధిక తేజస్సు కలిగిన సూర్యుడిని చూచినట్లుగా, అల్పతేజస్సు కలిగిన చంద్రుడు, నక్షత్రాలను చూడటానికి ఇష్టపడును అనే విధంగా, పతిభక్తికి తానే నిదర్శనం అన్నట్లుగా సాయంకాల సమయంలో పద్మాలు ముడుచుకున్నాయి.

**సాయంకాలం ఎర్రని తెరగా కనిపించటం :** అందమైన నక్షత్రాలనే పూలచేత అలంకరింపబడిన, ఆకాశమనే రంగస్థలంపై, కాలం అనే గొప్పసూత్రధారి ప్రయత్నం చేత, దిక్పాలకుల సమూహం ముందు చక్కగా నాట్యం చేయడానికి సిద్ధపడిన రాత్రి అనే స్త్రీకి అడ్డంగా నిలిపిన, లేత ఎర్రని రంగు గల పెద్ద తెర ఏమో అన్నట్లుగా పడమటి దిక్కున సాయంసంధ్యా సమయం ప్రకాశించింది.

**చీకటి కమ్ముకొనటం :** సాయంసంధ్యా కాలం తరువాత, అధికమైన చీకటి వ్యాపించింది. ఆ చీకటి, భూమి, ఆకాశం, దిక్కులు ఒకదాని తరువాత ఒకటిగా వ్యాపించి, కాటుక నింపిన బరిణెలాగా విశ్వమంతా నల్లగా కనిపించింది.

**చంద్రోదయం :** రాత్రికి ప్రభువైన చంద్రుడు, దిక్కులనే కొమ్మలను తన పొడవైన కిరణాలు అనే చేతులతో పట్టుకొని, ఆకాశమనే చెట్టుకు గల నక్షత్రాలనే పుష్పాలను కోయడం కోసమా అన్నట్లుగా చంద్రుడు ఉదయించాడు.

**చంద్రుడిని విష్ణుమూర్తితో పోల్చటం :** చంద్రుని 'వెన్నెల అనే ప్రవాహం' దిక్కులంతటా వ్యాపించింది. అప్పుడు చంద్రబింబం ఆదిశేషుని పానుపులాగా, ఆ చంద్రుడిలోని మచ్చ విష్ణుమూర్తిలాగా ఉందని కవి అద్భుతంగా ఊహించి వర్ణించాడు.

**కలవపూలు వికసించటం :** ఆ నిండు వెన్నెలలో తెల్ల కలువపూల సమూహం పూలరేకులు విచ్చుకున్నాయి. కలువపూలలో క్రిందికి వాలిన కేసరాలు చిగురించాయి. పూలలో ఉండే పుప్పొడి పైభాగము దాకా తేనెలు కెరటాలుగా విజృంభించాయి. తుమ్మెదల సమూహానికి పండుగ చేస్తూ పువ్వుల పరిమళాలు వ్యాపించాయి.

# 5. ధన్యుడు

పాఠానికి సంబంధించిన వీడియోలు QR SCAN చేసి చూడగలరు

## కవి పరిచయం

| | | |
|---|---|---|
| కవి | : | పరవస్తు చిన్నయసూరి |
| కాలం | : | 19వ శతాబ్దం (1809-1862) |
| మూలగ్రంథం | : | 'నీతి చంద్రిక' (మిత్రలాభం లోనిది) |
| ఇతర రచనలు | : | 1. అక్షర గుచ్ఛం 2. నీతిచంద్రిక 3. సూత్రాంధ్ర వ్యాకరణం 4. బాల వ్యాకరణం |
| బిరుదులు | : | 'సూరి' (పండితుడు) |
| ఇతర అంశాలు | : | • ఈయన సంస్కృత, ఆంధ్ర, తెలుగు, తమిళ భాషలలో పండితుడు. • ఈయన మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో తెలుగు పండితులుగా పనిచేశారు. |

## పాఠ్యభాగ నేపథ్యం

మంచి మిత్రుల కలయిక మన జీవితాన్ని ఓ మలుపు తిప్పుతుంది. అందుకే ఎప్పుడూ మంచి మిత్రులను పొందాలని, పెద్దవాళ్ళు చెబుతూ ఉంటారు. సజ్జనసాంగత్యం (మంచివాళ్ళతో స్నేహం) ఎప్పటికీ మంచిదని చెప్పడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశ్యం.

## కథానిక (సాహిత్య ప్రక్రియ)

కథ, కథానిక నేడు పర్యాయ పదాలుగా వాడుతున్నారు.

- వ్యక్తి జీవితములోని ముఖ్య సన్నివేశాన్ని సంఘటనల మధ్య సంబంధాన్ని కళాత్మకంగా చిత్రిస్తుంది.
- ఇది వచన ప్రక్రియ
- క్లుప్తత దీని లక్ష్యం.
- పాత్రలు, నేపథ్యం, కథనం, జీవిత వాస్తవిక చిత్రణ ఈ ప్రక్రియలోని అంశాలు.

**Note :- ఈ క్రింది పాఠ్యభాగ సారాంశం మొత్తం గుర్తుండేదాకా చదువుకొని పరీక్ష నందు లఘు, వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం మీ సొంతమాటల్లో వ్రాయగలరు.**

## పాఠ్యభాగ సారాంశం

చంపకవతి అనే పట్టణంలో అనేకమంది సన్యాసులు నివసిస్తున్నారు. వారిలో చూడాకర్ణుడు అనే సన్యాసి ఉన్నాడు. ఆ సన్యాసి తాను భోజనం చేసి మిగిలిన ఆహారాన్ని భిక్షా పాత్రలోనే ఉంచి, చిలుక కొయ్యపై పెట్టి నిద్రపోయేవాడు. ఎలుక శబ్దం చేయకుండా దానిపైకి ఎగిరి ప్రతిదినం ఆ ఆహారాన్ని తినిపోతుండేది. ఒకరోజు చూడాకర్ణుడు తన మిత్రుడైన వీణాకర్ణుడనే సన్యాసితో మాట్లాడుతూ మాటిమాటికి పైకి చూస్తూ తన గిలక కఱ్ఱతో నేలమీద కొట్టి ఎలుకను బెదిరించేవాడు. అప్పుడు వీణాకర్ణుడు "చూడాకర్ణుడా ! ఏమిటి అది? పైకి చూస్తూ కఱ్ఱతో నేలపై కొడుతున్నావు" అని అడిగాడు. అప్పుడు చూడాకర్ణుడు ఇట్లా అన్నాడు.

"ఒక ఎలుక ప్రతిదినం చిలుక కొయ్యపైన ఉన్న పాత్రలోని అన్నాన్ని తిని పోతుంది. నాకు దీని ఆపద ఎక్కువగా ఉందని" చెప్పాడు. ఆ మాటలు వీణాకర్ణుడు విని "ఎక్కడి ఎలుక ? ఎక్కడి చిలుకకొయ్య ?" ఇంత చిన్న జంతువు అంత ఎత్తుకి ఎగిరే బలం ఎక్కడి నుండి వచ్చింది? దీనికి ఏమైనా కారణం లేకుండా ఉండదు. ఏ కారణం లేకుండా ఈ ఎలుకకింత బలం, ఎల్లప్పుడూ ఇక్కడే నివసించడం జరుగదు" అని వీణాకర్ణుడు చెప్పగా విన్న చూడాకర్ణుడు "చాలా కాలం నుండి ఈ ఎలుక ఇక్కడే ఒక రంధ్రాన్ని రహస్య స్థానం చేసికొని వదలకుండా నివసిస్తుంది. ఈ విధంగా నివసించడానికి కారణం తెలియడం లేదు. త్రవ్వి చూస్తాను" అని చెప్పి ఒక గునపంతో ఎలుక నివసించే రంధ్రం త్రవ్వి చాలా కాలం నుండి సంపాదించిన ఎలుక ధనాన్ని మొత్తం తీసుకున్నాడు. తరువాత ఎలుక ప్రతి దినం ఆహారాన్ని కూడా సంపాదించుకోలేక తిరుగుచుండగా చూచి చూడాకర్ణుడు ఈ విధంగా అన్నాడు.

ధనం కలవాడే బలవంతుడు. ధనం కలవాడే పండితుడు. ధనం అన్ని శుభాలకు మొదటి కారణం. ధనం లేనివాని జీవితం దేనికి? (ఎందుకు?) ఎలుక తన ధనాన్ని పోగొట్టుకునే కదా మొదట్లో ఉన్న వేగం, బలం విడిచి, తమ జాతి పోలికను పొందింది. ధనం లేనివాడికి ఎల్లప్పుడూ దు:ఖం కలుగుతుంది. ఎల్లప్పుడు దు:ఖించడం వల్ల మందబుద్ధి కలుగుతుంది. బుద్ధిలేకపోవడం వల్ల అన్ని పనులు వేసవికాలంలోని నదీ ప్రవాహాలలాగా నాశనాన్ని పొందుతాయి. ధనం ఉన్న వాడికే పౌరుషం, మేధో సంపద, బంధుమిత్రులు

# 6. శతక మధురిమ

పాఠానికి సంబంధించిన వీడియోలు QR SCAN చేసి చూడగలరు

## కవి పరిచయం

| | | |
|---|---|---|
| 1. | కవి | ఏనుగు లక్ష్మణకవి |
| | కాలం | 18వ శతాబ్దం (క్రీ.శ. 1720-1780) |
| | మూలగ్రంథం | సుభాషిత రత్నావళి |
| | ఇతర రచనలు | 1. రామేశ్వర మహాత్మ్యం 2. విశ్వామిత్ర చరిత్ర 3. గంగా మహాత్మ్యం 4. రామవిలాసం మొ॥వి. |
| | ఇతర విషయం | ఈయన తూర్పు గోదావరి జిల్లా పెద్దాడ గ్రామంలో నివసించారు. |
| 2. | కవి | తరిగొండ వెంగమాంబ |
| | కాలం | 18వ శతాబ్దం |
| | మూలగ్రంథం | తరిగొండ నృసింహ శతకం |
| | ఇతర రచనలు | 1. శివనాటకం 2. నారసింహ విలాస కథ 3. రాజయోగామృతం 4. శ్రీ వేంకటాచల మహాత్మ్యం 5. అష్టాంగ యోగసారం 6. వాశిష్ఠ రామాయణం |
| | ఇతర విషయం | ఈమె చిత్తూరు జిల్లా తరిగొండ గ్రామంలో జన్మించింది. |
| 3. | కవి | వద్దాది సుబ్బారాయ కవి |
| | కాలం | 20వ శతాబ్దం |
| | మూలగ్రంథం | భక్త చింతామణి శతకం |
| | ఇతర రచనలు | 1. వేణీ సంహారం 2. ప్రబోధ చంద్రోదయం 3. నందనందన శతకం 4. భగవత్కీర్తనలు |
| | ఇతర విషయం | ఈయన **వసురాయకవి**గా ప్రసిద్ధులు |
| 4. | కవి | శ్రీ మారన వెంకయ్య |
| | కాలం | క్రీ.శ. 1550-1600 (16వ శతాబ్దం) |
| | మూలగ్రంథం | భాస్కర శతకం |
| | ఇతర విషయం | భాస్కర శతకం తెలుగులో వెలిసిన దృష్టాంత శతకం. |
| 5. | కవి | కంచర్ల గోపన్న |
| | కాలం | 17వ శతాబ్దం |
| | మూలగ్రంథం | దాశరథీ శతకం |
| | ఇతర విషయం | ఈయనకు **'భక్త రామదాసు'** అనే పేరుంది. |
| 6. | కవి | ధూర్జటి |
| | కాలం | 16వ శతాబ్దం |
| | మూలగ్రంథం | శ్రీ కాళహస్తీశ్వర శతకం |
| | ఇతర గ్రంథాలు | శ్రీ కాళహస్తీశ్వర మహాత్మ్యం |
| | ఇతర విషయం | ధూర్జటి శ్రీ కృష్ణ దేవరాయల ఆస్థానంలో ఉన్నాడు. |
| 7. | కవి | బద్దెన |
| | కాలం | 13వ శతాబ్దం |
| | మూలగ్రంథం | సుమతీ శతకం |
| | సుమతీ శతక విశిష్టత | ఈ శతకం రచనా విధానం లలితంగా ఉంటుంది. తరువాతి కాలంలో కంద పద్యాలలో వ్రాయబద్ధ శతకాలకు సుమతీశతకం ఆదర్శంగా నిలిచింది. |

## పాఠ్యభాగ నేపథ్యం

శతకాలు నైతిక విలువలను పెంపొందింపజేస్తాయి. భావిజీవితాన్ని తీర్చిదిద్దుతాయి. శతక పద్యాల్లోని నైతిక విలువలను తెలపడమే ఈ పాఠం ఉద్దేశం.

## శతకం (సాహిత్య ప్రక్రియ)

- 'శతకం' - అనగా నూరు పద్యాలు గల రచన. ఇందులో సుమారు 108 పద్యాలు వరకు ఉండవచ్చు.
- శతకాలలోని పద్యాలు ముక్తకాలుగా ఉంటాయి. అనగా ఏ పద్యానికి ఆ పద్యభావం ఉంటుంది.
- శతకాలలోని పద్యాలు ఒకే ఛందస్సులో కొన్ని ఛందస్సులలో ఉంటాయి.
- శతకంలోని పద్యాలలో 'మకుటం' ఉంటుంది.

# 7. మా ప్రయత్నం

పాఠానికి సంబంధించిన వీడియోలు QR SCAN చేసి చూడగలరు

## కవి పరిచయం

**పీఠిక రచయిత్రులు :**

ఓల్గా : ప్రముఖ రచయిత్రి ఎన్నో పుస్తకాలకు సంపాదకత్వం నిర్వహించిన వీరు పలు పురస్కారాలను, అవార్డులను అందుకున్నారు. వీరి 'స్వేచ్ఛ' నవల ప్రసిద్ధి పొందింది.

వసంత కన్నభిరాన్ : వీరు మానవ హక్కులు, స్త్రీ సమానత్వం కోసం కృషి చేస్తున్నారు. నేషనల్ అలయెన్స్ ఆఫ్ ఉమెన్, ఇండియన్ నేషనల్ సోషల్ యాక్షన్ ఫోరంలో పనిచేస్తున్నారు.

కల్పన కన్నభిరాన్ : సెంటర్ ఫర్ నేషనల్ డెవలప్‌మెంట్ సంచాలకులుగా పనిచేస్తున్నారు. జెండర్ స్టడీస్, క్రిమినల్ 'లా' లో విస్తృత అధ్యయనం పరిశోధనలు చేశారు.

## పాఠ్యభాగ నేపథ్యం

ఒక పుస్తకం తాత్త్వికతను, అంతస్సారాన్ని, ఆశయాల్ని, శ్రమను తెలియజేసేదే ముందుమాట. ముందుమాట వల్ల పుస్తకాన్ని చదవాలనే ఆసక్తి పెరుగుతుంది. మంచి పుస్తకాన్ని ఎలా ఎంపిక చేసుకోవాలో తెలుస్తుంది. అలాంటి ముందుమాటను పరిచయం చేయడమే ఈ పాఠ్యాంశ ఉద్దేశం.

## పీఠిక (సాహిత్య ప్రక్రియ)

ఒక గ్రంథాన్ని, ఆ గ్రంథ నేపథ్యాన్నీ లక్ష్యాలను పరిచయం చేస్తూ ఆ గ్రంథ రచయిత గాని, వేరే రచయిత, విమర్శకుడు గాని రాసే పరిచయ వాక్యాలను పీఠిక అంటారు. దీనికి ముందుమాట, ప్రస్తావన, తొలిపలుకు, మున్నుడి, ఆముఖం మొదలైన పేర్లెన్నో ఉన్నాయి.

**Note :- ఈ క్రింది పాఠ్యభాగ సారాంశం మొత్తం గుర్తుండేదాకా చదువుకొని పరీక్ష నందు లఘు, వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం మీ సొంతమాటల్లో వ్రాయగలరు.**

## పాఠ్యభాగ సారాంశం

గడిచిన శతాబ్దంలో సామాజిక అభివృద్ధిలో, సామాజిక మార్పుల్లో స్త్రీల భాగస్వామ్యాన్ని గురించి సంపాదకులు ఆలోచించినపుడు వారి ముందుకు ఎన్నో విషయాలు వచ్చాయి. ఆ విషయాలన్నీ పరిశీలించినపుడు వారికి గడిచిన శతాబ్దాన్ని స్త్రీల శతాబ్దంగా చెప్పవచ్చు అనిపించింది. చరిత్ర నిర్మాతలుగా స్త్రీలది తిరుగులేని స్థానం అనిపించింది. ఈ విషయాలను అధ్యయనం చేయడానికి సంపాదకులు ఎంతో శ్రమపడ్డారు.

విభిన్న రంగాల్లో కీలకమైన స్థానాల్లో కీలక సమయాల్లో పనిచేసి ఉన్నత స్థానాలందుకున్న స్త్రీల వివరాలు, ఫోటోలతో సహా ఒక మంచి పుస్తకం తయారు చేయాలనుకున్నారు. ఈ తరం వాళ్ళకు వారి ముఖాలు తెలియవు. వారి గురించిన వివరాలు తెలియవు. నేటి తరం వాళ్ళకు చరిత్ర నిర్మాతలుగా ఎంతో మంది స్త్రీలు ఉన్నారనే విషయం తెలియజేయాలనే తపన సంపాదకులకు కలిగింది. అందుకే నేటి యువతకు గత చరిత్రను పరిచయం చేసేటప్పుడు వారి మనసుల మీద ముద్ర పడేందుకు నాటి స్త్రీల ఫోటోలు వేయడం అవసరం అనిపించింది. ఆ రకంగా వాళ్ళ జ్ఞాపకాలు నేటితరం వాళ్ళకు ఎక్కువ కాలం గుర్తుంటాయని రచయితల ఉద్దేశం.

నాటి స్త్రీలు చేసిన పోరాటాలు, ఉద్యమాలు రాణించిన రంగాలూ ఎన్నో ఉన్నాయి. మొదటిసారి చదువుకున్న సామాన్య స్త్రీలను, మొదటిగా వితంతు వివాహం చేసుకున్న సాహస స్త్రీలను, స్త్రీ విద్యకోసం ఉద్యమించిన స్త్రీలను, ఉద్యమాలు చేసి జైలుకు వెళ్ళేందుకు తెగించిన స్త్రీలను, మొదటి తరం డాక్టర్లను, శాస్త్రవేత్తలను, విద్యాధికులను పరిచయం చేస్తూ సంపాదకులు పడిన శ్రమ మంచి ఫలితాన్ని ఇచ్చింది. దాంతో చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలిగింది. సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు. ఉన్నటువంటి చరిత్ర స్త్రీల ప్రాతినిధ్యాన్ని ప్రతిబింబించే చరిత్రకాదనే విమర్శ స్త్రీల ఉద్యమాలు మొరపెడుతున్నాయి. దాన్ని సంపాదకులు అర్థం చేసుకున్నారు. వెంటనే సంపాదకులు భిన్న రంగాల్లో విజయాలు సాధించిన వారిని వారితో ఇంటర్వ్యూలు చేస్తుంటే వారికి ఎన్నో విషయాలు తెలిసాయి.

మన రాష్ట్ర చరిత్రంతా వారికి కొత్తగా తెలుసుకున్నట్లు అనిపించింది. దాంతో చైతన్యవంతులైన స్త్రీల సమూహాన్ని చూడగలిగారు. వీళ్ళందర్నీ చూసినపుడు సంపాదకులకు కలిగిన అనుభూతి మాటల్లో చెప్పలేనిది. ఇంత మంచి, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక వారసత్వం స్త్రీలకు ఉందని సంపాదకులు ఆనందపడ్డారు.

# 8. సముద్ర లంఘనం

పాఠానికి సంబంధించిన వీడియోలు QR SCAN చేసి చూడగలరు

## కవి పరిచయం

1. కవి : అయ్యలరాజు రామభద్రుడు
   కాలం : 16వ శతాబ్దం
   మూలగ్రంథం : రామాభ్యుదయం
   ఇతర రచనలు : సకల కథాసార సంగ్రహం
   బిరుదు : 'చతుర సాహిత్య లక్షణ చక్రవర్తి', ప్రతివాది మదగజ పంచానన'
   ఇతర విషయం : శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజకవులలో ఒకడు.

## పాఠ్యభాగ నేపథ్యం

సీతాన్వేషణలో రామలక్ష్మణులు కిష్కింధకు చేరుకుంటారు. అక్కడ సుగ్రీవునితో స్నేహం చేస్తారు. సుగ్రీవుడు సీతను వెతకటానికి వానర సైన్యాన్ని నాలుగు దిశలకు పంపిస్తాడు. ఆంజనేయుని బృందం దక్షిణ దిశకు వెళ్తుంది. జాంబవంతుని ప్రోత్సాహంతో ఆంజనేయుడు మహేంద్రగిరి నుంచి సముద్ర లంఘనానికి సిద్ధమవటమే ఈ పాఠ్యభాగ నేపథ్యం.

## ప్రబంధం (సాహిత్య ప్రక్రియ)

1. 'ప్రబంధం' అంటే ప్రకృష్టమైన బంధం కలది. 'బంధం' అంటే 'కూర్పు' అని అర్థం.
2. పురాణ ఇతిహాసాల నుండి ఒక చిన్న కథను తీసుకొని దానిని వర్ణనలతో పెంచి, స్వతంత్ర కావ్యంగా రచిస్తే దానిని ప్రబంధం అంటారు.
3. వర్ణన ప్రధానమైన కావ్యాలు ప్రబంధాలు. దీనిలో అష్టాదశ వర్ణనలు ఉంటాయి.
4. ప్రబంధంలో శృంగార రసానికి ప్రాముఖ్యత ఉంటుంది. ఉదా : మనుచరిత్ర, వసు చరిత్ర

Note :- ఈ క్రింది పాఠ్యభాగ సారాంశం మొత్తం గుర్తుండేదాకా చదువుకొని పరీక్ష నందు లఘు, వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం మీ సొంతమాటల్లో వ్రాయగలరు.

## పాఠ్యభాగ సారాంశం

అయ్యలరాజు రామభద్రుడు రచించిన "రామాభ్యుదయం"లో హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని అద్భుతంగా వర్ణించాడు.

**హనుమంతుడు తన చేష్టల ద్వారా శక్తియుక్తులను ప్రదర్శించటం :** హనుమంతుడు సముద్ర లంఘనానికి ముందు మహేంద్ర పర్వతం మీద అడుగులు వేస్తుంటే, పిడుగులు పడినట్లు పెద్ద పెద్ద రాళ్ళు పగిలిపోయాయి. అతడు వేగంగా తోకను త్రిప్పినప్పుడు వచ్చిన గాలికి, చెట్లు అన్నీ చెదరగొట్టబడి ఖాళీ ప్రదేశాలుగా మారిపోయాయి. ఇతడు తన చేతితో కొండను చరచగానే, ఆ ధ్వనికి కర్రతో కొట్టినట్లు, ఏనుగులు సింహాలు వంటి క్రూర జంతువులు భయపడి పరుగుపెట్టాయి. అక్కడి కొండలు కంపించాయి. కొండపై గల సెలయేళ్ళు ఎగసిపడి ఆకాశాన్ని తాకాయి. అవి రామకార్యం పూర్తి చేయాలని తపించిపోతున్న కోతుల మనస్సులను చల్లార్చాయి. ఈ విధంగా హనుమంతుడు తన చేష్టల ద్వారా శక్తియుక్తులను ప్రదర్శించాడు.

**హనుమంతుడు తన శరీర ఆకారాన్ని పెంచటం :** బలంగా ఉన్న వాయుదేవునిలాగా వేగంగా వెళ్తున్న హనుమంతుని వేగానికి పర్వత శిఖరాలన్నీ కంపిస్తున్నాయి. హనుమంతుడు తన ఆకారాన్ని పెంచి, ఒక కొండపైకెక్కి అక్కడ తిరిగి తిరిగి ఒక్కచోట నిలబడి దక్షిణ దిక్కువైపుకు చూశాడు.

**హనుమంతుడు లంకానగరం వైపు చూడటం :** హనుమంతుడు "అయ్యోయ్యో! భూదేవి నడుముకు కట్టిన వస్త్రంలా ప్రకాశించే సముద్రం, ఇప్పుడు ఈ దుష్ట రాక్షసులున్న కోటకు ముందుండే కందకంలాగా మారిందే అని హనుమంతుడు విచారించాడు.

తరువాత హనుమంతుడు మహేంద్ర పర్వతాన్ని ఎక్కి లంకవైపు సూటిగా చూశాడు. ఆ చూపు ఎలా ఉందంటే సముద్రం పై రాబోయే కాలంలో రఘువీరుడు లంకవరకు సేతువును ఏర్పాటు చేయుటకు కొలత తీసుకున్న దారంలాగా ఉన్నది.

**హనుమంతుడు సముద్రాన్ని లంఘించటం :** హనుమంతుడు సముద్రంవైపు చూసి, రెండు చెవులూ రిక్కించి, వంగి కదిలిస్తున్న చేతులను, విశాలమైన నడుముకు ఆనించాడు. తన తోకను ఆకాశవీధికి పెంచి, పాదాలు దగ్గరగా పెట్టి, గట్టిగా గాలిపీల్చాడు. తాను నిలబడిన కొండను ఒక్కసారిగా, అణగద్రొక్కి, పైకి ఎగిరి దూకాడు.

# 9. మాణిక్యవీణ

## కవి పరిచయం

పాఠానికి సంబంధించిన వీడియోలు QR SCAN చేసి చూడగలరు

| | | |
|---|---|---|
| కవి | : | విద్వాన్ విశ్వం (మీసరగండ విశ్వరూపాచారి) |
| కాలం | : | 20వ శతాబ్దం (1915 - 1987) |
| జన్మస్థలం | : | అనంతపురం జిల్లా తరిమెల గ్రామం |
| ఇతర రచనలు | : | కావ్యాలు : 1. ఒకనాడు 2. పెన్నేటి పాట |
| | | నవల : ప్రేమించాను |
| | | సంపాదకీయాలు : 1. అవి-ఇవి 2. తెలుపు-నలుపు 3. మాణిక్యవీణ |
| ఇతర విషయాలు | : | 1. ఈయన సంస్కృత, ఆంగ్ల భాషల్లో పండితుడు. |
| | | 2. సాహితీవేత్తగా, రాజకీయ నాయకునిగా, పత్రికా సంపాదకుడిగా ప్రసిద్ధి పొందాడు. |

## పాఠ్యభాగ నేపథ్యం

నేటితరం సాంకేతిక రంగంలోని అభివృద్ధిని మాత్రమే అభివృద్ధి అనుకొంటూ, కళలను సాహిత్యాన్ని ఉపేక్షిస్తుంది. మానవ జీవితంలో ముడివేసుకున్న కళలు, సాహిత్యం అనాదిగా సంక్రమించిన ఆస్తి అని తెలుపుతూ విజ్ఞాన మార్గంలో ప్రయాణించి, సంస్కృతిని గౌరవిస్తేనే మనిషి శాశ్వతుడవుతాడని తెలుపటమే ఈ పాఠ్యభాగ నేపథ్యం.

## వచన కవిత (సాహిత్య ప్రక్రియ)

- ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియలలో 'వచన కవిత' అనేది చాలా ముఖ్యమైనది.
- 'వచనం' అంటే గద్యం. ఇది ఛందోబద్ధం కాని రచనా స్వరూపం.
- పద్యగేయాల్లో ఉండే ఛందస్సు, మాత్రా గణాలతో సంబంధం లేకుండా, వ్యవహారిక భాషల్లో రాసే కవితను వచన కవిత అంటారు.
- చిన్న చిన్న పదాలు, వాక్యాలలో ధ్వని గర్భితంగా ఉండే కవిత వచన కవిత.

## సారాంశం

'మాణిక్య వీణ' అనే పాఠ్యభాగము విద్వాన్ విశ్వం రచించిన 'మాణిక్యవీణ' అనే వ్యాసాల, కవితల సంపుటిలోనిది. మానవ పరిణామంలోని, సౌందర్యాన్ని, కృషిని, సాధన సంపత్తిని, తాత్త్వికతను ఈ కవి ఈ పాఠ్యభాగంలో ఎంతో హృద్యంగా వర్ణించాడు.

**వాస్తవిక దృష్టి :** మంత్రాలతో చింతకాయలు రాలవు. అట్లాగే పద్య రచనలు మానవుని బాధలను పోగొట్టలేవు. యంత్రాలతో జబ్బులు నయం కావు. అట్లాగే మాయ మాటలతో సమాజ సమస్యలు తొలగిపోవు. ఎవరు ఔనన్నా, ఎవరు కాదన్నా సామాజిక సమస్యలు, వాస్తవిక దృష్టి, నిబద్ధత, అంకిత భావంతో కూడిన కార్యాచరణతో మాత్రమే పరిష్కారమౌతాయి.

**సామాజిక అసమానతలు :** పొట్టలోని పుట్టకురుపు వంటి మూఢ నమ్మకాలు, అవిద్య, లంచగొండితనం, కుల, ప్రాంత, మతాది అసమానతలు ఎక్కువ అవడంతో కలవరపడుతున్న సమాజాన్ని పట్టించుకోకుండా, మనిషి తన మేధస్సుతో అంతరిక్షంలో ప్రయాణించే స్థితికి చేరినా, విజ్ఞాన శాస్త్రం ఎంత అభివృద్ధి చెందినా ప్రయోజనం ఉండదు. కాబట్టి సమాజంలో సామాజిక అసమానతలు ప్రమాదకరమని కవి భావించాడు.

**ప్రకృతి - కళలు :** మనిషి కళ్ళు తెరవగానే తన చుట్టూ ఉన్న ప్రకృతి అందాలను చూసి పరవశించాడు. ప్రకృతిలోని అన్ని రంగులను, రకరకాల ధ్వనులను అనుకరించే ప్రయత్నం చేశాడు. గుహల్లో జీవించిన ఆదిమానవుడు గుర్రాలను, జింకలను గీస్తూ చిత్రలేఖన నైపుణ్యాన్ని మెరుగుపరచుకున్నాడు. ఆటవిక జీవన దశలోనే, తన గానమాధుర్యంతో ఎండిన మోడుల్ని చిగురింపచేశాడు. పాటకు అనుగుణంగా కఠినమైన రాతినేలపై కాలికి గజ్జెకట్టి చిందులేశాడు. కళలను తన జీవితంలో అంతర్భాగం చేసుకున్నాడు.

**మానవ మేధస్సు - ఆవిష్కరణలు :** చక్రాన్ని కనుగొన్న రోజు, లిపిని కనుగొన్న రోజులు చాలా గొప్ప రోజులు. చక్రం మానవ గమన వేగానికి తోడ్పడింది. లిపి భావ సంచలనానికి తోడ్పడి సృజనాత్మక ప్రపంచంలోనికి దారిచూపింది. అలాగే నిప్పును కనుగొన్న రోజు, తప్పటడుగుల చిందులనుంచి చక్కని నృత్యాలు చేసిన రోజు ఎంతో ప్రాముఖ్యం కలిగిన రోజులు. ఇటువంటి వినూత్న ఆవిష్కరణల కారణంగా మనిషి రాతియుగపు చీకటి నుంచి నవీన విజ్ఞానం అనే వెలుతురులోనికి ప్రవేశించాడని కవి భావన.

# 10. గోరంత దీపాలు

పాఠానికి సంబంధించిన వీడియోలు QR SCAN చేసి చూడగలరు

## కవి పరిచయం

| | | | |
|---|---|---|---|
| 1. | కవి | : | పులికంటి కృష్ణారెడ్డి |
| | కాలం | : | 20వ శతాబ్దం (1931-2007) |
| | జన్మస్థలం | : | చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం జక్కదన్న గ్రామం |
| | మూలగ్రంథం | : | పులికంటి వారి 'కథావాహిని' |
| | ఇతర రచనలు | : | 1. గూడు కోసం గువ్వలు, 2. నాలుగ్గాళ్ళ మండపం (సుమారు 150 కథలు వ్రాశారు) |
| | ఇతర విషయం | : | వీరు బెల్లంకొండ రామదాసు రచించిన 'పునర్జన్మ' నాటకంలో 'వృద్ధుని పాత్ర'తో నటజీవితం ప్రారంభించారు. |

## పాఠ్యభాగ నేపథ్యం / ఉద్దేశం

**నేపథ్యం :** సమాజంలో ఎంతోమంది అనాథ బాలలను మనం చూస్తూ ఉంటాం. ఇటువంటి పిల్లలు కనీస అవసరాలైన తిండి, బట్ట, చదువు మొదలైన వాటికి నోచుకోకుండా ఉంటారు. అనాథ బాలలను చేరదీసి వారి ఆకలి తీర్చి విద్యాబుద్ధులు చెప్పిస్తే వీరు కూడా మట్టిలో మాణిక్యాల్లాగా వెలుగొందుతారు. సమాజానికి సేవ చేసే గొప్ప మనసున్న వ్యక్తులు, తమ ఆస్తి పాస్తులతో సంబంధం లేకుండా అనాథలను చేరదీసి చదివించేవారు ఎంతో మంది ఉన్నారు. అటువంటి వ్యక్తి చేసిన పనే ఈ కథ.

**ఉద్దేశం :** రైలు ప్రయాణంలో తటస్థపడిన ఓ అనాథ బాలుణ్ణి చేరదీసి, విద్యాబుద్ధులు చెప్పిస్తే, ఎదిగిన ఆ వ్యక్తి చూపే కృతజ్ఞతా భావం, వాళ్ళ మధ్య ఉండే మానవ సంబంధాలను తెలియచెప్పడమే ఈ పాఠ్యభాగ నేపథ్యం.

## 'కథానిక' (సాహిత్య ప్రక్రియ)

- కథ కథానిక అనేవి చాలా స్వల్పబేధమున్న ప్రక్రియలు. వీటి రెంటిని కలిపి 'కథ' అనవచ్చును. కథ, కథానిక అనే రెంటిని ఈనాడు పర్యాయ పదాలుగా వాడుతున్నారు.
- ఇది సాధారణంగా వచన రూపంలో ఉంటుంది.
- మానవ జీవితంలోని ఒక ముఖ్య సన్నివేశాన్ని గాని, సంఘటనల మధ్య సంబంధాన్ని గాని కళాత్మకంగా చిత్రిస్తుంది కథానిక.
- ఇందులో క్లుప్తత ప్రధానం.
- పాత్రలు, నేపథ్యం, కథనము, జీవిత వాస్తవిక చిత్రణ అనేవి కథానిక ప్రక్రియలో భాగాలే.

Note :- ఈ క్రింది పాఠ్యభాగ సారాంశం మొత్తం గుర్తుండేదాకా చదువుకొని పరీక్ష నందు లఘు, వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం మీ సొంతమాటల్లో వ్రాయగలరు.

## పాఠ్యభాగ సారాంశం

"గోరంత దీపాలు" అనే ఈ కథానికలో ఒక వ్యక్తిని కథానికలో ఒక వ్యక్తికి అనాథలను ఆదుకోవాలనే ఆలోచన కలిగింది. వెంటనే దాన్ని ఆచరణలో పెడుతూ ఓ చిన్న గుడిసెలో బుడ్డి దీపం వెలుతురులో ఒక అనాథకు చదువు చెప్పాడు. ఆ ఆశయ సాధనలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. అయినా భయపడక ఎందరినో ఆదరించాడు. అలా ముప్పయి సంవత్సరాలైంది. ఆ వ్యక్తి వృద్ధుడయ్యాడు. చిన్న గుడిసె నేడు విద్యానగరం అయ్యింది. ఇప్పుడు ఎన్నో వేల మంది విద్యార్థులు, వందల మంది ఉపాధ్యాయులు ఆయన చేతి చలువతో బతుకుతున్నారు. నేడు ఆ విద్యానగరం ఆవరణలో ఎన్నో పెద్ద పెద్ద చెట్లు, పూలపొదులు, కూరగాయల తోటలతో కళకళలాడుతూ ఉంది. బాలబాలికలకు, వృద్ధులకు వసతి గృహాలు, అతిథులకు గృహాలు, గ్రంథాలయం, ప్రార్థనాలయం ఇవన్నీ ఏర్పడ్డాయి. రోజూ సాయంత్రం పూట ఆ వృద్ధుడు అక్కడకు వస్తాడు. వేపచెట్టుకు కట్టిన ఉయ్యాల బల్ల మీద కూర్చొని అందరినీ చూస్తూ ఆనందంగా గడుపుతాడు.

ఆ వృద్ధునితో రచయిత పరిచయం పెంచుకుంటాడు. ఆయన జీవితంలోని విశేషాలను తెలుసుకుంటూ ఉంటాడు. అలా ఆ వృద్ధుని మనస్సులో చోటు సంపాదించాడు. ఎప్పటిలాగే రచయిత ఆ రోజు కూడా వృద్ధుని కలుసుకోవడానికి వెళ్ళాడు. ఆ సమయంలో ఉయ్యాలబల్ల మీద కూర్చున్న వృద్ధుని ఎదుట ఓ కుర్రాడు వినయంగా నిల్చుని ఉన్నాడు. అతను నిల్చున్న తీరులో కృతజ్ఞతాభావం కనిపించింది. ఆ కుర్రాడు వృద్ధుని కాళ్ళపై తల వంచి నమస్కరించాడు. తరువాత కళ్ళు తుడుచుకొని వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు. అప్పటివరకు రచయిత రాకను వృద్ధుడు గమనించలేదు. గమనించాక ఆ కుర్రాడి కథ చెప్పడం ప్రారంభించాడు. సరిగ్గా ఇరవై ఏళ్ళ క్రితం వృద్ధుడు రైల్లో ప్రయాణం చేస్తున్నాడు. పక్కవాని దగ్గర పత్రిక కనిపించింది. అందరిలాగే పత్రికను అడిగి తీసుకొని చదువుతుంటే, ఒక కథలోని బొమ్మ అతన్ని ఆకర్షించి కథ చదివేలా చేసింది. వెంటనే కథ చదివాడు. ఆ కథలో "రైలు పెట్టెలో ఆ చివరి నుండి ఈ చివరి దాకా తుడిచి ఓ కుర్రాడు డబ్బులు అడుక్కుంటున్నాడు. డబ్బులిచ్చిన వాడికి నమస్కారం చేస్తూ ఇవ్వని వారి వైపు దీనంగా చూస్తూపోయాడు. ఓ వ్యక్తి ముందు నిలబడి చెయ్యి చాచాడు. ఆ వ్యక్తి ఆప్యాయంగా పిలిచి నీ పేరేమిటి? అని అడిగాడు కాని

# 11. భిక్ష

పాఠానికి సంబంధించిన వీడియోలు QR SCAN చేసి చూడగలరు

## కవి పరిచయం

| | | |
|---|---|---|
| కవి | : | శ్రీ నాథుడు |
| కాలం | : | 15వ శతాబ్దం (1380-1470) |
| మూలగ్రంథం | : | కాశీఖండం (సప్తమాశ్వాసం) |
| ఇతర రచనలు | : | 1. మరుత్తరాట్చరిత్ర 2. శాలివాహన సప్తశతి 3. కాశీఖండం 4. శృంగారనైషధం 5. హరవిలాసం |
| బిరుదు | : | 'కవి సార్వభౌముడు' |
| ఇతర విషయాలు | : | 1. శ్రీనాథుడు మారయ - భీమాంబికల పుత్రుడు<br>2. ఈయన పెద కోమటి వేమారెడ్డి ఆస్థానంలో విద్యాధికారి.<br>3. విజయనగర ప్రౌఢ దేవరాయల ఆస్థానంలో 'గౌడ డిండిమభట్టు'ను ఓడించి కనకాభిషేకాన్ని చేయించుకున్నాడు |

## పాఠ్యభాగ నేపథ్యం

వ్యాసుడు కాశీ నగరంలో తన పదివేల మంది శిష్యులతో కొంతకాలం నివసించాడు. బ్రాహ్మీ ముహూర్తంలో నిద్రలేచి, దైనందిన విధులను పూర్తి చేసి, శిష్యులతో తాను కూడా కాశీ నగరంలో భిక్షాటన చేసేవాడు. శిష్యులు, తానూ వేరువేరుగా తెచ్చిన భిక్షలో సగం, అతిథి అభ్యాగతులకు సమర్పించి మిగిలినది భుజించేవారు. ఒక రోజున కాశీ విశ్వనాథుడికి, వ్యాసుణ్ణి పరీక్షించాలన్న సంకల్పం కలిగింది. ఆ సందర్భంగా జరిగిన సంఘటనే ఈ పాఠ్యాంశం.

## కావ్య ప్రక్రియ

1) 'కమనీయం కావ్యం' వర్ణించి చెప్పబడునదే 'కావ్యం'.
2) ప్రసిద్ధ ఇతివృత్తాలతో ఉదాత్తమైన నాయకా నాయకులతో కూడి శ్రోతలకు, మనోల్లాసాన్ని కలిగించేది కావ్యం.
3) ఇందులోని వస్తువు పురాణ ప్రసిద్ధం లేదా కల్పితమై ఉంటుంది.
4) కావ్యంలో శృంగార, భక్తి, వీర రసాలకు ప్రాధాన్యం ఉంటుంది.
5) కథా కథనానికి కూడ ప్రాధాన్యం ఉంటుంది.
6) కావ్యంలో వర్ణనలు ప్రధానంగా ఉంటాయి.

**Note :- ఈ క్రింది పాఠ్యభాగ సారాంశం మొత్తం గుర్తుండేదాకా చదువుకొని పరీక్ష నందు లఘు, వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం మీ సొంతమాటల్లో వ్రాయగలరు.**

## పాఠ్యభాగ సారాంశం

**వ్యాసుడు భిక్ష కోసం బ్రాహ్మణ వీధిలోకి వెళ్ళటం :** వ్యాసుడు ఒకరోజు శిష్యులతో కూడి పట్టపగలు మండుటెండలో కాశీ నగరంలోని బ్రాహ్మణ వీధిలో భిక్ష కోసం ఇల్లిల్లూ తిరగసాగాడు. కానీ విశ్వనాథుని (శివుడి) మాయవల్ల వ్యాసునికి ఏ ఇల్లాలు భిక్ష పెట్టలేదు. ఒక ఇల్లాలు 'వండుతున్నాం' - అని అన్నది. మరొక ఇల్లాలు 'మళ్ళీ రండి' అని అన్నది. ఇంకొక ఇల్లాలు ఈ రోజు దేవకార్యం అని అన్నది. వేరొక ఇల్లాలు అసలు తలుపులు తెరవనే లేదు.

**వ్యాసుడు భిక్ష దొరకక ఆగ్రహించటం :** భిక్షకోసం ఇంటిముందు నిలిచిన సాధువులను సాక్షాత్తు శివుడిగా భావించి, భక్తి విశ్వాసాలు ఉట్టిపడే విధంగా భిక్ష సమర్పించే పుణ్యస్త్రీలున్న ఈ కాశీ నగరంలో ఒక్కరైనా భిక్ష సమర్పించడం లేదంటే ఆశ్చర్యంగా ఉన్నది. ఈ రోజు ఉదయమే లేచి, ఏ పాపిష్టివాని ముఖం చూశానో అని మనస్సులో అనుకున్నాడు. సూర్యుడు అస్తమిస్తున్నాడు. ఈ రోజుకు ఉపవాసం చేద్దాము. రేపైనా మనకు బ్రాహ్మణ వీధిలో భిక్ష దొరకకపోదు" అని మనస్సులో అనుకొన్నాడు. శిష్యులతో ఆ రాత్రి మఠంలో గడిపి, మరునాడు యథావిధిగా మధ్యాహ్న సమయానికి బ్రాహ్మణ వీధిలో భిక్షాటనం చేయసాగాడు. కానీ మొదటి రోజులాగానే, శివుని మాయ వల్ల ఏ ఇల్లాలు వ్యాసుడికి భిక్ష పెట్టలేదు. దానితో వ్యాసుడు కోపంతో భిక్షాపాత్రను నట్టనడివీధిలో పగుల కొట్టినాడు.

# 12. చిత్రగ్రీవం

పాఠానికి సంబంధించిన వీడియోలు QR SCAN చేసి చూడగలరు

## కవి పరిచయం

కవి : ధనగోపాల్ ముఖర్జీ

కాలం : 20వ శతాబ్దం (1890-1936)

మూలగ్రంథం : చిత్రగ్రీవం - ఓ పావురం కథ

ఇతర రచనలు : 1. కరి ది ఎలిఫెంట్, 2. గోండ్ ది హంటర్

3. హరిశా ది జంగిల్ ల్యాండ్ (ఇవి జంతువులకు సంబంధించిన పుస్తకాలు)

ఇతర విషయాలు : 1. ధన గోపాల్ ముఖర్జీ 19 ఏళ్ళ వయస్సులో అమెరికా వెళ్ళి అక్కడ కాలిఫోర్నియా, స్టాన్‌ఫోర్ట్ విశ్వవిద్యాలయాల్లో చదువుకున్నాడు.

2. ఈయన వ్రాసిన విలక్షణ పుస్తకం 'చిత్రగ్రీవం' ఈ పుస్తకం 1928 సం॥లో 'న్యూబెరీ' మెడల్‌ను గెలుచుకుంది. ఈ బహుమతి గెల్చుకున్న ఒకే ఒక భారతీయ రచయిత ధనగోపాల్ ముఖర్జీ.

## పాఠ్యభాగ నేపథ్యం

మన దేశంలో వృక్షసంపద, పక్షిసంపద అపారం. ఐతే వీటిని గురించి తెలియజేసే మంచి పుస్తకాలు అరుదుగా ఉన్నాయి. పూర్వకాలంలో సమాచారాన్ని చేరవేయడానికి పావురాలను ఉపయోగించేవారు. పావురాల పుట్టుక, వాటి జీవన వివరాలకు సంబంధించిన కథనాలతో కూడిన పుస్తకం చిత్రగ్రీవం. కలకత్తాలో ఓ పెంపుడు పావురం, దాన్ని పెంచే ఓ బాలుడూ, వాళ్ల కథను మనసుకు హత్తుకుపోయేలా చెప్పిన పుస్తకం చిత్రగ్రీవం. చిత్రగ్రీవం పిల్లలకోసం రాసిన పుస్తకం. పావురాల జీవనానికి సంబంధించిన అతిసూక్ష్మ వివరాలు తెలియజెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

## అనువాద కథా ప్రక్రియ

(1) ఇతర భాషల్లోని సాహిత్యాన్ని ఆస్వాదించడానికి వీలుగా మాతృభాషల్లోకి అనువదించే కథలనే అనువాదకథలు అంటారు. ఇది సులభ సాధ్యం కాదు.

(2) ఇతర భాషల్లో పాండిత్యం ఉండాలి.

(3) మాతృభాషల్లో రచన చేయగల శక్తి ఉండాలి.

(4) అనువాద కథల వల్ల ప్రపంచ సాహిత్యం ప్రతి వారికి అందుబాటులోకి వస్తుంది.

**Note :- ఈ క్రింది పాఠ్యభాగ సారాంశం మొత్తం గుర్తుండేదాకా చదువుకొని పరీక్ష నందు లఘు, వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం మీ సొంతమాటల్లో వ్రాయగలరు.**

## పాఠ్యభాగ సారాంశం

కలకత్తాలో లక్షల పావురాలు ఉంటాయి. భారతదేశంలో ప్రాచీన కాలం నుండి పావురాళ్ళు పెంపకం ఉంది. రాజుల నుండి పేదల వరకు అందరూ ప్రేమతో పావురాళ్ళను పెంచారు. అన్ని వర్గాల వారి ఇండ్లలోను రంగురంగుల పావురాళ్ళు కనబడతాయి. నేటికీ విదేశీయులు ఆశ్చర్యంతో వాటిని చూస్తూ ఉంటారు. కుర్రాళ్ళు డాబాలపై నిల్చొని పావురాళ్ళకోసం తెల్లజెండాలు ఊపుతారు. పావురాళ్ళు ఆకాశంలో వెళ్ళేటప్పుడు అన్నీ కలుస్తాయి. కొన్ని గంటల తరువాత విడివిడిగా యజమానుల ఇళ్ళ దగ్గరకి చేరతాయి. రచయిత పెంపుడు ఏనుగు పేరు కరి. పెంపుడు పావురం పేరు చిత్రగ్రీవం. దాని మెడ రంగురంగులుగా ఉంటుంది. కాబట్టి పావురానికి చిత్రగ్రీవం అని రచయిత పేరు పెట్టాడు. పుట్టినపుడు ఆ రంగులు లేవు. పెరిగిన తరువాత రంగులు వచ్చాయి.

చిత్రగ్రీవం తండ్రి గిరిగీల మొనగాడు. తల్లి ఓ వార్తల పావురం. వాటి పిల్ల అయిన చిత్రగ్రీవం వార్తాహరిగా రూపొందింది. తల్లి నుంచి తెలివితేటలు, తండ్రి నుంచి వేగం, సాహసం దానికి అబ్బటం జరిగింది. తల్లి పావురం రెండు గుడ్లు పెట్టింది. పొరపాటున ఒక గుడ్డును జారవిడవడం వలన పగిలింది. ఆ గుడ్డు నుంచి వచ్చే పావురం గొప్ప పావురం అయి ఉండేదేమో అని రచయిత బాధపడ్డాడు. దాని గూటిని శుభ్రం చేసేటప్పుడు తండ్రి పావురం రచయిత గుడ్డును తీసుకెళ్తున్నాడేమోనని అనుకొని రచయిత ముఖంపై బలంగా కొట్టింది. అప్పుడే రచయిత చేతిలోని గడ్డు జారిపడి పగిలిపోయింది.

# పరిచిత పద్యాలు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

## 1. మాతృభావన

**1. యవన పుణ్యాంగనామణి వగుదుగాక**
**హైందవుల పూజ తల్లి యట్లందరాదె ?**
**నీ దురూపము నా యందు లేదయేన**
**గనని తల్లివిగా నిన్ను గారవింతు**

**ప్రశ్నలు:**

1. "కనని తల్లివిగా నిన్ను గారవింతు" అని పలికినది ఎవరు ?
2. "పుణ్యాంగనామణి" ఏ దేశానికి చెందినది ?
3. హైందవుల పూజను ఎలా స్వీకరించమని కోరుతున్నాడు ?
4. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి ?

**జవాబులు :**

జ. కనని తల్లివిగా నిన్ను గారవింతునని పలికినది శివాజీ.
జ. పుణ్యాంగనామణి యవనదేశానికి చెందినది.
జ. హైందవుల పూజకు తల్లివలె స్వీకరించమని కోరుతున్నాడు.
జ. శివాజీ యవన స్త్రీని ఎలా గౌరవిస్తానన్నాడు.

**అభ్యాసం :**

1. అట్టి యెందఱో భరతాంబ యాఁడుబిడ్డ
లమల పతిదేవతాత్వ భాగ్యములు వోసి
పుట్టినిల్లు మెట్టినిల్లుఁబెంచు పుణ్యసతులు
గలరు, భావతావని భాగ్యకల్పలతలు

**ప్రశ్నలు:**

1. భరతాంబ అనగా ఎవరు ?
2. పుట్టినింటికి మెట్టినింటికి (కీర్తిని పెంచినవారు) గౌరవాన్ని తెచ్చినవారెవరు ?
3. భరతావని భాగ్యకల్పలతలని పలికినది ఎవరు ?
4. భాగ్యములువోసి ఏ సంధియో రాయండి.

## 4. వెన్నెల

**1. పొదలి యొండొండ దివియును భువియు దిశలు**
**బొదివి కొని యుండు చీఁకటి ప్రోవు వలన**
**మిక్కుటంబుగ ఁగాటుక గ్రుక్కినట్టి**
**కరవటంబన జగదండ ఖండ మమరె**

**ప్రశ్నలు:**

1. దివీ, భువీ, దిశలన్నీ దేనితో నిండి పోయాయి ?
2. విశ్వమంతా ఎలా కన్పించింది ?
3. పై పద్యంలో "ఎక్కువగా" అనే అర్థాన్నిస్తున్న పదం ఏది ?
4. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి ?

**జవాబులు :**

జ. దివీ, భువీ, దిశలన్నీ చీకటితోనిండి పోయాయి.
జ. విశ్వమంతా కాటుక క్రుక్కిన భరిణెలాగా ఉంది.
జ. పై పద్యంలో ఎక్కువగా అనే అర్థాన్నిస్తున్న పదం "మిక్కుటంబుగ"
జ. పై పద్యం రాసిన కవి ఎవరు ?

**అభ్యాసం :**

**1.** బొదలి పొదలి చదలఁ బొంగారి పొంగారి
మించి మించి దిశలు ముంచిముంచి
యభినుతేందు చంద్రికాంభోధి యఖిలంబు
నీట నిట్టలముగ నిట్టవొడిచె.

ప్రశ్నలు :

1. వెన్నెల అధికమై దేనిని ముంచెత్తింది ?
2. చంద్రికాంభోధి అనగా అర్థమేమి ?
3. వెన్నెల అనే సముద్రపు నీటితో నింపిన వాడు ఎవరు ?
4. 3వ పాదములో ఉన్న అలంకారమేది ?

# పరిచిత గద్యాలు

పరిచిత గద్యభాగం, పాఠ్యపుస్తకం నుండి ఇవ్వటం జరుగుతుంది. ఇందులో ప్రశ్నలు ఇచ్చి జవాబులు రాయటం, ప్రశ్నల తయారీ, బహుళైచ్ఛిక ప్రశ్నలు, ఇచ్చిన గద్యాంశం అనుసరించి ఖాళీలను పూరించటం తప్పొప్పులు గుర్తించటం ఇలా అనేక రకాలుగా అడిగే అవకాశం ఉంది. అవగాహన కోసం కొన్ని అభ్యాసాలు ఇవ్వటం జరిగింది.

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

**1. ఈ క్రింది గద్య భాగాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు వ్రాయండి.**

ధరణికోటలో గొప్ప బౌద్ధ విశ్వవిద్యాలయం ఉండేది. దీనికి ధాన్య కటక విద్యాలయం, శ్రీ పర్వత విద్యాపీఠం అనే పేర్లు కూడా ఉండేవి. దేశ దేశాల విద్యార్థులు ఇక్కడికి వచ్చి విద్యార్జన చేసేవారు. ఈ విశ్వవిద్యాలయంలో 7700 మంది బౌద్ధ భిక్షువులు ఉండేవారట. ఇక్కడ ధర్మశాస్త్రం, రాజనీతి, సాహిత్యం, వైద్యం, రసాయన, వృక్ష లోహ శాస్త్రాలు బోధనాంశాలుగా ఉండేవి. నందికొండలో 1500 గదులు గల ఆరామాలతో ఎక్కువ భాగం వివిధ శాస్త్ర గ్రంథాలతో నిండి ఉండేవి అని, ఆచార్య బుద్ధఘోషుడు, ఆర్యదేవుడు ధర్మకీర్తి మొదలైన తత్వవేత్తలు ఇక్కడ బోధనలు చేసేవారని, క్రీ.శ 640లో ఈ ప్రాంతాన్ని సందర్శించిన చైనా యాత్రికుడు హ్యూయాన్‌త్సాంగ్ తన రచనలో తెలియచేశాడు.

| ప్రశ్నలు: | జవాబులు : |
|---|---|
| 1. ధాన్యకటక విద్యాలయానికి మరో పేరు ఏమిటి ? | జ. ధాన్య కటక విశ్వవిద్యాలయానికి మరోపేరు శ్రీ పర్వత విద్యాపీఠం. |
| 2. ధరణికోటలోని విశ్వవిద్యాలయానికి విద్యార్థులు ఎక్కడి నుండి వచ్చేవారు ? | జ. ధరణికోటలోని విశ్వవిద్యాలయానికి విద్యార్థులు ఇతర దేశాల నుంచి వచ్చేవారు. |
| 3. ధరణికోట విశ్వవిద్యాలయంలో ఎంత మంది బౌద్ధ భిక్షువులు ఉండేవారు ? | జ. ధరణికోట విశ్వ విద్యాలయములో 7700 మంది బౌద్ధ భిక్షువులు ఉండేవారు. |
| 4. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి ? | జ. 'ఆరామం' అంటే ఏమిటి ? |

**2. ఈ క్రింది గద్యాన్ని చదివి, నాలుగు ప్రశ్నలకు సరియైన సమాధానాలు రాయండి.**

అమరావతి అద్భుతమైన శిల్పకళలకు కాణాచి. అశోకుడు నిర్మించిన మహాబౌద్ధ స్తూపానికి ఆచార్య నాగార్జునుడు మహాప్రాకారాన్ని నిర్మించాడు. క్రీ॥శ॥ 1779లో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వేయరుగా పనిచేసిన కల్నల్ కాలిన్ మెకంజీ అమరావతి శివారు ప్రాంతంలో ఉన్న దీపాలదిన్నె అని పిలిచే మట్టిదిబ్బ దగ్గర చెల్లాచెదురుగా పడి ఉన్న అద్భుత శిల్పసంపదను గుర్తించాడు. అమరావతి స్తూపం సమున్నత దశలో ఉన్నప్పుడు ఇక్కడి బౌద్ధభిక్షువులు ప్రతిరోజూ ఇక్కడ వేలాదిగా దీపాలను వెలిగించేవారట. అందువల్ల ఈ ప్రదేశానికి 'దీపాలదిన్నె' అనే పేరు వచ్చింది.

**గమనిక :** విద్యార్థులు నాలుగు కంటే ఎక్కువ ప్రశ్నలు తయారు చేసినా మంచిదే.

| ప్రశ్నలు: | జవాబులు : |
|---|---|
| 1. ఆంధ్రుల శిల్ప కళలకు కాణాచి ఏది ? | జ. అమరావతి |
| 2. 'దీపాలదిన్నె' అని దేనిని పిలుస్తారు ? | జ. మట్టిదిబ్బ |
| 3. బౌద్ధస్తూపానికి మహాప్రాకారాన్ని నిర్మించిందెవరు ? | జ. నాగార్జునుడు |

# అలంకారాలు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

మనిషికి ఆభరణాలు (అలంకారాలు) ఎంతటి అందాన్ని ఇస్తాయో అలాగే భాషకు అందాన్ని చేకూర్చేవి అలంకారాలు. ఇవి చమత్కారంగా ఉండి పాఠకుడి మనస్సుని ఆకర్షిస్తాయి. ఉల్లాసపరుస్తాయి. సహజంగా అందంగా ఉన్న వ్యక్తికి అలంకారాలు ఎలా శోభను కలిగిస్తాయో, అందమయిన కథతో ఉండే కావ్యానికి కూడా అలంకారాలు అలానే శోభను కలిగిస్తాయి.

## అలంకారాలు రెండు రకాలు

1. శబ్దాలంకారాలు 2. అర్ధాలంకారాలు

★ శబ్దాలంకారాలు అంటే శబ్దాన్ని ఆశ్రయించి ఉండే అలంకారాలు

★ అర్ధాలంకారాలు అంటే అర్ధాన్ని ఆశ్రయించి ఉండే అలంకారాలు

I. **అర్ధాలంకారాలు :**

అర్ధాలంకారాలలో ఉపమాలంకారం, రూపక అలంకారం, ఉత్రేక్ష అలంకారం, అతిశయోక్తి అలంకారం, దృష్టాంత అలంకారం, శ్లేషాలంకారం, అర్ధాంతర న్యాస అలంకారం, స్వభావోక్తి అలంకారం మొదలగునవి ముఖ్యమైనవి.

### 1. ఉపమాలంకారం :

**లక్షణం :** ఉపమేయానికి, ఉపమామానానికి చక్కని పోలిక చెప్పబడితే అది ఉపమాలంకారం అవుతుంది.

ఉదా : 1. స్నిగ్ధాంబుద ఛ్చాయలో నవ సౌదామిని బోలు నా యవన కాంతా రత్నమున్ (మాతృభావన - 4వ పద్యం)

**వివరణ :** ఇక్కడ యవన కాంత, మెరుపు తీగవలె ఉన్నదని పోల్చటం జరిగింది. కాబట్టి ఇది ఉపమాలంకారం అవుతుంది.

2. పట్నాల్లో ఒక రూపాయిని దమ్మిడీ లాగ ఖర్చు పెడతాం (జానపదుని జాబు)

**వివరణ :** రూపాయిని దమ్మిడీతో పోల్చటం జరిగింది. కాబట్టి ఇది ఉపమాలంకారం.

3. రజనీకర బింబం కుండలీ భవత్పన్నగ తల్ప కల్పనము భంగిన్ (వెన్నెల)

**వివరణ :** ఇచ్చట చంద్ర బింబాన్ని శేషపాన్పుతో పోల్చటం జరిగింది. కాబట్టి ఇది ఉపమాలంకారం అవుతుంది.

4. పడమటి కొండ కొనకొమ్ము మీద బంతిలా వెలిగి పోతున్నాడు సూర్యుడు. (గోరంత దీపాలు)

**వివరణ :** ఉపమేయమైన సూర్యుడిని, ఉపమానమైన బంతిలో చెప్పటం వలన ఇది ఉపమాలంకారం అవుతుంది.

5. శ్రీమంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా ఉంది. (అభ్యాస వేదిక)

**వివరణ :** ఉపమేయమైన చొక్కాను, ఉపమానమైన మల్లె పూవుతో పోల్చటం జరిగింది. కావున ఇది ఉపమాలంకారం.

### 2. రూపక అలంకారం :

**లక్షణం :** ఉపమేయము నందు ఉపమానం ధర్మమును ఆరోపిస్తే అది 'రూపక' అలంకారం అవుతుంది. (లేదా)

ఉపమేయానికి, ఉపమానంతోటి అభేధమును (భేదం లేక పోవడం) చెప్పినట్లయితే అది 'రూపక అలంకారం అవుతుంది.

ఉదా : 1. అభినుతేందు చంద్రికాంభోధి యఖిలంబు నీట నిట్టలముగ నిట్ట వొడిచె (వెన్నెల)

**వివరణ :** ఇక్కడ ఉపమేయమైన వెన్నెలకు, ఉపమానమైన సముద్రానికి అభేదం చెప్పబడింది. కాబట్టి రూపక అలంకారం.

2. సంసార విష వృక్షానికి రెండు ఫలాలు అమృత తుల్యాలు. (ధన్యుడు)

**వివరణ :** పై వాక్యంలో ఉపమేయమైన సంసారమునకు, ఉపమానమైన విషవృక్షంతో అభేదము చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

3. నీ వచనామృతం వర్షించి నా దురంత తాపం నివారించితివి. (ధన్యుడు)

**వివరణ :** పై వాక్యంలో ఉపమేయమైన 'వచనము' నకు, ఉపమానమైన అమృతమునకు అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపక అలంకారం.

4. నీ విమల మేచక రూప సూధారసంబు, నా మక్కువ పళ్ళెరంబున సమాహిత దాస్యమనేటి దోయిటన్, దక్కె నటంచు జుఱ్ఱెదను. (శతక మధురిమ)

**వివరణ :** పై వాక్యం నందు రూపం - అమృత రసానికి, ప్రేమ - పళ్ళానికి, సేవ - దోసిలి అనే వాటికి అభేదం చెప్పబడింది. కాబట్టి అది రూపక అలంకారం అవుతుంది.

5. మూడు తరాలు చెడుగాక మోక్ష లక్ష్మి (భిక్ష)

**వివరణ :** పై వాక్యంలో మోక్షమనెడు లక్ష్మి అని ఉపమేయ, ఉపమానాలకు అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపకం.

### 3. ఉత్ప్రేక్ష అలంకారం :

**లక్షణం :** ఉపమానం నందున్న ధర్మాలు, ఉపమేయం నందు ఉండటం చేత, ఉపమేయాన్ని ఉపమానంగా ఊహిస్తే అది ఉత్ప్రేక్ష అలంకారం అవుతుంది.

ఉదా : 1. "క్రొత్త తోపు బెందెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్" (వెన్నెల)

**వివరణ :** పడమటి దిక్కున సాయం సంధ్యా వెలుగును క్రొత్తదైన ఎఱ్ఱని రంగు గల (తోపురంగు) పెద్ద తెర ఏమో అన్నట్లుగా ఊహించటం జరిగింది. కాబట్టి ఇది ఉత్ప్రేక్ష అలంకారం.

2. "హరి యెగసినట్లు దోచక గిరి యెగసినయట్లు తోచెగెళవుల కెల్లన్" (సముద్ర లంఘనం)

**వివరణ :** హనుమంతుడు ఎగిరినట్లు కాకుండా, ఒక పర్వతం ఎగిరినట్లుగా ఊహించడం జరిగింది. కాబట్టి ఇది ఉత్ప్రేక్ష అలంకారం.

3. కన్నీటితో అతని పాదాలు కడుగుతున్నాడేమో (గోరంత దీపాలు)

**వివరణ :** పై వాక్యంలో పాదాలపై తల ఆనించి కన్నీరు కార్చడం అనే ఉపమేయాన్ని కన్నీటితో కడుగుతున్నట్లుగా ఊహించడం జరిగింది. కాబట్టి అది ఉత్ప్రేక్ష అలంకారం అవుతుంది.

## 4. అతిశయోక్తి అలంకారం :

**లక్షణం :** చెప్పవలసిన విషయాన్ని, ఎక్కువచేసి చెప్పటంగానీ గొప్పగా చెప్పటం గానీ జరిగితే దానిని అతిశయోక్తి అలంకారం అంటారు.

ఉదా : 1. వాడు తాటి చెట్టంత పొడవు ఉన్నాడు

**వివరణ :** పై వాక్యంలో మనిషి ఎత్తును, ఉన్న ఎత్తు కంటే ఎక్కువ చేసి చెప్పడం జరిగింది. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం.

2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.

**వివరణ :** ఈ వాక్యంలో దేవాలయ గోపురం ఎత్తును, ఉన్న ఎత్తు కంటే ఎక్కువ చేసి చెప్పడం జరిగింది. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

3. చుక్కలు తల పూవులుగా, అక్కజముగ మేను పెంచి యంబర వీధిన్ వెక్కసమై చూపట్టిన, అక్కోమలి ముదము నొందె అత్మస్థితిలోన్

**వివరణ :** హనుమంతుడు ఆకాశాన్ని తాకేలా ఎత్తు పెరగడం వలన, ఆకాశంలోని నక్షత్రాలు ఆయన తలలోని పువ్వుల వలె కనబడ్డాయని అతిశయంగా చెప్పడం జరిగింది. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం.

4. మా పొలంలో బంగారం పండింది.

**వివరణ :** 'మంచి పంట పండింది' అని చెప్పటానికి బదులు 'బంగారం పండింది' అని అతిశయంగా చెప్పడం వలన ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

## 5. శ్లేష అలంకారం :

**లక్షణం :** అనేక అర్థాలు గల శబ్దాలను ప్రయోగించడమే శ్లేష అలంకారం అంటారు.

ఉదా : 1. అనేక అర్థాలు గల శబ్దాలను ప్రయోగించడమే శ్లేష అలంకారం అంటారు.

మిమ్ము మాధవుడు రక్షించుగాక

**వివరణ :** మిమ్ము మాధవుడు (విష్ణువు) రక్షించుగాక. మిమ్ము ఉమాధవుడు (శివుడు) రక్షించుగాక. ఇచ్చట రెండర్థాలు ఉండటం వలన ఇది శ్లేష అలంకారం అవుతుంది.

2. రాజు కువలయానంద కరుడు

**వివరణ :**

★ రాజు (ప్రభువు) కువలయానికి (భూమండలానికి) ఆనందకరుడు

★ రాజు (చంద్రుడు) కువలయానికి (కలువపూలకు) ఆనంద కరుడు.

ఇలా రెండర్థాలు రావడం చేత ఇది శ్లేషాలంకారం అవుతుంది.

3. నీ వేల వచ్చెదవు

**వివరణ :** నీవు ఏల (ఎందుకు) వచ్చెదవు.

ఈ వాక్యంలో 'ఏల' అనే వదానికి 'ఎందుకు', 'పరిపాలించటానికి' అనే రెండర్థాలు ఉండటం చేత ఇది శ్లేషాలంకారం అవుతుంది.

4. మానవ జీవితం సుకుమారం

**వివరణ :**

★ మా నవ (ఆధునికం) జీవితం సుకుమారం

★ మానవ (మనిషి) జీవితం సకుమారం

ఇలా రెండర్థాలు రావడం చేత ఇది శ్లేషాలంకారం అవుతుంది.

5. ఆత్రేయ మనసు కవి

**వివరణ :**

★ ఆత్రేయ మనసు కవి అవి ఒక అర్థం

★ ఆత్రేయ మన సుకవి (మంచికవి) అని అర్థం

ఇలా రెండర్థాలు రావటం చేత ఇది శ్లేషాలంకారం అవుతుంది.

## 7. స్వభావోక్తి అలంకారం :

**లక్షణం :** జాతి, గుణ క్రియాదులలో ఉన్న స్వభావాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించి చెబితే అది స్వభావోక్తి అలంకారం అవుతుంది.

ఉదా : 1. అనుచున్ జేవుఱు మీఱు కన్నుగవతో నా స్పందదోష్ఠంబుతో ఘన హుంకారంతో... బంచె సోన్ దేవునిన్. (మాతృభావన)

**వివరణ :** శివాజీ ఎర్రబడిన కన్నులతో, అదిరిపడే పై పెదవితో గొప్ప 'హుం' కారంతో, కదలడే కనుబొమ ముడితో గర్జిస్తూ కోపంతో ఉన్నాడని శివాజీ కోప స్వభావాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించటం జరిగింది. కాబట్టి ఇది స్వభావోక్తి అలకారం అవుతుంది.

2. "వడిగొని తేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్ప..... నిండు వెన్నెలన్ (వెన్నెల)

**వివరణ :** చంద్రుడు ఉదయించినపుడు కలువపూలు ఏ విధంగా వికసిస్తాయో ఉన్నది ఉన్నట్లుగా వర్ణించడం చేత ఇది స్వభావోక్తి అలంకారం అవుతున్నది.

3. కురంగాంగనలు (ఆడలేళ్ళు) బెదరు చూపులతో, చెవులు నిక్కించి చెంగు చెంగున దూకుచున్నవి.

**వివరణ :** ఇక్కడ ఆడలేళ్ళు బెదురు చూపులు చూడటం, చెవులునిక్కించటం, చెంగు చెంగున దూకటం అనేవి సహజ లక్షణాలు. కాబట్టి ఇక్కడ లేళ్ళ స్వభావాన్ని ఉన్నది ఉన్నట్లు వర్ణించడం చేత ఇది స్వభావోక్తి అలంకారం అవుతుంది.

## 8. అర్థాంతర న్యాసము :

**లక్షణం :** సామాన్య విషయాన్ని విశేషంచేత, విశేష విషయాన్ని సామాన్య విషయం చేత సమర్థించి చెప్పినట్లయితే అది అర్థాంతరన్యాస అలంకారం అంటారు.

ఉదా : 1. శివాజీ కళ్యాణి దుర్గాన్ని సాధించాడు.

2. వీరులకు సాధ్యం కానిది లేదు కదా!

**వివరణ :** మొదటి వాక్యం విశేష విషయం.

రెండవ వాక్యం సామాన్య విషయం.

ఇక్కడ విశేష విషయాన్ని సామాన్యంచేత సమర్థించి చెప్పటం జరిగింది. కాబట్టి ఇది అర్థాంతర న్యాస అలంకారం అవుతుంది.

2. 'అర్థాంతరన్యాస' ఇలా కలిపి రాయాలి.

1. గొప్ప వారితో ఉన్న సామాన్యులనూ గౌరవిస్తారు.

2. పూవులతో పాటు దారాన్ని గూడా సిగనెక్కిస్తారు.

**వివరణ :** మొదటి వ్యాకం సామాన్య విషయం
రెండవ వాక్యం విశేష విషయం.

ఇక్కడ సామాన్య విషయాన్ని విశేషం చేత సమర్ధించి చెప్పటం జరిగింది. కాబట్టి ఇది అర్ధాంతరన్యాస అలంకారం అవుతుంది.

3. 1. హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు.
2. మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా!

**వివరణ :** మొదటి వాక్యం విశేష విషయం రెండవ వాక్యం సామాన్య విషయము.

ఇక్కడ విశేష విషయాన్ని సామాన్యం చేత సమర్ధించి చెప్పటం జరిగింది. కాబట్టి ఇది అర్ధాంతరన్యాస అలంకారం అవుతుంది.

4. 1. మేఘుడు అంబుధికి పోయి జలంబులు తెచ్చి ఇస్తాడు.
2. లోక ఉపకర్తలకు ఇది సహజ గుణము.

**వివరణ :** మొదటి వాక్యం విశేష విషయము రెండవ వాక్యం సామాన్య విషయము.

ఇచ్చట విశేష విషయమును, సామాన్యము చేత సమర్ధించి చెప్పటం జరిగింది. కాబట్టి ఇది అర్ధాంతర న్యాస అలంకారం అంటారు.

## II . శబ్దాలంకారాలు :

శబ్దాలంకారాలు '6' రకాలు

1. వృత్త్యను ప్రాసం 2. ఛేకాను ప్రాసం 3. లాటాను ప్రాసం 4. అంత్యాను ప్రాసం 5. యమకాలంకారం 6. ముక్తపదగ్రస్త అలంకారం.

### 1. వృత్త్యను ప్రాసం :

**లక్షణం :** ఒకటి గాని, అంతకంటే ఎక్కువగాని హల్లులు అనేక సార్లు ఆవృత్తం (మళ్ళీ మళ్ళీ రావడం) అయితే దానిని వృత్త్యను ప్రాసం అంటారు.

1. పొదలి పొదలి చదల బొంగారి పొంగారి ముంచి ముంచి దిశలు మించి మించి.

(వెన్నెల)

**వివరణ :** పై వాక్యంలో 'హల్లు' అక్షరాలు అయిన 'చకారం, పకారం, మకారం అనేక మార్లు తిరిగి తిరిగి రావటం వల్ల ఇది వృత్త్యను ప్రాసం.

2. మకరంద బిందు బృంద రసస్యందన మందర మగు మాతృ భాషయే

**వివరణ :** ఈ వాక్యంలో బిందు పూర్వక 'ద'కారం (ంద) పలుమార్లు వచ్చింది. కాబట్టి ఇది వృత్త్యను ప్రాసం.

3. చూరుకు, తేరుకు, యేరుకు, నారకు, దారువును వాడు నవవరులిలలోన్

**వివరణ :** పై వాక్యంలో 'ర' కారం అనే హల్లు పలుమార్లు ప్రయోగింప బడింది. కాబట్టి ఇది వృత్త్యను ప్రాసం.

4. మొక్కలు నిక్కి చూచేలా చక్కని నొక్కులతో చిక్కని పదాలు పాడుకొన్నాడు. (మాణిక్యవీణ)

**వివరణ :** పై వాక్యంలో ద్విత్వ 'క' కారం పలుమార్లు ప్రయోగించ బడింది. కాబట్టి ఇది వృత్త్యను ప్రాసం.

5. కిలకిలలు మాని కలభాషలు నేర్చుకొన్న రోజు అలతి మాటలతో పదాలల్లు కొన్న రోజు.. (మాణిక్య వీణ)

**వివరణ :** పై వాక్యములో 'ల' కారం పలుమార్లు ప్రయోగించ బడింది. కాబట్టి ఇది వృత్త్యను ప్రాసము.

### 2. లాటాను ప్రాసం :

**లక్షణం :** అర్ధ భేధం, శబ్ద భేదం లేకుండా అవే పదాలు తాత్పర్య భేదం కలిగి, తిరిగి అవ్యవధానంగా (ఎడం లేకుండా) ప్రయోగించబడితే అది లాటాను ప్రాసం అవుతుంది.

ఉదా : 1. తండ్రి! హరి జేరుమనియెడి తండ్రి తండ్రి

**వివరణ :** పై వాక్యములో 'తండ్రి' అనే పదం మూడు సార్లు ప్రయోగించబడింది. ఈ మూడు పదాలకు 'నాన్న' అని అర్ధం కానీ 'తండ్రి తండ్రి' అంటే అటువంటి 'తండ్రి మాత్రమే తండ్రి' అని భావం. కాబట్టి అర్ధంలో భేదం లేకపోయినా తాత్పర్యంలో భేదం ఉంది. కాబట్టి ఇది లాటాను ప్రాసం.

2. హరి భుజియించు హస్తములు హస్తములు

**వివరణ :** పై వాక్యములో అనుపదం రెండు సార్లు ప్రయోగించ బడింది. రెండు పదాలకు 'చేతులు' అని అర్ధం. కానీ హస్తములు హస్తములు అనగా హరిని సేవించే చేతులే నిజమైన చేతులు అని అర్ధం. ఇక్కడ తాత్పర్య భేదం ఉండటం వలన ఇది లాటాను ప్రాసం అవుతుంది.

3. చిత్త శుద్ధితో జేసెడి సేవ సేవ

**వివరణ :** ఈ వాక్యంలో 'సేవ సేవ' అని రెండు సార్లు ప్రయోగించబడింది. అంటే చిత్త శుద్ధితో చేసే సేవయే నిజమైన 'సేవ' అని అర్ధం ఇక్కడ తాత్పర్య భేదం ఉండటం వలన ఇది లాటాను ప్రాసం.

4. కమలాక్షు నర్చించు కరములు కరములు; శ్రీనాధు వర్ణించు జిహ్వ జిహ్వ.

**వివరణ :** పై వాక్యంలో 'కరములు' జిహ్వ అను పదాలు రెండు సార్లు ప్రయోగించబడినాయి. పదాలలో అర్ధ భేదం లేకపోయిన తాత్పర్య భేదం ఉంది.

కమలాక్షుడిని పూజించే చేతులే నిజమైన చేతులు అని శ్రీనాధుడిని (విష్ణుమూర్తి) వర్ణించే నాలుకయే నాలుక అని అర్ధం. ఇక్కడ తాత్పర్య భేదం ఉంది. కాబట్టి ఇది లాటాను ప్రాసం అవుతుంది.

### 3. ఛేకాను ప్రాసం :

**లక్షణం :** రెండుగాని, అంతకంటె ఎక్కువగానీ ఉన్న హల్లుల జంటలు అర్ధ భేదం కలిగి వెంట వెంటనే (అవ్యవధానంగా) ప్రయోగింపబడితే అది ఛేకాను ప్రాసం అవుతుంది.

(ఛేకాను ప్రాసం నందు హల్లులు మారకూడదు అచ్చులు మారవచ్చును. పదంలో రెండు హల్లులుండవలెను. తక్కిన అను ప్రాసలలో హల్లులు నియమంలేదు. ఛేకాను ప్రాసము ఒక్కటియే హల్లులు నియమం కలదు)

ఉదా : 1. హారతి హారతి కిచ్చిరి

**వివరణ :** పై ఉదాహరణలో హారతి, హారతి అనే రెండు జంట పదాలు మూడేసి హల్లులు గలవి వెంట వెంటనే ప్రయోగించబడ్డాయి. మొదటి 'హారతి' అనే పదానికి కర్పూర హారతి అని, రెండవ హారతి అనే పదానికి వ్యక్తి పేరు అని అర్ధం. ఇక్కడ అర్ధ భేదం ఉండటం వలన ఇది ఛేకాను ప్రాసం.

2. అమ్మో! అమ్మోరు

3. మోహన మోహనావ పై వెళ్ళింది.

**వివరణ :** (మొదటి 'మోహన' పేరు. రెండవ 'మోహన' నావ పేరు) ఈ ఉదాహరణలలో అర్ధ భేదంగల హల్లులు జంటలు వెంట వెంటనే రావడం చేత ఛేకాను ప్రాస అవుతుంది.

## 4. అంత్యాను ప్రాసం :

**లక్షణం :** మొదటి పాదం చివరి భాగంలో ఏ అక్షరాలతో ముగుస్తుందో, రెండో పాదం కూడా అవే అక్షరాలతో ముగిస్తే అది అంత్యను ప్రాసం అవుతుంది.

1. చిన్నవాడు మానవుడు (మాణిక్య వీణ)
   చిరంజీవి మానవుడు
   చిరంతనుడు మానవుడు ఇది అంత్య ప్రాస.
2. కిలకిలలు మాని కలభాషలు నేర్చుకున్న రోజు (మాణిజ్య వీణ)
   అలతి మాటలతో పదాలల్లు కున్న రోజు
   కలమ ధ్యానం పండించు కున్న రోజు, ఇవి అంత్య ప్రాసలు
3. రాజ్యాలను ఏలినారు వేలవేల రాజులు
   చివరి కెవరు ఉంచినారు కులసతులకు గాజులు.
   ఇది అంత్య ప్రాస.

## 5. యమకం :

రెండు లేక అంత కంటే ఎక్కువ అక్షరాలు ఉన్న పదాలు, అర్థ భేదంతో మళ్ళీ మళ్ళీ ప్రయోగించబడితే అది యమకం అవుతుంది.

★ యమకం నందు అచ్చులు హల్లులు ఏవి కూడా మారకూడదు.

★ ఛేకాను ప్రాసం, వృత్త్యను ప్రాసంలో పదాల జంటలో హల్లులు మారకూడదు. అచ్చులు మారవచ్చును.

★ యమకం నందు మాత్రం సమానములైన అచ్చులు, హల్లులు గల వర్ణ సముదాయాలకు ఆవృత్తి నియమించబడింది. అంటే పదాలలో అచ్చులుగాని, హల్లులు గాని మారకూడదు.

ఉదా : 1. మానవా! నీ ప్రయత్నం మానవా!

**వివరణ :** పై వాక్యంలో మొదటి ప్రయోగించిన మానవా! అనే పదము 'మనిషి' అనే అర్థంలో ప్రయోగించ బడింది. రెండవసారి ప్రయోగించిన 'మానవా' అనే పదం 'విడిచి పెట్టావా' అనే అర్థంలో ప్రయోగించబడింది. కాబట్టి ఇలా ఒక పదం అర్థ భేదంతో మళ్ళీ ప్రయోగించటం వలన ఇది యమకం అవుతుంది.

2. లేమా! దనుజుల గెలవగలేమా

**వివరణ :** పై వాక్యంలో మొదట ప్రయోగించిన లేమా! అను పదానికి స్త్రీ అని అర్థం. రెండవసారి ప్రయోగించిన గెలువగ లేమా! గెలవటానికి మేమిక్కడ లేమా అని అర్థం. కాబట్టి ఇక్కడ ఒక పదం అర్థ భేదంతో ప్రయోగించటం వలన ఇది యమకం అవుతుంది.

3. ఆ తోరణం శత్రువులతోరణానికి కారణమైంది.

**వివరణ :** పై వాక్యంలో తోరణం అంటే ద్వారానికి కట్టే అలంకారం. 'రణం' అనే పదానికి యుద్ధం అని అర్థం కాబట్టి ఒకే పదం అర్థ భేదంతో ప్రయోగించబడింది కాబట్టి ఇది యమకం.

## 6. ముక్త పద గ్రస్తం :

**లక్షణం :** ఒక పద్య పాదంకానీ, వాక్యంగానీ ఏ పదంతో పూర్తవుతుందో అదే పదంతో తర్వాత పదం లేదా వాక్యంతో మొదలైతే దానిని ముక్త పద గ్రస్త అలంకారం అంటారు. ముక్త = విడువబడిన; పద = పదాన్ని, గ్రస్తం = తిరిగి గ్రహించుట. ముక్తపద గ్రస్తం అనగా విడిచిన పదాన్ని తిరిగి గ్రహించుట అని అర్థము.

1. సుదతీ నూతన మదనా!
   మదనాగతురంగ పూర్ణ మణిమయ సదనా!
   సదనా మయగజ రదనా
   రదనాగేంద్ర నిభకీర్తి రస నరసింహా !

పై పద్యంలో ఏ పదంతో అయితే పాదం ముగిసిందో అదే పదంతో పాదం ప్రారంభమైంది. కాబట్టి ఇది పాదాంత ముక్త పద గ్రస్త అలంకారం అంటారు.

2. మన వేటికి నూతనమా!
   తనమానిని ప్రేమ తనకు దక్కి తిననుమా
   ననుమానక దయ దనరం
   దనరంతులు మాని నరసధవు రమ్మనవే.

ఇందులో ఏ పదంతో అయితే పాదం ముగిసిందో, అదే పదంతో తర్వాతి పాదం ప్రారంభమైనది. కాబట్టి ఇది ముక్త పదగ్రస్తం అవుతుంది.

ఉదా : శబ్ద, అర్థాలంకారాలకు సంబంధించిన ఒక ఉదాహరణ ఇవ్వడం జరుగుతుంది. ఏ అలంకారమో గుర్తించి ఆ అలంకార లక్షణం రాయాలి.

**ఉదా :- మానవా ! నీ ప్రయత్నం మానవా !**

**జ) ఈ వాక్యము 'యమకాలంకారము' నకు సంబంధించినది.**

**లక్షణం :- రెండు లేక అంతకంటే ఎక్కువ అక్షరాల సమూహం అర్థభేదంతో మళ్ళీ మళ్ళీ ప్రయోగించబడితే అది 'యమకము' అవుతుంది.**

### అభ్యాసం - 1

1) మా పొలంలో బంగారం పండింది.
2) సంసార విషవృక్షమునకు రెండు ఫలముల మృత తుల్యములు
3) ఓ రాజా ! నీవే కీర్తిమంతుడవు. చంద్రుడే కాంతిమంతుడు
4) మిమ్ము మాధవుడు రక్షించుగాక
5) లేమా ! దనుజుల గెలవగ లేమా
6) మకరంద బిందు బృంద రసస్యందన సుందరమగు మాతృభాషయే
7) హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు. మహాత్ములకు సాధ్యంకానిది లేదు కదా !
8) అమరావతి కృష్ణమ్మ పరవళ్ళతో వెనిస్ నగరంలా విలసిల్లబోతుంది.
9) మించిమించి దిశలు ముంచి ముంచి
10) దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
11) రాజు కువలయానంద కరుడు
12) తండ్రి ! హరిజేరుమనియెడి తండ్రి తండ్రి
13) చిత్రగ్రీవం ఒంటిని బంతిలా ఉబ్బించేది.
14) శ్రీరాముడు ఆభరణాలను చూసి కన్నీటి సంద్రమయ్యాడు
15) చిత్తశుద్ధితో జేసెడి సేవ సేవ
16) మొక్కలు నిక్కిచూచేలా చక్కని నొక్కులతో చిక్కని పదాలు పాడుకొన్నాడు.

17) పడమటి కొండ కొన కొమ్మ మీద బంతిలా వెలుగుతున్నాడు సూర్యుడు

18) ఆ తోరణం శుత్రువులతో రణానికి కారణమైంది.

19) దు:ఖాగ్నికి తట్టుకోలేక దశరథుని గుండె చల్లబడింది

20) హరిభజియించు హస్తములు హస్తములు

21) వాడు తాటి చెట్టంతపొడవు ఉన్నాడు

22) గొప్పవారితో ఉన్న సామాన్యులనూ గౌరవిస్తారు. పూవులతో పాటు దారాన్ని గూడ సిగనెక్కిస్తారు.

23) ఇంద్రుని నందన వనంలాగా ఉంది అశోకవనం.

24) నీకరుణా కటాక్ష వీక్షణములకై నిరీక్షించుచున్నారము

25) నీవేల వచ్చెదవు

26) కమలాక్షు నర్చించు కరములు కరములు

27) ఆకాశం కడిగిన నీలిముత్యంలా నిర్మలంగా ఉంది

28) కంపిత ధరాధరాధిత్యకా ఝరీతరంగఘటలు

29) మేఘుడు అంబుధికి పోయి జలంబులు తెచ్చి ఇస్తాడు. లోక ఉపకర్తలకు ఇది సహజగుణము

30) కలమధాన్యం పండించుకున్నరోజు. కళలను పండించుకున్న రోజు

31) బెదురుచూపులతో చెవులు నిక్కించి చెంగుచెంగున కురాంగనలు దూకుచున్నవి.

32) హరి యెగసినట్లు దోఁచక గిరియెగసినయట్లుతో ఁచెకెళవులకెల్లన్

33) ఈ వెన్నెల పాలవెల్లియా అన్నట్లుంది

34) శ్రీమంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా ఉంది.

35) అభినుతేందు చంద్రికాంభోధి యఖిలంబు. నీట నిట్టలముగ నిట్టవొడిచె

36) శేష సాయికి మొక్కె శిరము శిరము

37) లతాలలనలు రాజుపై కుసుమాక్షతలు చల్లినారు.

38) ఆ ఏనుగు నడయాడు గొండయా అన్నట్లున్నది.

39) మానవ జీవనం సుకుమారం

40) గంగ అతివేగంగా ప్రవహిస్తున్నది

**శబ్ద, అలంకారాలో ఏదో ఒకటి ఇచ్చి నిర్వచనం మరియు ఉదాహరణ రాయాలి.**

**ఉదా :-వృత్త్యను ప్రాసాలంకారాన్ని సోదాహరణముగా వివరించుము.**

**లక్షణం :- ఒక వాక్యంలో / పద్యంలో ఒకే అక్షరం అనేక సార్లు ఆవృత్తికావడం.**

**'వృత్త్యను ప్రాసాలంకారం అంటారు**

**ఉదా :-విష్ణు రోచిష్ణు జిష్ణు సహిష్ణు కృష్ణు**

## అభ్యాసం - 2

1) రూపకాలంకారాన్ని సోదాహరణముగా వివరింపుము.

2) యమకాలంకారాన్ని సోదాహరణముగా వివరింపుము.

3) ఉత్ప్రేక్షాలంకారాన్ని సోదాహరణముగా వివరింపుము.

4) శ్లేషాలంకారాన్ని సోదాహరణముగా వివరింపుము.

5) ఛేకాను ప్రాసాలంకారాన్ని సోదాహరణముగా వివరింపుము.

6) ఉపమాలంకారాన్ని సోదాహరణముగా వివరింపుము.

7) అర్థాంతరన్యాసాలంకారాన్ని సోదాహరణముగా వివరింపుము.

8) లాటాను ప్రాసాలంకారాన్ని సోదాహరణముగా వివరింపుము.

9) స్వభావోక్తి అలంకారాన్ని సోదాహరణముగా వివరింపుము.

10) దృష్టాంతాలంకారాన్ని సోదాహరణముగా వివరింపుము.

### జవాబులు

1. అతిశయోక్తి 2. రూపక 3. దృష్టాంత 4. శ్లేష
5. యమకం 6. వృత్త్యనుప్రాసం 7. అర్థాంతరన్యాస
8. ఉపమాలంకారం 9. వృత్త్యనుప్రాసం 10. అతిశయోక్తి
11. శ్లేష 12. లాటానుప్రాసం 13. ఉపమా
14. రూపక 15. లాటానుప్రాసం 16. వృత్త్యనుప్రాస
17. ఉపమాలంకారం 18. యమకం 19. రూపక
20. లాటానుప్రాసం 21. అతిశయోక్తి
22. అర్థాంతరన్యాసాలంకారం 23. ఉపమా
24. వృత్త్యమప్రాస 25. శ్లేష 26. లాటానుప్రాస
27. ఉపమా 28. ఛేకానుప్రాసాలంకారం
29. అర్థాంతరన్యాస 30. అర్థాంతరన్యాస
31. స్వభావోక్తి 32. ఉత్ప్రేక్ష 33. ఉత్ప్రేక్ష
34. ఉపమాలంకారం 35. రూపక 36. లాటానుప్రాస
37. రూపక 38. ఉత్ప్రేక్ష 39. శ్లేష 40. యమకము

# ఛందస్సు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

పద్యలక్షణాలను తెలిపే శాస్త్రాన్ని ఛందశ్శాస్త్రం అంటారు. పద్యం ఎలా వ్రాయాలి? ఏయే లక్షణాలతో, ఏయే పద్యాలుంటాయి, ఆయా పద్యాలను వ్రాయటంలో పాటించాల్సిన నియమాలేమిటి? అనే దాన్ని వివరంగా వివరించేది 'ఛందశ్శాస్త్రం' అని చెప్పుకోవచ్చు.

'ఛది ఆహ్లాదనే' అనే ధాతువు నుండి 'ఛందస్' అనే పదం ఏర్పడింది. అంటే ఆహ్లాదాన్ని కలిగిస్తూ ఉండే ఒక లయ కలిగింది' అని అర్థం. మనస్సులో పుట్టే భావాలతో కూడిన అనేక వాక్యాలు ఒక విలక్షణమయిన నిర్మాణాన్ని పొందటం 'ఛందస్సు' అని చెప్పవచ్చు.

### ఛందస్సు వలన ఉపయోగాలు :

- ★ ఛందస్సు వలన పద్య రచన సులభ సాధ్యమవుతుంది.
- ★ పద్యము త్వరగా నోటికి వచ్చి, పద్యం ఎక్కువ కాలం గుర్తుంటుంది.
- ★ పద్యమైనా, పాట అయినా, గేయమైనా ఛందస్సుతో సంబంధం కలిగి ఉండి లయాత్మకంగా ఉంటుంది.
- ★ ఆయా ప్రక్రియల్లోని పద విన్యాసాన్ని ఛందస్సు వివరిస్తుంది. అది అక్షర గణ ఛందస్సు కావచ్చు, మాత్రాగణ ఛందస్సు కావచ్చు.

### గురు-లఘువుల స్వరూపం :

పద్యాలు ఎలా ఏర్పడుతున్నాయంటే కొన్ని అక్షరాలు కలిసి గణాలుగాను, కొన్ని గణాలు కలసి పాదంగాను, కొన్ని పాదాలు కలిసి పద్యంగాను, కొన్ని పద్యాలు కలిసి కావ్యంగాను ఏర్పడుతున్నాయి. గణాలకు ప్రాతి పదిక అంశాలు లఘువు, గురువు.

లఘువు :

"ఏకమాత్రా భవేత్ హ్రస్వ:" ఏకమాత్రా కాలంలో ఉచ్చరింపబడునది **లఘువు.**

'మాత్ర' అంటే అక్షరం పలకటానికి పట్టే కాలాన్ని 'మాత్ర' అంటారు. (రెప్పపాటు కాలం)

ఒక చిటికె వేయటానికి ఎంత సమయం అయితే పడుతుందో, అంతే సమయంలో ఏ అక్షరాన్ని మనం సామాన్యంగా పలుకగలమో ఆ అక్షరం 'లఘువు' అని పిలవబడుతుంది.

లఘువు అంటే → తేలికగా పలుకబడునది.
→ రెప్పపాటు కాలంలో లేదా చిటికవేసే కాలంలో పలుకబడునది.
→ ఒక క్షణంలో నాల్గవ వంతు భాగంలో పలుకబడునది.
→ దీని గుర్తు - I (నిలువుగీత)

**గురువు :**

'ద్విమాత్రో దీర్ఘ ఉచ్యతే: "ద్విమాత్రా కాలంలో ఉచ్చరింపబడునది" **గురువు.** అనగా రెండు చిటికెలు వేయటానికి ఎంత సమయం పడుతుందో, అంతే సమయంలో ఏ అక్షరాన్ని మనం పలుక గలమో ఆ అక్షరాన్ని 'గురువు' అంటారు.

'గురువు'కు గుర్తు - U (యు ఆకారం)

**లఘువుల లక్షణాలు :**

1. హ్రస్వమైన అచ్చులు లఘువులు. ఉదా॥ అ-ఇ-ఉ-ఋ-ఎ-ఒ
2. హ్రస్వ అచ్చులతో కూడిన హల్లులు లఘువులు. ఉదా॥ క,గి,గు,కె.....
3. వట్రుసుడి లేదా ఋత్వముతో కూడిన అక్షరాలు మరియు దానికి ముందున్న హ్రస్వ అక్షరాలు లఘువులే. ఉదా॥ ప్రకృతి-సుకృతి
4. అరసున్నాతో కూడిన అక్షరాలు లఘువులే. ఉదా॥ అఁక, ఇఁక,
5. సమాసం కాని చోట, ఒక పదం మొదట వచ్చు దీర్ఘాలు కాని, సంయుక్త, ద్విత్వఅక్షరాలు లఘువులు. ఉదా॥ వాడు ప్రశంస నీయుడు.

ఈ పదంలో 'ప్ర' అనేది సంయుక్త అక్షరం ఐనా ఇది సమాసంలో కాక పదాదిన ఉంది. అందువల్ల 'ప్ర'కు ముందున్న పదంలోని 'డు' గురువు కాదు లఘువే.

**గురువుల లక్షణాలు :**

1. దీర్ఘాచ్చులు అన్నీ గురువులు. ఉదా॥ ఆ-ఈ-ఊ-ౠ-ఏ-ఐ-ఓ-ఔ
2. దీర్ఘాచ్చులతో కూడిన హల్లులు గురువులు. ఉదా॥ కా-గీ-గూ....
3. దీర్ఘాలు అయిన ద్విత్వాక్షరాలు గురువులు. ఉదా॥ అక్కా; అప్పా; అయ్యా.....
4. ద్విత్వ అక్షరాలు, సంయుక్త అక్షరాలకు ముందున్న అక్షరాలు గురువులు

| | UI | UII | UI | | UII | UII | |
|---|---|---|---|---|---|---|---|
| ఉదా॥ | అక్క, | పగ్గము, | మత్తు | (ద్విత్వ అక్షరాలు) | పద్మము | చక్రము | - (సంయుక్త అక్షరాలు) |

5. నిండు సున్నాతో, విసర్గతో కూడిన అక్షరాలు గురువులు

| | U I | U I | | | U I I | U U I I I | |
|---|---|---|---|---|---|---|---|
| ఉదా॥ | పంట, | వంట | (నిండు సున్నాకు) | ఉదా॥ | దు:ఖము | అంత:పురము | (విసర్గకు) |

6. పొల్లుహల్లుతో కూడిన అక్షరాలు గురువులు

| | U | U |
|---|---|---|
| ఉదా॥ | నిన్, | ఆవళుల్ |

7. ఐ-ఔలతో కూడిన అక్షరాలు గురువులు

| | U I | U I I I |
|---|---|---|
| ఉదా॥ | రైతు; | ఔషధము |

**గమనిక :** పాదంలోని అక్షరాలను లెక్కించేటపుడు అరసున్నాగాని, నిండుసున్నా గాని, పొల్లు హల్లు అక్షరాలు (న్,ల్,క్,ర్) గాని లెక్కించకూడదు.

గణాలు :

| | | |
|---|---|---|
| మ | UUU | - మూడు గురువులు |
| న | III | - మూడు లఘువులు |
| భ | UII | - ఆది గురువు |
| జ | IUI | - మధ్య గురువు |
| స | IIU | - అంత్య గురువు |
| య | IUU | - ఆది లఘువు |
| ర | UIU | - మధ్య లఘువు |
| త | UUI | - అంత్య లఘువు |
| వ | IU | - ఒక లఘువు, ఒక గురువు |
| గ | U | - గురువు |
| హ | UI | - ఒక గురువు, ఒక లఘువు |

దీనిని "మన భజస యరత వగ" అని సూత్రంగా గుర్తు పెట్టుకోవాలి. వృత్త పద్యాలకు ఈ సూత్రాన్ని గుర్తు పెట్టుకుంటే సరిపోతుంది.

**గణాలు :** సూర్యగణాలు : న - III హ & గల - UI

ఇంద్రగణాలు :

| | |
|---|---|
| నల | - IIII |
| నగ | - IIIU |
| సల | - IIUI |
| భ | - UII |
| ర | - UIU |
| త | - UUI |

**పద్య లక్షణాలు - గణవిభజన :**

**1. ఉత్పలమాల :**

1. పద్యము నందు నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదంలో 20 అక్షరాలుండి మొదట అక్షరం గురువై ఉంటుంది.
2. ప్రతి పాదము నందు భ-ర-న-భ-భ-ర-వ అనే గణాలుంటాయి.
3. 10వ అక్షరం యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం కలదు.

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| UII | UIU | III | UII | UII | UIU | IU |

ఉదా : చిక్కని పాలపై మిసిమి జెందిన మీగడ పంచదా రతో

**2. చంపక మాల :**

1. పద్యం నందు నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదంలో 21 అక్షరాలుంటాయి.
2. ప్రతి పాదం నందు న-జ-భ-జ-జ-జ-ర అనే గణాలుంటాయి.
3. 11వ అక్షరం యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉంటుంది.

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| III | IUI | UII | IUI | IUI | IUI | UIU |

ఉదా : ఉరుగు ణవంతు డొడ్లుత న కొండ పకార ముసేయునప్పుడుం

ఇందు పాదంలో 21-అక్షరాలున్నాయి. 11వ అక్షరం యతి చెల్లినది. కాబట్టి ఇది చంపకమాల.

**3. శార్దూలం:**

1. పద్యంలో నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదంలో 19 అక్షరాలుంటాయి.
2. ప్రతి పాదంలో మ-స-జ-స-త-త-గ అనే గణాలుంటాయి.
3. 13వ అక్షరం యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉంటుంది.

| మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|
| UUU | IIU | IUI | IIU | UUI | UUI | U |

ఉదా : మా సర్దా రుడు తొం దరన్ బ డి యస న్మార్గంబు నన్ బోయె నీ

ఇందు 19- అక్షరాలున్నాయి. 13వ అక్షరం యతి చెల్లినది. కాబట్టి ఇది శార్దూలము.

**4. మత్తేభము :**

1. పద్యంలో నాలుగు పాదాలుంటాయి. ప్రతి పాదములో 20 అక్షరాలుండి మొదటి అక్షరం లఘువు అయి ఉంటుంది.
2. ప్రతి పాదములో స-భ-ర-న-మ-య-వ అనే గణాలుంటాయి.
3. 14వ అక్షరము యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమము కలదు.

| స | భ | ర | న | మ | య | వ |
|---|---|---|---|---|---|---|
| IIU | UII | UIU | III | UUU | IUU | IU |

ఉదా : అనల జ్యోతుల నీ పతి వ్రతల బాపా చా రులై డా యుభూ

ఇందు 20- అక్షరాలుండి మొదటి అక్షరం లఘువు అయి ఉన్నది. 14వ అక్షరం యతి చెల్లినది. కాబట్టి ఇది మత్తేభము.

**5. కందం :**

1. పద్యంలో నాలుగు పాదాలుంటాయి.
2. 1-3 పాదాలలో మూడు గణాలు, 2,4 పాదాలలో 5.
3. ఈ పద్యంలో నల, గగ, భ-జ-స అనే గణాలు మాత్రమే ఉంటాయి. అయితే ఇవి ఒకే వరుసలో ఉండనక్కరలేదు. అన్నింటినీ ఉపయోగించాల్సిన అవసరంలేదు.
4. 2, 4 పాదాలలో మూడవ గణం 'నలం' గాని, 'జ'గణం కాని తప్పక ఉండవలెను.
5. 2, 4 పాదాలలో చివరి అక్షరం గురువుగా ఉండవలెను.
6. 2, 4 పాదాలలోని మొదటి గణం మొదటి అక్షరానికి, నాల్గవ గణం మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
7. బేసి గణం (1,3,5,7) 'జ' గణము కాకూడదు.

గణాలు : IIII UU UII IUI IIU

నల గగ భ జ స

స జ భ

I I U I U I U I I

వఅద్దై న చేను దున్నకు 1వ పాదం

స స నల స స

I I U I I U I I I I I I U I I U

ఉదా : కరవై ననుబం ధుజనుల కడకే ఁగకుమీ

**గమనిక :**

★ జాతి, ఉపజాతి పద్యాలలో గణ విభజన చేసేటప్పుడు, గురు, లఘువుల నియమాలు తప్పని సరిగా గుర్తుపెట్టుకోవాలి.
★ 'కంద' పద్య పాదాలను గణాలతో గుర్తించేటపుడు నల-గగ-భ-జ-స అనే గణాలను ప్రక్కన రాసి పెట్టుకోవాలి.
★ ముందు, గురు, లఘువులను గుర్తుపెట్టి, తరువాత గణ విభజన చేయాలి.
★ గణ విభజన చేయాలంటే పద్య నియమాలు తెలిసి ఉండాలి.

**6. తేటగీతి : (ఉపజాతి పద్యం)**

1. పద్యంలో నాలుగు పాదాలుంటాయి.
2. ప్రతి పాదములో ఒక సూర్యగణం, రెండు ఇంద్రగణాలు, తిరిగి రెండు సూర్య గణాలు వరుసగా వస్తాయి.
3. ప్రతి పాదంలో మొదటి గణం మొదటి అక్షరానికి, నాల్గవ గణం మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
4. ప్రాసయతి చెల్లుతుంది.
5. ప్రాసనియమం ఉండదు.

గణ విభజన : సూర్య ఇంద్ర ఇంద్ర సూర్య సూర్య

హ ర సల హ హ

UI U I U I I U I U I UI

అట్టి యెందతో భరతాంబ యాదు బిడ్డ

ఈ పద్య పాదం 'తేటగీతి' పద్య నియమాలకు సరిపోలినది. కాబట్టి ఇది తేటగీతి.

**గమనిక :**

★ ముందు, పాదాలలో గురు, లఘువులను గుర్తుపెట్టి తదుపరి గణ విభజన చేయాలి.

**7. ఆటవెలది : (ఉపజాతి పద్యం)**

1. పద్యంలో నాలుగు పాదాలుంటాయి.
2. ఒకటి-మూడు పాదాలలో, ప్రతి పాదానికి మొదట 3-సూర్య గణాలు, 2-ఇంద్ర గణాలు వరుసగా వస్తాయి.
3. రెండు - నాలుగు పాదాలలో ప్రతి పాదానికి 5 - సూర్య గణాలు ఉంటాయి.
4. ప్రతి పాదంలో 1-4 గణాల ప్రథమాక్షరాలకు యతి చెల్లుతుంది.
5. ప్రాస నియమం లేదు. ప్రాసయతి వేయవచ్చును.

సూర్య సూర్య సూర్య ఇంద్ర ఇంద్ర

న న న త త

III III III U U I U U I

బొదలి పొదలి చదల బొంగారి పొంగారి

హ హ న హ హ (5 సూర్య గణాలు)

U I U I I I I U I U I

మించి మించి దిశలు ముంచి ముంచి

★ పై పద్యంలో మొదటి పాదంలో 3 సూర్య గణాలు, 2 ఇంద్ర గణాలు వరుసగా వస్తాయి.

★ రెండవ పాదంలో 5 సూర్య గణాలు వచ్చాయి. కాబట్టి ఇది ఆటవెలది పద్యం.

**8. సీసం : (ఉపజాతి పద్యం)**

1. సీస పద్యంలో నాల్గు పెద్ద పాదాలు ఉంటాయి. ఈ పెద్ద పాదం రెండు భాగాలుగా ఉంటుంది.
2. ప్రతి భాగంలోనూ నాలుగేసి గణాల చొప్పున, ఒక్కొక్క పెద్ద పాదంలో 8 గణాలు ఉంటాయి.
3. ప్రతి పెద్ద పాదంలోని 8 గణాల్లో మొదట '6' ఇంద్రగణాలు, చివరి రెండు సూర్య గణాలు ఉంటాయి.
4. సీస పద్య పాదంలోని రెండు భాగాల్లోనూ, ప్రతి భాగంలోని మూడవగణం మొదటి అక్షరంతో యతిమైత్రి ఉండాలి. అంటే ప్రతి పాదంలోను రెండు యతులుంటాయి.
5. యతిలేని చోట ప్రాసయతి వేయవచ్చు.
6. సీస పద్యంలో నాల్గు పెద్ద పాదాల తరువాత, ఒక తేటగీతి గాని, ఆట వెలది గాని చెప్పాలి. దీనిని 'ఎత్తుగీతి' అంటారు.

**గణ విభజన :**

1వ భాగం నల సల త భ

I I I I I I U I U U I U I I

కరగెడు నవచంద్ర కాంతోప లంబుల

ఇంద్ర ఇంద్ర ఇంద్ర ఇంద్ర

2వ భాగం నగ నల న న

I I I U I I I I I I I I I I

తఱచు సో నలగడు దలము కొనుచు

ఇంద్ర ఇంద్ర న న

★ ఇందు మొదటి భాగంలో 4 గణాలు, రెండవ భాగంలో నాలుగు గణాలు ఉన్నాయి.

★ పద్యపాదం మొత్తంలో '6' ఇంద్ర గణాలు, 2 సూర్య గణాలు మొత్తం '8' గణాలున్నాయి.

★ పై పద్యపాదంలోని మొదటి భాగంలో 'క, కా'లకు, రెండవ భాగంలో 'త,ద'లకు యతి చెల్లింది. అనగా రెండు యతులున్నాయి. కాబట్టి సీస పద్యం.

## అభ్యాసం : 1

1) వేద పురాణ శాస్త్ర పదవీ నదదీ యసియైన పెద్దము
2) ఉరుగుణవంతు డొడ్లు తన కొండపకారము సేయునప్పుడుం
3) తన చూపంబుధి మీద ఁజాచి శ్రవణ ద్వంద్వంబు రిక్కించి వం
4) వెన్నెల వెల్లి పాల్కడలి వ్రేక దనంబున ఁబెర్చి దిక్కులున్
5) మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయెనీ
6) నీరము తప్తలోహమున నిల్చియనామకమై నశించునా
7) స్థిరతరధర్మవర్తన ఁబ్రసిద్ధికి నెక్కినవాని నొక్కము
8) అనవుడు నల్ల నవ్వి కమలానన యిట్లను లెస్సగాకయో
9) సురుచిర తారకాకుసుమశోభి నభోంగణ భూమి ఁ గాలమ
10) అనల జ్యోతుల నీ పతివ్రతల ఁబాపా చారులైడాయు భూ
11) చిక్కని పాలపై మిసిమిఁ జెందిన మీఁగడ పంచదారతో
12) ఆ కంఠంబుగ నిప్పు మాధుకర భిక్షాన్నంబు భక్షింపఁగా
13) పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండి పుడిచ్చినంతలో ఁ
14) జాతుల్సెప్పుట సేవ చేయుట మృషల్ సంధించుట న్యాయప
15) కరిరాజున్ బిసతంతు సంతతులచే ఁగట్టన్ విజృంభించువా
16) అనుచున్ జేవుఱు మీఱు కన్నుఁ గవతో నా స్పందితోష్ఠంబుతో
17) దెసలను కొమ్మలొయ్యనతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం
18) ఘన వన జాత లోచనము గ్రక్కున మీలన మొందఁజేసెఁబ
19) వడిగొని తేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పఁబు
20) తన దేహోత్మలనెత్తెఱుంగున సదాతానట్లు ప్రేమించి, త
21) తనదేశంబు స్వభాషనైజమతమున్ అస్మత్సదా చారముల్.
22) శ్రీ తానెన్ని యుగంబులుండఁగలదో శ్రీ కాళ హస్తీశ్వరా !
23) శాకాహారులు ఁగందభోజులు శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్
24) వెన్నుని భంగి ఁజూడ్కులకు వేడ్కయొనర్చెఁ గలంక మత్తతిన్
25) జననీ ! హైందవ భూమి నీపగిది దుశ్చారిత్రముల్ సాగునే ?

# అర్థాలు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

1. వికసించిన పుష్పాల వద్దకు భృంగాలు వచ్చివాలతాయి. (గీతగీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.)

   అ) పక్షులు ఆ) తుమ్మెదలు ఇ) కాకులు ఈ) మృగములు జవాబు : తుమ్మెదలు

2. వానలు మిక్కుటమై రైతులు నష్టపోయారు. (గీతగీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.)

   అ) తక్కువై ఆ) సమానమై ఇ) ఎక్కువై ఈ) కనుమరుగై జవాబు : ఎక్కువై

3. మాధురి పాఠాన్ని చక్కగా ఆకళింపు చేసుకుంది. (గీతగీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.)

   అ) రాయడం ఆ) వినడం ఇ) అవగాహన ఈ) కోరిక జవాబు : అవగాహన (అర్థం)

4. విద్యార్థులు మృషలు పలుకకూడదు. (గీతగీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.)

   అ) అధికం ఆ) అబద్ధాలు ఇ) సత్యాలు. ఈ) ఆలోచన జవాబు : అబద్ధాలు

5. శరీరములో మూర్ధమును ఉత్తమాంగం అంటాము. (గీతగీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.)

   అ) హస్తం ఆ) కన్ను ఇ) శిరస్సు ఈ) హృదయం జవాబు : శిరస్సు

6. యౌవనం ఝరీ వేగతుల్యము. (గీతగీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.) జవాబు : ప్రవాహం

7. పండుగ రోజు స్త్రీలందరు ఎర్రని సూడిగాలు వేసుకొన్నారు. గీతగీసిన పదానికి అర్థాన్ని రాయండి. జవాబు : గాజులు

8. మనకున్న దానిలో కొంత వితరణ చేయాలి. (గీతగీసిన పదానికి అర్థాన్ని రాయండి.) జవాబు : దానం

9. కోపంలో మా నాన్న గారి భ్రుకుటి చూస్తే భయం వేస్తుంది. (గీత గీసిన పదానికి అర్థాన్ని రాయండి.)

   అ) కన్ను ఆ) బొమముడి ఇ) కరము జవాబు : బొమముడి

10. మా ఇంటి సమీపంలో ఉన్న వివరములోకి సర్పము వెళ్ళింది. (గీత గీసిన పదానికి అర్థాన్ని రాయండి.)

    అ) కొండ ఆ) నది ఇ) రంధ్రము జవాబు : రంధ్రము

**దిగువ ఇచ్చిన ప్రతి పదానికి అర్థాన్ని తెలుసుకొని, ప్రశ్న ఏ విధంగా అడిగిన జవాబు రాయండి.**

### 1. మాతృభావన

రాణివాసం = అంత:పురం;
ఉన్మాదం = పిచ్చితనం, వెర్రితనం
సూత్రాలు = దారాలు; జంధ్యం
ఔద్ధత్యం = గర్వం, పొగరుబోతుతనం
ఓష్ఠం = పెదవి
భ్రుకుటి = కనుబొమ్మలు
కొల్వు = రాజసభ; అంత:పురం
ఈసు = కోపం
చరణాలు = పాదాలు
అంబుదం = మేఘం
ఛాయ = నీడ
సౌదామిని = మెరుపుతీగ
పురంధ్రి = కుటుంబ స్త్రీ
అంగన = స్త్రీ
సుంత = కొంచెం
డాయు = సమీపించు
తాల్మి = ఓర్పు, క్షమ
కొండాడి = పొగిడి, స్తుతించు
చమూధవులు = సేనాధిపతులు
జేవురు = ఎరుపురంగు; కోపం
పుయిలోడు = భయపడు, జంకు

### 2. అమరావతి

వైభవం = గొప్పతనం, వేడుక
కానుక = బహుమానం
శతాబ్ది = 100 సం॥ల కాలం
విరాజిల్లు = ప్రకాశించు
కీర్తి = ఖ్యాతి, ప్రసిద్ధి
దిశ = దిక్కు
ప్రాభవం = గొప్పదనం, కీర్తి
ఆర్జన = సంపాదన
ఆలవాలం = స్థానము
కాణాచి = నెలవు, నిలయం (చిరకాల వాసస్థానం)
వితరణ = దానం
ఉజ్వలం = వెలుగు

# పర్యాయపదాలు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

1. తూర్పున రవి బింబం ఉదయించింది. ( గీత గీసిన పదానికి పర్యాయ పదాలను రాయండి.)జవాబు : రవి, దినకరుడు.
2. సైనిక శ్రేణి క్రమశిక్షణకు మారుపేరు. (గీత గీసిన పదానికి పర్యాయ పదాలను రాయండి.) జవాబు : వరుస, పంక్తి
3. చంద్రుడు చంద్రికలను కురిపిస్తున్నాడు. కౌముది వెలుగుల్లో పిల్లలు కేరింతలతో ఆడుతూ పాడుతున్నారు.
   (పై రెండు వాక్యాలలో పర్యాయపదాలను గుర్తించి వేరుగా రాయండి.) జవాబు : కౌముది, చంద్రికలు
4. తారాజువ్వలు మిన్నును ముట్టేలా కనబడుచున్నాయి. ( గీత గీసిన పదానికి పర్యాయపదాలను రాయండి.)
   జవాబు : గగనం, ఆకాశం
5. ఆకాశమున పక్షులు స్వేచ్ఛగా విహరిస్తాయి. నేడు సెల్ టవర్ల వాడకం బాగా పెరిగి ఖగముల జాతి అంతరించిపోతున్నది. (పై రెండు వాక్యాలలో పర్యాయపదాలను గుర్తించి వేరుగా రాయండి.) జవాబు : పక్షులు, ఖగములు
6. దేహం వ్యాయమంతో దృఢంగా తయారౌతుంది. (గీతగీసిన పదానికి పర్యాయపదాలను గుర్తించి విడిగా రాయండి)
   అ) శరీరం, తనువు ఆ) తనువు, తరువు ఇ) శరీరం, శరం ఈ) తనువు, మనువు జవాబు : శరీరం,తనువు
7. ఎలుక బిలంలోకి దూరింది. ( గీత గీసిన పదానికి పర్యాయపదాలను గుర్తించి విడిగా రాయండి.)
   అ) కలుగు, వెలుగు ఆ) వివరం, కలుగు ఇ) తరువు, చెట్టు ఈ) వివరం, కలుగు జవాబు : వివరం, కలుగు (ఆ)
8. నూతన వసనములు అంటే అందరికి ఇష్టం. (గీత గీసిన పదానికి పర్యాయ పదాలను గుర్తించి రాయండి.)
   అ) వాంఛ, తృష్ణ ఆ) వాసన, పరిమళం ఇ) పటము, వస్త్రం ఈ) తిండి, ఆహారం జవాబు : పటము, వస్త్రము (ఇ)
9. ఎన్నో అనుభవాలు తలపుకు తెచ్చుకొని, దేవుని జ్ఞప్తికి తెచ్చుకుంటూ మందడుగు వేశాను. (గీత గీసిన పదములకు సరియైన పర్యాయ పదాలను గుర్తించి వేరుగా రాయండి.)
   అ) వరుస, వనము ఆ) ఎల్ల, హద్దు ఇ) ఆలోచన, స్మరణ ఈ) కృప, కరుణ జవాబు : ఆలోచన, స్మరణ
10. అడవిలో తరువులను చూసి, ఆ భూరుహాలు ఎంత పెద్దవో అని ఆశ్చర్యపోయాను. (గీత గీసిన పదములకు సరియైన పర్యాయపదములను గుర్తించి వేరుగా రాయండి.)
    అ) గిరులు, పర్వతాలు ఆ) చెట్లు, వృక్షాలు ఇ) గేహం, నికేతం ఈ) కుసుమం, పుష్పం జవాబు : చెట్లు, వృక్షాలు (ఆ)

**క్రింది పర్యాయ పదాలను చదివి, ప్రశ్న ఏ విధంగా అడిగినా జవాబు రాయండి.**

### 1. మాతృభావన

1. ఆజ్ఞ : ఆదేశం, ఆన, ఉత్తరువు, నిర్దేశము
2. లోచనం : అక్షి, చక్షువు, నేత్రం, నయనం
3. అనలం : అగ్ని, నిప్పు, వహ్ని, జ్వలనం
4. స్త్రీ : మగువ, కొమ్మ, ఇంతి, పడతి
5. కాంత : స్త్రీ, వనిత, యువతి, ఉవిద
6. దేవతలు : సురలు, అనిమిషులు, అమరులు
7. భూమి : వసుధ, ధరణి, ధరిత్రి, ఉర్వి
8. రాజు : నరపతి, భూపతి, అవనీపతి, నరపాలుడు
9. సౌదామిని : మెరుపు తీగ, విద్యుల్లత, మేఘదీపం
10. తల్లి : మాత, జనని, అమ్మ, జనయిత్రి
11. సూర్యుడు : రవి, దివాకరుడు, భాస్కరుడు, ప్రభాకరుడు
12. విత్తం : సంపద, ఐశ్వర్యం, ధనం, సొమ్ము
13. ఓష్ఠం : పెదవి, అధరం, మోవి.
14. చరణము : పాదం, అడుగు, కాలు
15. అంబుదం : మేఘం, జలదం, పయోధరం, మబ్బు
16. అంబుధి : ఉదధి, పారావారం, కడలి, సముద్రం
17. హరి :విష్ణువు, నారాయణుడు, పద్మనాభుడు, అచ్యుతుడు
18. బ్రహ్మ : పద్మనాభుడు, చతుర్ముఖుడు, నలుడు, అజుడు
19. ముఖం : మొగము, ఆననం, వదనం

### 2. అమరావతి

1. కీర్తి : యశస్సు, ఖ్యాతి, యశం, పేరు
2. కానుక : బహుమతి, కానుక, నజరానా
3. గ్రంథం : పుస్తకం, కావ్యం, పొత్తం
4. పురం : నగరం, పట్టణం, పురి, ప్రోలు
5. సందేహం : సంశయం, సందియం శంక, అనుమానం.
6. శరీరం : దేహం, తనువు, మేను, కాయం
7. లోకం : ప్రపంచం, విశ్వం, జగతి, మర్త్యం
8. క్రోధం : కోపం, ఉద్రేకం, ఆగ్రహం, ఆవేశం
9. గిరి : కొండ, అద్రి, పర్వతం, నగం
10. ఆకాశం: నింగి, గగనం, అంబరం, నభం, అంతరిక్షం.
11. సంపద : సిరి, ఐశ్వర్యం, ధనం, సొమ్ము
12. యవనిక : తెర, పరదా, జవనిక
13. గురువు : ఉపాధ్యాయుడు, ఆచార్యుడు, బోధకుడు,

# నానార్థాలు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

1. హరి నామం పాపాలను తొలగిస్తుంది. (గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.)
   జవాబు : కోతి, ఇంద్రుడు, విష్ణువు
2. గురువు దీవెనలే విద్యార్థులకు శ్రీరామరక్ష. (గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.)
   జవాబు : ఉపాధ్యాయుడు, తండ్రి బృహస్పతి
3. ఆయన లలిత కళలలో నైపుణ్యం పొందిన పండితుడు. (గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.)
   జవాబు : చదువు, శిల్పం, చంద్రునిలో పదహారోవంతు
4. అర్థి చేయిచాచినప్పుడు లేదనకుండా ఇచ్చేవాడు నిజమైన దాత. (గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.)
   జవాబు : వేడేవాడు, సేవకుడు, ధనవంతుడు.
5. మంచి గుణాలను చిన్నతనం నుంచే అలవరచుకోవాలి. (గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.)
   జవాబు : స్వభావం, వింటనారి.
6. కుండలి శివలింగమును చుట్టుకొన్నది. (గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.)
   జవాబు : పాము, నెమలి, వరుణుడు
7. నేను వాయుదళంలో చేరుతున్నాను. (గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.)
   జవాబు : గుంపు, సేన, పత్రం
8. దేశ భాషలందు తెలుగు లెస్స. (గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.)
   జవాబు : శ్రేష్ఠం, యుక్తం
9. ఇంద్రియాలలో ప్రధానమైనది కన్ను      జవాబు : నేత్రము, బండిచక్రము
10. ప్రతి వారికి మంచి మిత్రుడు అవసరం      జవాబు : సూర్యుడు, స్నేహితుడు

### 1. మాతృభావన

1. వాసం : ఇల్లు, వస్త్రం, కాపురం, పరిమళం
2. సూత్రం : దారం, వ్యాకరణం సూత్రం, జందెము.
3. చరణం : పాదం, పద్యపాదం, వేదం, భాగం
4. హరి : విష్ణువు, కోతి, యముడు, సింహం, ఇంద్రుడు
5. రత్నం : మణి, శ్రేష్ఠం, వజ్రము, నీరు, సూదంటురాయి
6. ఛాయ : నీడ, సూర్యుని భార్య, పోలిక, పార్వతి
7. సంతానం : సంతతి, ఒక కల్పవృక్షం పేరు, కులం
8. పుణ్యం : ధర్మం, నీరు, పవిత్రత
9. గృహం : ఇల్లు, భార్య, పేరు
10. ఈశుడు : శివుడు, భర్త, ప్రభువు
11. పతి : భర్త, ప్రభువు, యజమానుడు
12. పాశం : త్రాడు, ఆయుధము, గుంపు
13. బలం : సత్తువ, సేన, శరీరం

### 2. అమరావతి

1. అర్థము : ధనం, సగభాగం, శబ్దార్థం, కారణం
2. రాజు : ప్రభువు, చంద్రుడు, ఇంద్రుడు, క్షత్రియుడు
3. శ్రీ : సంపద, సాలెపురుగు, లక్ష్మి, విషం
4. దిక్కు : దిశ, వైపు, దారి, రక్షకుడు
5. పదం : పద్యపాదం, అడుగుజాడ, శబ్దం
6. కులం : వంశం, జాతి, దేశం, ఇల్లు, శరీరం
7. గురువు : ఉపాధ్యాయుడు, బృహస్పతి, తండ్రి, తాత
8. ఇంద్రుడు : దేవేంద్రుడు, శ్రేష్ఠుడు, ప్రభువు, ఈశ్వరుడు
9. ఈశ్వరుడు : ప్రభువు, శివుడు, పరమాత్మ, భర్త

### 3. జానపదుని జాబు

1. వర్షం : వాన, మబ్బు, సంవత్సరం, దేశం
2. పక్షం : రెక్కలు, 15 రోజులు, ప్రక్క, శరీరం
3. కాలం : సమయం, నలుపు, మరణం

### 4. వెన్నెల

1. వెల్లి : ప్రవాహం, పాలవెల్లి, పరంపర
2. కుండలి : పాము, నెమలి, వరుణుడు
3. నిట్టవొడుచు : ఉప్పొంగు, విజృంభించు, రోమాంచితమగు
4. కరం : చేయి, కిరణం, తొండం
5. వనం : తోట, అడవి, జలం
6. దిక్కు : దిశ, వైపు, శరణం
7. తల్పం : పరుపు, ఒక పడవ, అన్నం
8. ఇంద్రుడు : దేవేంద్రుడు, ప్రభువు, ఈశ్వరుడు, ఒక ఆదిత్యుడు

# వ్యుత్పత్త్యర్థాలు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

1. ఆ <u>పురంధ్రికి</u> చేతులెత్తి నమస్కరించాలి. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)
   జవాబు : గృహాన్ని ధరించేది.
2. తుఫాను వల్ల <u>సముద్రం</u> అల్లకల్లోలంగా ఉంది. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)
   జవాబు : చంద్రోదయం వలన మిక్కిలి వృద్ధిపొందేది.
3. రావణుడు <u>సన్యాసి</u> వేషంలో వచ్చారు. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)
   జవాబు : సర్వం న్యాసం చేసినవాడు.
4. కాలుష్యం వలన <u>పక్షి</u> ఇబ్బందులు పడుతుంది. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)
   జవాబు : పక్షములు కలది.
5. అందరి హృదయంలో <u>ఈశ్వరుడు</u> ఉన్నాడు. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)
   జవాబు : స్వభావం చేతనే ఐశ్వర్యం కలవాడు.
6. <u>పారావారము</u>లో కెరటాలు అనంతంగా ఉన్నాయి. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)
   జవాబు : అపారమైన తీరము గలది.
7. <u>పుత్రుడు</u> తమను ఉద్ధరిస్తాడని తల్లిదండ్రులు భావిస్తారు. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)
   జవాబు : పున్నామనరకం నుండి రక్షించువాడు
8. <u>భాస్కరుడు</u> తూర్పున ఉదయిస్తాడు (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)
   జవాబు : కాంతిని కలుగజేయువాడు
9. <u>శివుడు</u> తన కంఠములో గరళమును దాచెను (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)
   జవాబు : సాధువుల హృదయాన శయనించి ఉండువాడు.
10. సూర్యుని కిరణములకు సరోవరములోని <u>వనజాతములు</u> విచ్చుకున్నవి. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)
   జవాబు : నీటినుండి పుట్టినది.

**గమనిక : కింది వ్యుత్పత్త్యర్థములను చదివి ప్రశ్న ఏ విధంగా అడిగిన జవాబు రాయవలెను.**

### 1. మాతృభావన

1. శివుడు : సాధువుల హృదయాన శయనించి ఉండువాడు (ఈశ్వరుడు)
2. పురంధ్రి : గృహాన్ని ధరించునది (ఇల్లాలు)
3. అంగన : మంచి అవయవాలు కలది (స్త్రీ)
4. పతివ్రత : పతిని సేవించుటయే వ్రతంగా కలది (సాధ్వి)
5. ఈశ్వరుడు : స్వభావం చేతనే ఐశ్వర్యం కలవాడు (శివుడు)
6. బ్రహ్మ : ప్రజలను వర్ధిల్ల చేయువాడు (విధాత)
7. అంబుదం : నీటిని ఇచ్చునది (మేఘం)
8. సూర్యుడు : సదా సంచరించేవాడు (సూరీడు)

### 2. అమరావతి

1. రాజు : ప్రజలను రంజింప చేయువాడు (ప్రభువు)
2. తథాగతుడు : మోక్షం పొందినవాడు (బుద్ధుడు)
3. హర్మ్యము : మనోహరంగా ఉండేది (మేడ)
4. విద్యార్థులు : విద్యలను కోరి వచ్చేవారు (శిష్యులు)
5. చైత్యము : పాషాణాదులచే కట్టబడేది (బౌద్ధస్తూపం)
6. ఆరామం : క్రీడించుటకు నిలయమైనది. (ఉపవనం)

### 3. జానపదుని జాబు

1. చైత్రము : చిత్తా నక్షత్రముతో కూడిన పున్నమి దీనియందు కలదు. (చైత్రమాసము)
2. సంక్రాంతి : సూర్యుడు మకర రాశిలో ప్రవేశించుట (మకర సంక్రాంతి)
3. సంవత్సరము : ఋతువులు దీనియందు వసించును (ఏడాది)
4. మిత్రుడు : అన్ని ప్రాణుల యందు స్నేహంతో కూడిన వాడు (స్నేహితుడు)

### 4. వెన్నెల

1. భూరుహం : భూమి యందు పుట్టినది (చెట్టు)
2. సుధాకరుడు : అమృతమయాలైన కిరణాలు కలవాడు (చంద్రుడు)
3. అమృతం : మరణం పొందింపనిది (సుధ)
4. వనజాతం : నీటి యందు పుట్టినది (పద్మం)
5. రజనీశ్వరుడు : రాత్రులకు ప్రభువు (చంద్రుడు)
6. అంభోధి : నీటిని ధరించునది (సముద్రం)
7. రజనీకరుడు : రాత్రిని కలిగించువాడు (చంద్రుడు)
8. పన్నగం : పాదాలచే పోవనిది (పాము)

# ప్రకృతి - వికృతులు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

1. బందుగులను గౌరవించాలి. (గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి) జవాబు : బంధువు
2. కోట గోడలపై చిత్రాలు గీశారు. (గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి) జవాబు : కుడ్యం
3. అన్నమయ్య వెంకటేశ్వర సామి గురించి సంకీర్తనలు రాశాడు. (గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి) జవాబు : స్వామి
4. ముత్తెముల మాలతో పెళ్ళి కూతురు వేదిక మీద కూర్చొన్నది.
   (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి విడిగా రాయండి) జవాబు : మౌక్తికము (ఇ)
   అ) శుక్తి ఆ) ముచ్చెము ఇ) మౌక్తికము ఈ) మత్స్యము
5. ప్రతి మనిషికి గొనము ప్రధానము. (గీతగీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి విడిగా రాయండి) జవాబు : గుణము (ఆ)
   అ) గానము ఆ) గుణము ఇ) స్వభావం ఈ) ప్రాణము
6. శ్రీరాముడు హనుమంతునికి ఉంగరం బహుమతిగా ఇచ్చాడు.
   (గీతగీసిన పదానికి వికృతి పదాన్ని రాయండి) జవాబు : అంగుళీయకం
7. పుడమిపై ఎన్నో జీవరాశులు నివసిస్తున్నాయి.
   (గీతగీసిన పదానికి వికృతి పదాన్ని రాయండి) జవాబు : పృథివి
8. దశరథుని పుత్రుడు రాముడు.
   (గీత గీసిన పదానికి ఈ క్రింది పదాల నుంచి వికృతి పదాన్ని గుర్తించి రాయండి.)
   అ) పుత్ర ఆ) బొట్టెడు ఇ) భటుడు ఈ) తనూజుడు జవాబు : బొట్టెడు (ఆ)
9. కులము కంటె గుణము ప్రధానం.
   (గీత గీసిన పదానికి ఈ క్రింది పదాల నుంచి వికృతి పదాన్ని గుర్తించి రాయండి.)
   అ) కాలము ఆ) కొలము ఇ) కరుణ ఈ) స్వభావం జవాబు : కొలము (ఆ)
10. శాస్త్రాలు ఎన్ని చదివిన వ్యక్తిత్వం లేని చదువు వ్యర్థం.
   (గీతగీసిన పదానికి ఈ క్రింది పదాల నుంచి వికృతి పదాన్ని గుర్తించిరాయండి.)
   అ) వేదాలు ఆ) అర్థాలు ఇ) చట్టాలు ఈ) నీతులు జవాబు : చట్టాలు (ఇ)

## 1. మాతృభావన

| | | | |
|---|---|---|---|
| 1. రాజ్ఞి | రాణి | 2. ఛాయ | చాయ |
| 3. ఆజ్ఞ | ఆన | 4. రత్నము | రతనము |
| 5. భక్తి | బత్తి | 6. గౌరవం | గారవము |
| 7. పుణ్యం | పున్నెము | 8. బ్రహ్మ | బమ్మ |
| 9. భాగ్యం | బాగ్గెము | 10. జ్యోతి | జోతి |
| 11. దోషం | దోసము | 12. గృహం | గీము |
| 13. రాశి | రాసి | 14. అంబ | అమ్మ |
| 15. మర్యాద | మరియాద | 16. ఈర్ష్య | ఈసు |
| 17. బంధం | బందము | 18. భిక్ష | బిచ్చము |
| 19. రూపం | రూపు | | |

## 2. అమరావతి

| | | | |
|---|---|---|---|
| 1. సాక్షి | సాకిరి | 2. గుణం | గొనము |
| 3. శాస్త్రం | చట్టము | 4. స్వామి | సామి |
| 5. పత్తనం | పట్టణము | 6. ఆర్య | అయ్య |
| 7. వంశం | వంగడము | 8. ఆకాశం | ఆకసము |
| 9. హృదయం | ఎద/డెందము/ఎడద | | |
| 10. అక్షతలు | అక్షింతలు | 11. కవి | కయి |
| 12. కీర్తి | కీరితి | 13. యాత్ర | జాతర |
| 14. భక్తులు | బత్తులు | 15. విద్య | విద్దె |
| 16. ద్వీపం | దిబ్బ | 17. పర్వం | పబ్బము |
| 18. ప్రాంతం | పొంత | 19. రూపం | రూపు |
| 20. విశ్వాసం | విసువాసము | 21. చిత్రం | చిత్తరువు |
| 22. కుంభం | కుండ | | |

## 3. జానపదుని జాబు

| | | | |
|---|---|---|---|
| 1. స్థిరం | తిరము | 2. ఆశ్చర్యం | అచ్చెరవు |
| 3. కార్యం | కర్జము | 4. సుఖం | సుకము |
| 5. కాగితం | కాయితము | 6. సంతోషం | సంతసము |
| 7. రాత్రి | రాతిరి | 8. నిత్యం | నిచ్చలు |
| 9. కష్టం | కస్తి | 10. నిద్ర | నిద్దర |
| 11. లేఖ | లేక | 12. పక్షం | పక్క |
| 13. భుజం | బుజము | | |

## 4. వెన్నెల

| | |
|---|---|
| 1. సంధ్య | సంజ, సందె, సంజె |
| 2. దిశ | దెస |
| 3. ధర్మం | దమ్మము |

# సంధులు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

## సంస్కృత సంధులు

### 1. సవర్ణదీర్ఘ సంధి :

అ-ఇ-ఉ-ఋ లకు సవర్ణాలైన అచ్చులు పరమైనపుడు, వాటికి (అ-ఇ-ఉ-ఋ)లకు దీర్ఘాలు ఏకాదేశమగును.

★ 'అ' కు - అ, ఆ లు సవర్ణాలు

★ 'ఇ' కు - ఇ, ఈ లు సవర్ణాలు

★ 'ఉ' కు - ఉ, ఊ లు సవర్ణాలు

★ 'ఋ' కు - ఋ, ౠ లు సవర్ణాలు

**ఉదాహరణలు :**

మహా + ఆవేశం = మహావేశం

నవ్య + ఆంధ్ర = నవ్యాంధ్ర

శత + అబ్దం = శతాబ్దం

### 2. గుణ సంధి :

'అ' కారానికి (అ-ఆ లకు) ఇఈ, ఉఊ ఋౠలు పరమైతే క్రమంగా ఏ-ఓ-అర్ లు ఏకాదేశ మగును.

★ ఏ-ఓ-అర్ లకు 'గుణాలు' అని పేరు.

**ఉదాహరణలు :**

మద + ఉన్మాదం = మదోన్మాదం

గ్రామ + ఉద్ధరణ = గ్రామోద్ధరణ

వైభవ + ఉపేతం = వైభవోపేతం

### 3. వృద్ధి సంధి :

అకారానికి (అ-ఆ లకు) ఏ-ఐ లు పరమైతే ఐకారం, ఓ-ఔలు పరమైతే 'ఔ' కారం ఏకాదేశమగును.

★ ఐ-ఔ లకు వృద్ధులు అని పేరు.

**ఉదాహరణలు :**

రస + ఏకస్థితి = రసైక స్థితి

దేవ + ఐశ్వర్యం = దేవైశ్వర్యం

### 4. యణాదేశ సంధి :

ఇ-ఉ-ఋ లకు అసవర్ణాలైన అచ్చులు పరమైనపుడు వరుసగా య-వ-ర లను (య్-వ్-ర్ లు) ఆదేశమగును.

★ య-వ-ర లను 'యణ్ణులు' అంటారు.

**ఉదాహరణలు :**

అతి + అంతం = అత్యంతం

అతి + ఉన్నత = అత్యున్నత

ప్రతి + ఏకం = ప్రత్యేకం

### 1. అనునాసిక సంధి :

వర్గ ప్రథమాక్షరాలైన క-చ-ట-త-ప లకు 'న-మ' లు పరమగునపుడు ఆయా వర్గ పంచమాక్షరాలైన అనునాసికాలు ఆదేశమవుతాయి.

ఙ,ఞ,ణ,న,మ - అనేవి అనునాసికాలు. ఇవి వర్గానికి పంచమ స్థానములో ఉంటాయి. కాబట్టి వీటిని వర్గ పంచమాక్షరాలు అంటారు.

**ఉదాహరణలు :**

వాక్ + మయం = వాఙ్మయం

రాట్ + మణి = రాణ్మణి

తత్ + మయం = తన్మయం

### 2. జశ్త్వ సంధి :

క-చ-ట-త-ప లకు (పరుషాలకు) అచ్చులు గాని, వర్గ తృతీయ, చతుర్థ అక్షరాలు గాని, హ-య-వ-ర లు గాని పరమైతే ఆ పరుషాల స్థానంలో సరళాలు ఆదేశమవుతాయి.

★ వర్గ తృతీయ అక్షరాలు గ-జ-డ-ద-బ

★ వర్గ చతుర్థ అక్షరాలు ఘ-ఝ-ఢ-ధ-భ

**ఉదాహరణలు :**

తత్ + అనంతరం = తదనంతరం

భవత్ + ఆజ్ఞ = భవదాజ్ఞ

నటత్ + భ్రుకుటి = నటద్భ్రుకుటి

తత్ + వర్ణనం = తద్వర్ణనం

### 3. శ్చుత్వ సంధి :

'స' కార, 'త' వర్గలకు, శకార 'చ' వర్గలు పరమైనపుడు 'శ'కార - 'చ' వర్గలు వస్తాయి.

**ఉదాహరణలు :**

దుస్ + చారిత్రం = దుశ్చారిత్రం

నిస్ + చింత = నిశ్చింత

శరత్ + చంద్రిక = శరచ్చంద్రిక

### 4. విసర్గ సంధి :

**i.** విసర్గకు శ-ష-స లు పరమైతే విసర్గ స్థానంలో శ-ష-స లే (శ్-ష్-స్ లు) ద్విత్వాలుగా వస్తాయి.

**ii.** విసర్గకు చఛలు పరమైతే 'శ' కారం, టఠలు పరమైతే 'ష'కారం, తథలు పరమైతే 'స' కారం విసర్గ స్థానంలో ఆదేశంగా వస్తాయి.

**iii.** విసర్గతో కూడియున్న ఇకారాది అచ్చులకు (ఇస్--ఉస్--) క-ఖ, ప-ఫ లు పరమైతే విసర్గకు (:) 'ష'కారం ఆదేశం అవుతుంది.

**iv.** విసర్గతో కూడియున్న పదాలకు క-ఖ-ప-ఫలు పరమైతే విసర్గలో ఏమార్పు రాదు.

**v.** విసర్గతో కూడియున్న 'అ' కారాది అచ్చులకు హ్రస్వ 'అ'కారం, వర్గ తృతీయ, చతుర్థ, పంచమాక్షరాలు య-ర-ల-వ-హ లు పరమైతే విసర్గ స్థానములో రేఫ ఆదేశమవుతుంది.

**vi.** అకార పూర్వకమైన విసర్గకు, హ్రస్వ 'అ'కారం వర్గ తృతీయ, చతుర్థ, పంచమ అక్షరాలు య-ర-ల-వ హలు పరమైనపుడు 'ఓ' కారం ఆదేశం అవుతుంది.

**ఉదాహరణలు :**

**i.** మన: + శాంతి = మనశ్శాంతి

చతు: + షష్టి = చతుష్షష్టి

నభ: + సుమం = నభస్సుమం

**ii.** ని: + తేజం = నిస్తేజం

దు: + చేష్టితం = దుశ్చేష్టితం

ధను: + టంకారము = ధనుష్టంకారం

# సంధులు - అభ్యాసం

1. తెలుగు వాఙ్మయం విశిష్టమైనది. (గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.) జవాబు : వాక్ + మయం
2. మేనత్తతో కలిసి రాధ ఊరెళ్ళింది. (గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.) జవాబు : మేన + అత్త
3. కష్టపడితే అత్యున్నత పదవిని పొందవచ్చు. (గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.) జవాబు : అతి + ఉన్నత
4. దేశాల మధ్య సత్సంబంధాలు కలిగి ఉండాలి. (గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.) జవాబు : దేశము + ల
5. చిత్రగ్రీవం ధాన్యపుగింజలను తిన్నది. (గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.) జవాబు : దాన్యము + గింజలు
6. పగలు + పగలు (సంధి పదాలను కలిపి రాయండి.) జవాబు : పట్టపగలు
7. తత్ + అనంతరం (సంధి పదాలను కలిపి రాయండి.) జవాబు : తదనంతరం
8. శరత్ + చంద్రులు (సంధి పదాలను కలిపి రాయండి.) జవాబు : శరచ్చంద్రులు
9. జీవన + ఉపాధి (సంధి పదాలను కలిపి రాయండి.) జవాబు : జీవనోపాధి
10. ఆ + కొండ (సంధి పదాలను కలిపి రాయండి.) జవాబు : అక్కొండ
11. అన్నదమ్ములు అనురాగంతో ఉండాలి. (గీతగీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి)
   అ) సరళాదేశ సంధి ఆ) దుగాగమ సంధి ఇ) అత్వ సంధి ఈ) గసడదవాదేశ సంధి జ) గసడదవాదేశ సంధి (ఈ)
12. పిల్లలు ఎక్కడ ఉన్నారు. (గీతగీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి)
   అ) అత్వ సంధి ఆ) ఇత్వ సంధి ఇ) త్రిక సంధి ఈ) ఉత్వ సంధి జ) త్రిక సంధి (ఇ)
13. సీతకు మీగడంటే చాలా ఇష్టం (గీతగీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి)
   అ) సరళాదేశ సంధి ఆ) త్రిక సంధి ఇ) ప్రాతాది సంధి ఈ) ఇత్వ సంధి జ) ప్రాతాది సంధి (ఇ)
14. మానవులకు మదోన్మాదము పనికి రాదు. (గీతగీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి)
   అ) సవర్ణదీర్ఘ సంధి ఆ) గుణ సంధి ఇ) వృద్ధి సంధి ఈ) యణాదేశ సంధి జ) గుణ సంధి (ఆ)
15. శివాజీ యవన పుణ్యాంగనను సత్కరించాడు. (గీతగీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి)
   అ) గుణ సంధి ఆ) వృద్ధి సంధి ఇ) సవర్ణదీర్ఘ సంధి ఈ) యణాదేశ సంధి జ) సవర్ణదీర్ఘ సంధి (ఇ)

**గమనిక : దిగువ ఇచ్చిన సంధి పదాలను అవగాహన చేసుకొని, పరీక్షల్లో ప్రశ్న ఏ విధంగా అడిగిన జవాబు రాయగలరు.**

## 1. మాతృభావన

1. పుణ్య + ఆవాసము = పుణ్యావాసము(సవర్ణదీర్ఘ సంధి)
2. స్నిగ్ధ + అంబుద = స్నిగ్ధాంబుద (సవర్ణదీర్ఘ సంధి)
3. దుశ్చరిత + ఆలోచన = దుశ్చరితాలోచన (సవర్ణదీర్ఘసంధి)
4. మద + ఉన్మాదము = మదోన్మాదము (గుణసంధి)
5. సరభస + ఉత్సాహం = సరభసోత్సాహం (గుణసంధి)
6. గుణ + ఔద్ధత్యము = గుణౌద్ధత్యము (వృద్ధి సంధి)
7. వాక్ + మయము = వాఙ్మయము (అనునాసిక సంధి)
8. అసత్ + మార్గంబు = అసన్మార్గంబు (అనునాసిక సంధి)
9. బంధము + ఊడ్చి = బంధమూడ్చి (ఉత్వసంధి)
10. పుయిలు + ఓడు = పుయిలోడు (ఉత్వసంధి)
11. మా + ఆజ్ఞ = మాయాజ్ఞ (యడాగమ సంధి)
12. పుట్టిన + ఇల్లు = పుట్టినిల్లు (అత్వ సంధి)
13. మెట్టిన + ఇల్లు = మెట్టినిల్లు (అత్వ సంధి)
14. దేశము + ల = దేశాల (లు,ల,నల సంధి)
15. ఆ + వారల = అవ్వారల (త్రిక సంధి)
16. భక్త + ఆలు = భక్తురాలు (రుగాగమ సంధి)
17. గుణవంత + ఆలు = గుణవంతురాలు(రుగాగమ సంధి)
18. బిడ్డలన్ + చేసి = బిడ్డలంజేసి (సరళాదేశ సంధి)
19. ముసుంగు + తెర = ముసుంగుందెర (నుగాగమ సరళాదేశ సంధి)
20. భాగ్యములు + పోసి = భాగ్యములువోసి (గసడదవాదేశ సంధి)
21. దుస్ + చారిత్రము = దుశ్చారిత్రము (శ్చుత్వసంధి)
22. నీ+రూపము = నీదు రూపము (దుగాగమ సంధి)

## 2. అమరావతి

1. తత్+మయులు = తన్మయులు (అనునాసిక సంధి)
2. సందేహము + పడు = సందేహపడు (పడ్వాది సంధి)
3. వాక్ + మయము = వాఙ్మయము (అనునాసిక సంధి)
4. భయము + పడు = భయపడు (పడ్వాది సంధి)
5. మహిత + అభిమానము = మహితాభిమానము (సవర్ణదీర్ఘ సంధి)
6. పరమ + అవధి = పరమావధి (సవర్ణదీర్ఘ సంధి)
7. మహా + ఉజ్జ్వలము = మహోజ్జ్వలము (గుణసంధి)
8. చెదరు + చెదరు = చెల్లా చెదరు (ఆమ్రేడిత సంధి)
9. వైభవ + ఉపేతము = వైభవోపేతము (గుణసంధి)
10. పంచ + ఆరామాలు = పంచారామాలు (సవర్ణదీర్ఘ సంధి)
11. అతి + అద్భుతము = అత్యద్భుతము(యణాదేశసంధి)

# సమాసాలు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

## I. తత్పురుష సమాసం :

సమాసంలో ఉత్తర పదం (రెండవ పదం)అర్థం ప్రధానంగా గల సమాసాన్ని తత్పురుష సమాసం అంటారు.

తత్పురుష సమాసం ఎనిమిది రకాలుగా మనకు కన్పిస్తుంది.

అవి : 1 ప్రథమా తత్పురుష 2. ద్వితీయా తత్పురుష
3. తృతీయా తత్పురుష 4. చతుర్థీ తత్పురుష
5. పంచమీ తత్పురుష 6. షష్ఠీ తత్పురుష
7. సప్తమీ తత్పురుష 8. నఞ్ తత్పురుష

**1. ప్రథమా తత్పురుష సమాసం :** ప్రథమా విభక్తి చివర కలిగిన పూర్వపదం, వేరొక విభక్తి కలిగి ఉండి, ఉత్తర పదార్థ ప్రాధాన్యం కలిగి ఉంటే దానిని ప్రథమా తత్పురుష సమాసం అంటారు.

**ఉదాహరణ :** మధ్యాహ్నము : అహ్నము మధ్యభాగం

**2. ద్వితీయా తత్పురుష సమాసం :** ద్వితీయా విభక్తి ప్రత్యయాలైన నిన్-నున్-నన్ -లన్-కూర్చి-గురించి, అనేవి విగ్రహ వాక్యంలో చేరి, సమాస పదాన్ని వేరు చేసి, ఉత్తర పదార్థ ప్రాధాన్యాన్ని కలిగి ఉంటే దానిని ద్వితీయా తత్పురుష సమాసం అంటారు.

**ఉదాహరణ :** శాస్త్రవేత్త : శాస్త్రాన్ని తెలిసినవాడు.

**3. తృతీయా తత్పురుష సమాసం :** తృతీయా విభక్తులయిన చేతన్, చేన్, తోడన్-తోన్ అనేవి విగ్రహవాక్యంలో చేరి, సమాస పదాన్ని వేరుచేసి, ఉత్తర పద అర్థం ప్రధానంగా ఉన్న సమాసం, తృతీయా తత్పురుష సమాసం అవుతుంది.

**ఉదాహరణ :** ధనహీనుడు : ధనం చేత హీనుడు

**4. చతుర్థీ తత్పురుష సమాసం :** 'కొఱకున్-కై' అనే చతుర్థీ విభక్తి ప్రత్యయాలు విగ్రహ వాక్యములో చేరి, సమాస పదాన్ని వేరుచేసి, ఉత్తర పద అర్థ ప్రాధాన్యాన్ని తెలిపితే దానిని చతుర్థీతత్పురుష సమాసం అంటారు.

**ఉదాహరణ :** స్త్రీ విద్య : స్త్రీ కొఱకు విద్య

**5. పంచమీ తత్పురుష సమాసం :** వలనన్-కంటెన్-పట్టి అనేవి పంచమీ విభక్తి ప్రత్యయాలు. విగ్రహ వాక్యంలో చేరి, సమాస పదాన్ని వేరు చేసి, ఉత్తర పద ప్రాధాన్యాన్ని తెలిపే సమాసాన్ని పంచమీ తత్పురుష సమాసం అంటారు.

**ఉదాహరణ :** మదోన్మాదం : మదం వలన ఉన్మాదం

**6. షష్ఠీ తత్పురుష సమాసం :** కిన్-కున్-యొక్క-లోన్-లోపలన్ అనే షష్ఠీ విభక్తి ప్రత్యయాలు విగ్రహ వాక్యములో చేరి, సమాస పదాన్ని వేరు చేసి, ఉత్తర పదప్రాధాన్యం కలిగియున్న సమాసాన్ని షష్ఠీ తత్పురుష సమాసం అంటారు.

**ఉదాహరణ :** రాణివాసము : రాణి యొక్క వాసము

**7. సప్తమీ తత్పురుష సమాసం :** 'అందు'-న, అనే సప్తమీ విభక్తి ప్రత్యయాలు విగ్రహ వాక్యములో చేరి, సమాస పదాలను వేరుచేసి, ఉత్తర పద ప్రాధాన్యము తెలుపు సమాసాన్ని సప్తమీ తత్పురుష సమాసం అంటారు.

**ఉదాహరణ :** దుశ్చరితాలోచన : దుశ్చరిత యందు ఆలోచన

**8. నఞ్ తత్పురుష సమాసం :** వ్యతిరేకార్థాన్ని బోధించు 'నఞ్' అనే ప్రత్యయం మొదట. గల సమాసాలకు 'నఞ్' తత్పురుష సమాసాలని పేరు. ఇందులో విభక్తులుండవు. వ్యతిరేకార్థం విగ్రహ వాక్యంలో వస్తుంది. ఈ సమాసంలో విగ్రహ వాక్యం చెబుతున్నపుడు 'లేనిది' 'కానిది' 'కానివాడు' అను వ్యతిరేకార్థ బోధన క్రియలు చేర్చబడతాయి. అందువల్ల ఈ సమాసాలను 'నఞ్' తత్పురుష సమాసాలు అంటారు. అయితే 'నఞ్' అనే దానిలో 'అ' అనేది మాత్రమే మిగిలి 'న్ఞ్' అనేవి లోపిస్తాయి. ఇక్కడ 'అ' అనేది వ్యతిరేకార్థాన్ని బోధిస్తుంది.

**ఉదాహరణ :** అధర్మము = ధర్మము కానిది

## II. కర్మధారయ సమాసం :

సమాసములోని రెండు పదాలలో ఒక పదం విశేషణమై, రెండోపదం విశేష్యం (నామవాచకంగా) ఉంటే దానిని కర్మధారయ సమాసం అంటారు. వీటినే సమానాధికరణ సమాసాలని కూడా అంటారు.

విశేషణం యొక్క స్థానాన్ని బట్టి తెలుగులో కర్మధారయ సమాసం ఏడు విధాలుగా ఉంటుంది.

1. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. విశేషణ ఉత్తర పద కర్మధారయ సమాసం
3. విశేషణ ఉభయ పద కర్మధారయ సమాసం
4. ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం
5. ఉపమాన ఉత్తర పద కర్మధారయ సమాసం
6. అవధారణ పూర్వపద కర్మధారయ సమాసం (లేదా) రూపక సమాసం
7. సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం

**1. విశేష పూర్వపద కర్మధారయ సమాసం :** సమాసంలో పూర్వపదం విశేషణంగా ఉత్తర పదం విశేష్యంగా (నామవాచకంగా) ఉంటే ఆ సమాసాన్ని విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం అంటారు.

**ఉదాహరణ :** మహోజ్జ్వలం : గొప్పదైన ఉజ్జ్వలము

**2. విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం :** సమాసంలో విశేషణం ఉత్తర పదంగాను, విశేష్యం పూర్వ పదంగా ఉంటే ఆ సమాసాన్ని విశేషణ ఉత్తర పద కర్మధారయ సమాసం అంటారు. దీనినే విశేష్య పూర్వపద కర్మధారయ సమాసం అని కూడా అంటారు.

**ఉదాహరణ :** మామిడిగున్న : గున్నదైన మామిడి

**3. విశేషణ ఉభయపద కర్మధారయ సమాసం :** సమాసంలోని పూర్వపదం, ఉత్తర పదం రెండూ విశేషణాలుగా ఉండటం వల్ల ఆ సమాసం విశేషణ ఉభయ పద కర్మధారయ సమాసం అవుతుంది.

**ఉదాహరణ :** మృదు మధురం : మృదువైనది, మధురమైనది

**4. ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం :** సమాసంలో పూర్వపదం ఉపమానంగా ఉండి, ఉత్తరపదం విశేష్యంగా (నామవాచకంగా) ఉంటే ఆ సమాసాన్ని ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం అంటారు. ఈ సమాసములో సాధారణంగా 'వంటి' అనే పదం విగ్రహ వాక్యంలో వస్తుంది.

**ఉదాహరణ :** కలువ కన్నులు : కలువల వంటి కన్నులు

# రామాయణం - సారాంశం

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

## బాలకాండ

### వాల్మీకి రామాయణ రచనను చేయడం :

నారదుడు వాల్మీకి ఆశ్రమానికి వచ్చాడు. వాల్మీకి నారదుడిని "ఓ మహర్షీ! అన్నీ మంచి గుణాలే గలవాడు, కష్టాలకు కుంగిపోనివాడు, ధర్మయుతుడు, శరణు వేడినవారిని రక్షించేవాడు, ఆడిన మాట తప్పనివాడు, సకలప్రాణులకూ మేలు చేసేవాడు, శూరుడు, అసూయ లేనివాడు, సౌందర్యవంతుడు – ఈ గుణాలన్నీ గలవాడెవరు?" "ఈ గుణాలన్నీ గలవాడు శ్రీరాముడు!" అంటూ నారదుడు శ్రీరాముని చరిత్రను వినిపించాడు.

వాల్మీకి ఒక రోజు శిష్యులతో కలిసి తమసానదికి వెళుతూ వుండగా ఒక దృశ్యం చూశాడు. జంటగానున్న క్రౌంచపక్షులలో మగ దానిని ఒక వేటగాడు బాణంతో కొట్టాడు. అనుకోకుండానే వాల్మీకి నోటివెంట "ఓ కిరాతుడా? ప్రేమతో ఉన్న జంట పిట్టల్లో ఒక దాన్ని చంపిన నీవు శాశ్వత అపకీర్తిని పొందుతావు" అనే భావం వచ్చే శ్లోకం వెలువడింది. ఆశ్చర్యకరంగా అది ఛందస్సుతో కూడి వుంది. అది "అనుష్టుప్" అనే ఛందస్సు. బ్రహ్మ **'రామచరిత్ర'**ను రాయమని వాల్మీకికి చెప్పాడు. వాల్మీకి రామాయణం రచించాడు.

### అయోధ్య :

సరయూ నదీతీరంలో ఉన్న కోసల రాజ్యానికి రాజధాని అయోధ్య. దశరథుడు రాజు. ప్రజలను సొంత బిడ్డల్లా పాలించేవాడు. రాజ్యంలో ప్రజలు సుఖంగా ఉండేవారు కాని అతడికి సంతానం లేదు. ఋష్యశృంగుడు దశరథునిచే పుత్రకామేష్టియాగం చేయించాడు. రావణాసురుడు ముల్లోకాలను బాధిస్తూ వుండేవారు. దేవతలు బ్రహ్మను ప్రార్థించారు. మానవుడి చేతిలో రావణునికి మరణం వుందని బ్రహ్మ చెప్పాడు. దేవతలు విష్ణువును ప్రార్థించారు. యజ్ఞకుండం నుండి దివ్యపురుషుడు ఉద్భవించి దశరథునికి పాయసం అందించాడు. దశరథుడు తన భార్యలైన కౌసల్య, సుమిత్ర, కైకేయిలకు పాయసాన్ని పంచాడు. కౌస్యలకు శ్రీరాముడు, కైకేయికి భరతుడు, సుమిత్రకు లక్ష్మణ, శత్రుఘ్నులు జన్మించారు. వాళ్ళు సద్గుణసంపన్నులు. సర్వవిద్యలను అభ్యసించారు. లక్ష్మణుడు రాముణ్ణి భక్తితో సేవించేవాడు. భరత, శత్రుఘ్నులకు ప్రేమాభిమానాలు మెండు.

ఒక రోజు విశ్వామిత్రుడు అయోధ్యకు వచ్చి తానొక యజ్ఞం చేస్తున్నానని మారీచ, సుబాహులనే రాక్షసులు యజ్ఞానికి విఘ్నం కలుగజేస్తున్నారని యజ్ఞాన్ని రక్షించడానికి శ్రీరాముని పంపమని దశరథుని కోరాడు. దశరథుడు "మహర్షీ బాలుడైన రాముడిని నీ వెంట పంపలేను. కావాలంటే నేను వస్తాను. మీ యజ్ఞాన్ని పాడు చేస్తున్న రాక్షసులెవరు?" అన్నాడు. "రావణాసురుడు పంపిన రాక్షసులు మారీచ సుబాహులు!" అని విశ్వామిత్రుడు సమాధానమిచ్చాడు. దశరథుడు భయపడి నాకుమారుడిని పంపను అన్నాడు. విశ్వామిత్రుడికి కోపం వచ్చింది. వాళ్ళ కులగురువైన వసిష్టుడు రాముణ్ణి విశ్వామిత్రుని వెంట పంపమని సలహాయిచ్చాడు. దశరథుడు శ్రీరాముని విశ్వామిత్రుని వెంట పంపాడు. లక్ష్మణుడు అన్నని అనుసరించాడు. విశ్వామిత్రుడు బల, అతిబల అనే విద్యలను ఉపదేశించాడు. గురుసేవగావిస్తూ రామలక్ష్మణులు సరయూ గంగానదుల సంగమప్రదేశాన్ని చేరారు. అక్కడ నుండి మలద, కరూశ ప్రాంతాలకు చేరుకున్నారు. తాటక అనే యక్షిణి తనకుమారుడైన మారీచునితో కలిసి ప్రజలను పీడిస్తున్నారు. తాటకను చంపమని విశ్వామిత్రుడు శ్రీరామునికి చెప్పాడు.

తాటక స్త్రీ కాబట్టి, స్త్రీ వధగావించడానికి శ్రీరాముడు వెనుకాడాడు. దుష్టురాలైన స్త్రీని చంపితే తప్పుగాదని విశ్వామిత్రుడు చెప్పాడు. తాటక మాయయుద్ధానికి పూనుకున్నది. సంధ్యాసమయం కంటే ముందే ఆమెను వధించమని విశ్వామిత్రుడు ఆదేశించగా రాముడు శబ్దవేధితో ఆమెను చంపాడు. విశ్వామిత్రుడు సంతోషించి రాముడికి దివ్యాస్త్రాలు ప్రసాదించాడు. విశ్వామిత్రుడు సిద్ధాశ్రమంలో యజ్ఞం ప్రారంభించాడు. మారీచ సుబాహులు యజ్ఞ వేదికపై రక్త వర్షాన్ని కురిపించారు. 'రాముని అస్త్రం దెబ్బకు మారీచుడు ఎగిరి సముద్రంలో పడ్డాడు. రాముడు సుబాహుని చీల్చాడు. విశ్వామిత్రుడు నిర్విఘ్నంగా యజ్ఞం పూర్తిగావించాడు. మరునాడు విశ్వామిత్రుడు రామలక్ష్మణులను వెంటపెట్టుకొని మిథిలకు బయలు దేరాడు. దారిలో గంగానదిని దర్శించారు. విశ్వామిత్రుడు గంగానది వృత్తాంతాన్ని వినిపించాడు. తన పితరులైన సగరులకు ఉత్తమగతులు కలిగించడానికి భగీరథుడు గంగను వారి బూడిదలపై ప్రసరింపజేయ సంకల్పించాడు ఎన్ని అడ్డంకులు ఎదురైనా లెక్కచేయక తీవ్రతపస్సుగావించాడు. చివరకు గంగను పాతాళానికి తీసుకువెళ్లాడు, రాముడు ఆ భగీరథ వంశపువాడే!

# రామాయణం - పాత్ర స్వభావాలు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

## 1. శ్రీరాముడు

శ్రీరాముడు కౌసల్య, దశరథుల కుమారుడు. సకల గుణాభిరాముడు. మారీచుడు చెప్పినట్లుగా ధర్మం మూర్తీభవించిన పుణ్యమూర్తి. రూపంలోను, గుణంలోను గొప్పవాడు. మహావీరుడు. మృదువుగా మాట్లాడతాడు. శరణన్న వారిని కాపాడుతాడు. కోపం, గర్వం లేనివాడు. సత్యం పలికేవాడు. పరుల సంపదను ఆశించనివాడు. దీనులను ఆదుకొనేవాడు. వినయశీలి, తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల నిశ్చలభక్తి కలవాడు. సోమరితనం, ఏమరుపాటు లేనివాడు. కళలలో, విద్యలలో ఆరితేరినవాడు. అసూయ, మాత్సర్యం లేనివాడు. ప్రజల పట్ల వాత్సల్యం కలవాడు.

మానవునిగా జన్మించి మహనీయంగా ఎదిగి జగతికి ఆదర్శంగా నిలిచిన మహాపురుషుడు. ధార్మిక జీవనం ఎంత గొప్పదో, ఎంత పవిత్రమైనదో తన ప్రవర్తన ద్వారా నిరూపించినవాడు శ్రీరాముడు. తండ్రి మాట జవదాటనివాడు, సీతా దేవినే తన ప్రాణంగా భావించిన ఏకపత్నీ వ్రతుడు. దుష్ట రావణాది రాక్షసులను సంహరించి లోక కళ్యాణం చేసినవాడు. మానవజాతికి ఆదర్శప్రాయుడైన మహనీయుడు శ్రీరాముడు.

## 2. సీత

రామాయణంలో సీత పాత్ర మహోన్నతమైన పాత్ర. మిథిలా నగర ప్రభువు జనక మహారాజు యాగం కోసం భూమిని దున్నుతుండగా దొరికిన పసిపాప సీత. శ్రీరామచంద్రుని ధర్మపత్ని. ఉత్తమ ఇల్లాలు. భూమి యందలి పతివ్రతలలో సీతాదేవి అగ్రగణ్యురాలు. అసాధారణ పాతివ్రత్యం, త్యాగం, సౌశీల్యం, శాంతం, నిర్భయత్వం, సహనశీలం, వినయం, ధర్మ పరాయణత మొదలైన ఉత్తమ గుణాలతో కూడిన మహా సాధ్వి సీత. సీతాదేవి పవిత్ర జీవనం, నిరూపమాన పతిభక్తి అపూర్వములు.

శ్రీరామునితో, పట్టుచీరలు వదిలి నారచీరలను ధరించి అడవులకు వెళ్ళిన పతిభక్తురాలు. రాముడు లేకుండా స్వర్గసుఖాలు లభించినా తాను ఇష్టపడననీ, భర్తను అనుసరించడమే సతీధర్మమని చెప్పింది. లంకలో అశోక వనంలో రాక్షసుల మధ్య ఉంచినా, ధైర్యాన్ని కోల్పోని ధీరవనిత. రావణాసురుడిని ఎదిరించి, తన భర్త పరాక్రమాలను వివరించిన వీర వనిత. హనుమంతునితో, పరపురుషుడిని తాకనని సీత పలికింది. రాముని నమ్మకం కోసం సీత అగ్నిప్రవేశం చేసి తన పవిత్రతను నిరూపించుకున్నది. సీత మానవ జీవితం నందు సామాన్య గృహిణిగా ఆదర్శ జీవనాన్ని గడిపింది.

## 3. దశరథుడు

దశరథుడు కోసల దేశ పరిపాలకుడు. మహావీరుడు. దేవతలపక్షాన రాక్షసులతో ఎన్నోమార్లు యుద్ధం చేసినవాడు, ధర్మపరాయణుడు. ప్రజలను కన్నబిడ్డలవలె చూసుకొనేవాడు. ఇతని పాలనలో కోసల దేశం భోగభాగ్యాలతో విలసిల్లింది.

దశరథుడు సంతానం కోసం పరితపించాడు. సంతాన ప్రాప్తి కోసం అశ్వమేథయాగం పుత్రకామేష్టియాగం చేసి నలుగురు కుమారులను పొందాడు. కుమారులు పెరిగి పెద్దయిన తర్వాత శస్త్రాస్త్ర విద్యలను నేర్పించాడు.

శ్రీరాముని యందు అమితమైన అనురాగం కలవాడు. పుత్ర ప్రేమతో శ్రీరాముడిని విశ్వామిత్ర మహర్షి వెంట పంపటానికి మొదట కాదన్నా, గురువు గారి మాట విని రాముణ్ణి, విశ్వామిత్రుని వెంట పంపి మాట నిలబెట్టుకున్నాడు. కైకకు ఇచ్చిన వరాల వల్ల శ్రీరాముడిని వనవాసానికి పంపిన సత్య ప్రతిజ్ఞుడు. శ్రీరామునిపై బెంగతో చివరకు మరణించాడు.

## 4. కౌసల్య

కౌసల్య దశరథుని భార్య. శ్రీరాముని తల్లి. శ్రీరాముని పట్టాభిషేకం అనగానే తల్లి కౌసల్య ఆనందంతో పొంగిపోయింది. కైకకోరిన వరాల కారణంగా రాముడు వనవాసానికి బయలుదేరగానే అంతులేని ఆవేదనకు గురైంది. పుత్ర వ్యామోహంతో శ్రీరాముని వెంట వనవాసానికి బయలుదేరింది. భర్తను వదిలి రావడం దర్మం కాదని, అంత:పురంలోనే ఉండమని రాముడు చెప్పగానే, ఎలాగో మనసును స్థిమిత పరచుకొని అంత:పురంలోనే ఉండటానికి సిద్ధపడింది. రాముడు అడవికి బయలుదేరినప్పుడు రామా! సత్పురుషుల బాటలో నడువు. " నీకు ఎలాంటి బాధలు కలుగకుండుగాక!" అని శుభాశీస్సులు అందించి పుత్ర వాత్సల్యం ప్రకటించిన రాజమాత కౌసల్య.

## 5. సుమిత్ర

దశరథుని ముగ్గురు భార్యలలో రెండవ భార్య సుమిత్ర. లక్ష్మణుడు, శత్రుఘ్నుడి తల్లి. కౌసల్యదేవి అడుగుజాడలలో నడిచింది. భర్తమాటకు ఎదురు చెప్పని మహాపతివ్రత. శ్రీరామ, భరతులను, తన కుమారులతో సమానంగా చూసుకొన్న మాతృమూర్తి. సుమిత్ర శ్రీరామునిని సొంత బిడ్డకంటే ఎక్కువ ప్రేమించింది. తన కుమారుడు లక్ష్మణుడు రాముడికి ఎప్పుడూ తోడునీడగా ఉండాలని కోరుకునేది. రాముడు వనవాసానికి బయలుదేరినపుడు లక్ష్మణునితో "నాయనా! శ్రీరాముణ్ణి నీ తండ్రిగాను, సీతను నన్నుగాను భావించు. అడవినే అయోధ్య అనుకో. సుఖంగా వెళ్ళిరా!" అని లక్ష్మణుడిని దీవించింది. రాముడు వనవాసానికి బయలుదేరినపుడు రాముని తల్లి సుమిత్రాదేవిని ఓదార్చిన ఉన్నత మనస్కురాలు సుమిత్ర.

# రామాయణం లఘు ప్రశ్నలు - జవాబులు

## బాలకాండ

**1. వాల్మీకి నోట శ్లోకం పుట్టడానికి కారణం ఏమిటి?**

జ. వాల్మీకి తమసా నదిలో స్నానం చేస్తున్నాడు. చుట్టూ ఉన్న ప్రకృతి అందాలను చూసి పరవశిస్తున్నాడు. దగ్గరలో చెట్టుపై ఉన్న క్రౌంచ పక్షులు జంటను చూశాడు. వాటి అనురాగం ముచ్చట గొలుపుతున్నది. ఇంతలో ఒక వేటగాడు క్రూరబాణంతో మగ పక్షిని నేల కొల్చాడు. అది ప్రాణాలు విడిచింది. ఆడ పక్షి తల్లడిల్లిపోయింది. ఆ దృశ్యాన్ని చూసిన వాల్మీకి నోటి నుండి అప్రయత్నంగా శ్లోకం పుట్టింది.

**2. విశ్వామిత్రుడు మాటలు విన్న దశరథుడికి గుండెలో రాయిపడ్డది. దీనికి కారణం ఏమిటి?**

జ. ఒకసారి విశ్వామిత్ర మహర్షి దశరథుడి వద్దకు వచ్చారు. దశరథుడు అతిథి మర్యాదలు చేసి, వచ్చిన పని చెబితే ఆచరిస్తానంటాడు. "అప్పుడు విశ్వామిత్రుడు నేను యజ్ఞం చేస్తున్నాను. ఆ యజ్ఞానికి రాక్షసులు ఆటంకాలు కల్పిస్తున్నారు. యాగ సంరక్షణకు శ్రీరాముణ్ణి 10 రోజులు నాతో పంపించండి" అని దశరథుణ్ణి కోరతాడు.ఈ మాటలను వినగానే దశరథుడి గుండెలో రాయిపడ్డది.

**3. బ్రహ్మ వాల్మీకి మహర్షిని ఏమని ఆదేశించాడు?**

జ. క్రౌంచ పక్షుల జంటలో మగపక్షిని చంపుతాడు వేటగాడు. ఆడపక్షి బాధతో తల్లడిల్లిపోతుంది. ఆ దృశ్యం చూసి చలించిపోయిన వాల్మీకి నోటి వెంట అప్రయత్నంగా "మానిషాద ప్రతిష్ఠా...................." అనే శ్లోకం వచ్చింది. అన్నీ తెలిసిన బ్రహ్మ వాల్మీకి మహర్షితోని" ఓ ఋషీశ్వరా! నీవు పలికినది శ్లోకమే. అది నా సంకల్ప ప్రభావమే. ఈ ఛందస్సులోనే శ్రీరామ చరిత్రను రాయమని" అదేశించాడు.

**4. శ్రీరాముడు 'తాటకి'ని ఎందుకు వధించాడు?**

జ. తాటకి యక్షిణి జాతికి చెందిన ఒక రాక్షస స్త్రీ. ఈమె పుట్టుకతోనే వేయి ఏనుగుల బలం కలిగినది. ఈమెను ఎవరూ ఎదురించలేరు. ఈమె వికృతాకారాన్ని కలిగి ఉండి మలద, కరూశ వంటి జనపదాలపై విరుచుకుపడి, వాటిని అతలాకుతలం చేస్తుంది. ఇంతటి దుష్టురాలైన తాటకిని వధించమని శ్రీరాముని ఆదేశిస్తాడు విశ్వామిత్రుడు. 'స్త్రీ ని ఎలా చంపాలా?' అని సందేహిస్తున్న రామునితో అధర్మపరాయణ అయిన తాటకిని చంపితే దోషం రాదని విశ్వామిత్రుడు చెబుతాడు. అపుడు రాముడు తాటకిని వధిస్తాడు.

**5. అహల్యకు శాపవిముక్తి ఎలా కలిగింది?**

జ. గౌతముడు మహా తపస్సంపన్నుడు. భార్య అహల్య అపరాధం చేసిందని భావించి కోపంతో శపిస్తాడు. వేల సంవత్సరాలు అన్న పానాదులు లేక వాయువునే ఆహారంగా తీసుకుని ఆశ్రమంలో బూడిదలో పడి ఉండమని శపిస్తాడు. విశ్వామిత్రుని ద్వారా ఈ వృత్తాంతాన్ని తెలుసుకున్న శ్రీరాముడు ఆశ్రమంలో కాలుమోపి అహల్యను చూస్తాడు. వెంటనే అహల్యకు శాపవిమోచనం కలుగుతుంది.

**6. భగీరథుడు ఆకాశగంగను పాతాళానికి ఎందుకు తీసుకువచ్చాడు?**

జ. భగీరథుని పితరులైన సగరపుత్రులు పాతాళంలో బూడిద కుప్పలై పడి ఉన్నారు. భగీరథుడు వారికి ఉత్తమ గతులు కల్పించడానికి సంకల్పించాడు. అందుకు సురగంగను బూడిద కుప్పలపై ప్రవహింపజేయాలనుకున్నాడు. అందుకు ఘోర తపస్సు చేసి బ్రహ్మను, శివున్ని మెప్పించి ఆకాశ గంగను పాతాళానికి తీసుకువచ్చాడు.

## అయోధ్యాకాండ

**7. కైకేయి మంథరకు విలువైన బహుమతిని ఇవ్వడానికి కారణం ఏమిటి?**

జ. దశరథుడు రాముణ్ణి పిలిచి "నీవు యువరాజుగా పట్టాభిషేక్తుడివి కావాలి" అని చెప్పాడు. దానికి రాముడు సరేనన్నాడు. శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకుంది. నగరమంతా ఆనందశోభ తాండవిస్తున్నది. ఇది చూసిన మంథర కైకేయి దగ్గరకు వెళ్ళి పట్టాభిషేక విషయం చెప్పింది. కైకేయి చాలా ఆనందించి, వార్త చెప్పినందుకు మంథరకు విలువైన బహుమానాన్నందించింది.

**8. వనవాసానికి శ్రీరాముడితో పాటు సీతాదేవి బయలుదేరడానికి కారణం ఏమిటి?**

జ. కైకేయి మాటలు విన్న శ్రీరాముడు వనవాసానికి సిద్ధపడ్డాడు. సీతాదేవి వద్దకు వెళ్ళి వనవాసం విషయం ఆమెతో చెప్పాడు. అయోధ్యలో ఎలా ఉండాలో సీతకు తెలిపాడు. కాని సీతాదేవి రాముడు వెంట అడవులకు వెళ్ళడానికి నిశ్చయించుకుంది. "పతిని అనుసరించడం సతికి ధర్మం, సుఖప్రదం, శుభప్రదం. భర్త తోడు లేకుండా సర్వసుఖాలు లభించినా ఇష్టపడను" అని సీతమ్మ రాముడితో అన్నది అందుకే సీతమ్మ రాముడితో అడవులకు బయలుదేరింది.

**9. మంథర కైకేయికి చేసిన దుర్బోధ ఏమిటి?**

జ. "రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుంది. నీవు ఆమెకు దాసివి అవుతావు. నీ కొడుకు రామునికి దాస్యం చెయ్యాలి. రాముని సంతానానికే తర్వాత రాజ్యాధికారం వస్తుంది. కావున భరతునికి రాజ్యాధికారం దక్కేటట్లు, రాముడు అడవుల పాలయ్యేటట్లు కోరుకోమని కైకేయికి మంథర దుర్బోధ చేసింది.

## మీరేం గ్రహించారు ?

### బాలకాండ

**1. "ఇచ్చిన మాట తప్పటం మీ ఇంటావంటా లేదు. నీవందుకు సిద్ధపడితే రిక్తహస్తాలతో తిరిగి వెళతాను" అని విశ్వామిత్రుడు దశరథునితో పలికిన మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?**

జ. 1) సూర్యవంశానికి చెందిన దశరథమహారాజు పూర్వీకులు గతంలో ఆడిన మాట తప్పనివారని గ్రహించాను. 2) విశ్వామిత్ర మహర్షికి కోపం ఎక్కువని గ్రహించాను 3) దశరథ మహారాజుకు శ్రీరాముని పట్ల పుత్రవాత్సల్యం అధికమని తెలుసుకున్నాను. 4) విశ్వామిత్రుని యాగ సంరక్షణ చేయగల వీరుడు ఒక్క శ్రీరాముడే అని గ్రహించాను.5) తన కార్యం నెరవేర్చుకోవడానికి దశరథ మహారాజు నుండి ముందుగా విశ్వామిత్రుడు మాట తీసుకున్నాడని నేను గ్రహించాను.

**2. మహర్షీ ! నా రాముడు పదహారేండ్లు కూడా నిండనివాడు. ధనుర్విద్య ఇంకా పూర్తికాలేదు' అని దశరథుని మాటలను బట్టి నీవేమి గ్రహించావు ?**

జ) విశ్వామిత్రుడు తాను చేయబోయే యజ్ఞ రక్షణకై శ్రీరాముడిని పంపమని దశరథుడిని అడిగాడు అప్పుడు దశరథుడు "మహర్షీ! పదహారేండ్లు కూడా నిండనివాడు ధనుర్విద్య ఇంకా పూర్తి కాలేదు." అని విశ్వామిత్రునితో అన్నాడు.

1) రాముని విడచి ఒక్క క్షణం కూడ ఉండలేని దశరథుని పుత్ర ప్రేమ ఎంతో గొప్పదని నేను గ్రహించాను.

2) పదహారేండ్లు నిండని వాడు, ధనుర్విద్యలో పూర్తి నైపుణ్యం సాధించని రామునిని పంపటానికి దశరథునికి ఇష్టం లేదని గ్రహించాను.

3) యుద్ధ విద్యల నైపుణ్యాన్ని పూర్తిగా తెలియని వారిని యుద్ధానికి పంపటం మంచిది కాదని నేను గ్రహించాను.

4) శ్రీరామునిపై దశరథునికి అమితమైన మమకారం ఉన్నదని నేను గ్రహించాను.

### అయోధ్యకాండ

**1. "రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుంది. అప్పుడు మాతోపాటు నీవు కూడా ఆమెకు దాసివి అవుతావు" అన్న మంథర మాటలను బట్టి నీకేం అర్థమైంది ?**

జ. 1) మంథరకు రాముడు రాజుకావడం ఇష్టంలేదని నాకు అర్థమైంది. 2) కౌసల్య రాజమాత గౌరవాన్ని పొందితే కైకకు ఆ అవకాశంరాదని ఆవేదన చెందిందని నేను తెలుసుకున్నాను. 3) కౌసల్య రాజమాత కనుక ఆమె మాట చెల్లుతుందని, కైక కౌసల్య చెప్పిన పనులను చేయవలసి వస్తుందని నేను గ్రహించాను. 4) కైక దాసిగా ఉంటే అనేక బాధలను అనుభవిస్తుందని, తన రాణి అలా కష్టపడటం ఇష్టంలేదని మంథర మాటలను బట్టి నాకు అర్థమైంది.

**2. "నాకు రాముడు, భరతుడు ఇద్దరూ సమానమే. రాముడు పట్టాభిషిక్తుడు అవుతున్నాడంటే అంతకన్నా ఆనందమేముంటుంది" అన్న కైక మాటలు బట్టి నీవేం గ్రహించావు ?**

జ. 1) కైకేయికి రాముని మీద ఉన్న ప్రేమ ఎక్కువని నేను గ్రహించాను. 2) కైకేయికి కుమారుల పట్ల భేదభావం లేదని నేను గ్రహించాను. 3) రామునికి పట్టాభిషేకం జరగటం కైకకు ఇష్టమని, రాముడు రాజవుతున్నా, భరతుడు రాజవ్వటంలేదనే అసూయ కైకలో లేదని నేను గ్రహించాను. 4) తన కన్న కొడుకుతో సమానంగానే రాముని కూడా భావించిందని నేను అర్థమైంది. 5) రాముని మీద ఉన్న ప్రేమతో మంథర దుర్బోధను కూడా మొదటిసారి వినలేదని గ్రహించాను.

# ఆ స్థానంలో నీవుంటే ఏం చేస్తావు ?

## 1. బాలకాండ

**1. "యుద్ధంలో యమునితో సమానులైన వారినెదుర్కోవడానికి నా చిన్ని పాపణ్ణి పంపను" అని అన్న దశరథుని స్థానంలో నీవు ఉంటే ఏమి చేసేవాడివో వివరించు.**

జ. దశరథుని స్థానంలో నేను గనుక ఉంటే

1) విశ్వామిత్రునిలాంటి బ్రహ్మర్షి స్వయంగా రాముడిని తన వెంట పంపించమని అడిగితే తప్పకుండా పంపించేవాడిని.

2) ముందు వెనుక ఆలోచించకుండా రాముడిని విశ్వామిత్రుని వెంట పంపేవాడిని.

3) అతడి వెంట రాముడిని పంపిస్తే శుభం జరుగుతుందని భావించి రాముడిని విశ్వామిత్రుని వెంట పంపిస్తాను.

4) ఆడిన మాట తప్పని వానిగా కీర్తి పొందియుండేవాడిని.

**2. ఆకాశ గంగను పాతాళానికి తేవడానికి భగీరథుడు ఎంతో తెగువను చూపాడు కదా ! భగీరథుని స్థానంలో నీవుంటే ఏం చేసేవాడివో వివరించు**

జ. "కృషితో నాస్తి దుర్భిక్షం" అన్నారు పెద్దలు. నేను కనుక భగీరథుని స్థానంలో ఉంటే

1) సగర పుత్రులకు ఉత్తమ గతులు కల్పించడానికి తప్పకుండా ప్రయత్నించేవాడిని.

2) దృఢ సంకల్పానికి అసాధ్యమైనది లేదు అని నిరూపించేవాడిని.

3) అలాగే మన పితరుల పట్ల ఎలాంటి భక్తిని కలిగి ఉండాలో అందరికి తెలిసేలాగా చేసేవాడిని.

4) మన తల్లిదండ్రులకే కాదు. మన పెద్దలకు ఉత్తమ గతులను కల్పించవలసిన బాధ్యతను గుర్తించి, దానికి తగినట్లు ప్రవర్తించేవాడిని.

## 2. అయోధ్యా కాండ

**1. 'తండ్రి గారి కోరిక ఏమిటో చెబితే తప్పక పాటిస్తాను. రాముడు ఆడిన మాట తప్పడు' అని శ్రీరాముడు కైకతో అన్నాడు కదా! శ్రీరాముని స్థానంలో నువ్వుంటే అలా మాట ఇస్తావా ? ఎందుకు ?**

జ. 1) తల్లిదండ్రుల కోరికను నెరవేర్చడము పిల్లల ధర్మమని భావించేవాడిని.

2) తండ్రి కోరికను తెలుసుకొని దానికి అనుగుణంగా ప్రవర్తించేవాడిని.

3) ఒక మాటను చెప్పి చేయకపోతే మనమీద ఉన్న నమ్మకాన్ని కోల్పోతామని భావించేవాడిని.

4) శ్రీరామునిలా ఆడిన మాట కట్టుబడి ఉండాలని అనుకునే వాడిని.

**2. కైకకు దశరథుడు ఇచ్చిన రెండు వరాలలో ఒకటి రాముని అరణ్యవాసానికి కారణమయ్యింది కదా! అటువంటి స్థితికి రాముని తీసుకు వచ్చిన కైక స్థానంలో నీవే ఉంటే ఏమి చేస్తావు ?**

జ. శ్రీరామ పట్టాభిషేక వార్తను మంధర కైకకు చెప్పింది. చెప్పుడు మాటలు విని కైక తనకు దశరథుడు ఇచ్చిన రెండు వరాలలో ఒకటి రాముని అరణ్యవాసానికి కారణమయ్యింది. ఆ సమయంలో కైక స్థానంలో నేను ఉన్నట్లైతే ఈ విధంగా ప్రవర్తించి ఉండేదానిని.

1) కైక చెప్పి చెప్పుడు మాటలు వినేదానిని కాదు.

2) మంధర లాంటి చెడ్డవాళ్ళను దూరంగా పెట్టేదానిని.

3) సంసార జీవితంలో కష్టాలు తెచ్చుకొనే దానిని కాదు.

4) శ్రీరామ పట్టాభిషేకానికి నా వంతు సహకారం అందించి యుండే దానిని.

## 3. అరణ్య కాండ

**1. సీతను అపహరించే సమయంలో రావణుడు మారీచుని సాయం తీసుకున్నాడు. నీవు మారీచుని స్థానంలో ఉంటే రావణునికి సాయం చేసేవాడివా ? ఎందుకు ? వివరించు.**

జ. సీతను అపహరించే సమయంలో రావణుడు మారీచుని సాయం కోరాడు. నేను కనుక మారీచుని స్థానంలో ఉంటే నేను ఈ క్రింది విధంగా ప్రవర్తించేవాడిని.

1) భార్యా భర్తలను విడదీయటం పాపం అని చెప్పేవాడిని.

2) రావణునికి రాముని శక్తి యుక్తుల గురించి చెప్పేవాడిని.

3) రావణుని రాముని శక్తి యుక్తుల గురించి చెప్పేవాడిని.

4) ఒకవేళ రావణుడు మంచి మాటలు వినకపోతే ధర్మాత్ముడైన శ్రీరాముడిని శరణుకోరేవాడిని.

5) ప్రాణాలను లెక్కచేయకుండా ధర్మబద్ధమైన జీవితాన్ని గడిపేవాడిని.

# రామాయణం - వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

## 1. బాలకాండ

**1. వాల్మీకి రామాయణ రచనా నేపథ్యం వ్రాయండి. (లేదా) వాల్మీకి రామాయణ రచనకు పూనుకోవడానికి ప్రేరేపించిన పరిస్థితులను వ్రాయండి. (లేదా) వాల్మీకి మహర్షి రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన విధానం గురించి తెలపండి . (లేదా) 'శోకం నుండి శ్లోకం మహా కావ్యమైంది' - దీనిని సమర్థిస్తూ వ్రాయండి.**

**జ. నారదుడు వాల్మీకి ఆశ్రమానికి రావటం :**

ఒకసారి నారద మహర్షి వాల్మీకి ఆశ్రమానికి వచ్చాడు. అపుడు వాల్మీకి నారదునితో ఓ మహర్షీ! అన్నీ మంచి గుణాలు కలవాడు ఎలాంటి అపదలు వచ్చి తొణకని వాడు, ధర్మం తెలిసినవాడు ఆశ్రయించిన వారిని అదుకొనేవాడు, మాట తప్పని వాడు, సకల ప్రాణాలకు మేలు చేసేవాడు, వీరుడు, ధీరుడు, అసూయ లేనివాడు, అందమున్నవాడు. ఇలాంటి శుభ లక్షణాలు కలవాడు ఎవరైనా ఈ లోకంలో ఉన్నాడా? అని ప్రశ్నించాడు. నారదుడు చిరునవ్వు నవ్వి మహామునీ! ఇన్ని లక్షణాలు కలిగిన ఒకే ఒక వ్యక్తి శ్రీరాముడు అని తెలిపి, రామాయణ గాథను సంక్షిప్తంగా వాల్మీకికి వినిపించాడు.

**వాల్మీకి బాధపడటం :**

నారదుడు చెప్పిన రామకథ వాల్మీకి మనసులో నాటుకుపోయింది. దానిని గురించి ఆలోచిస్తూ, గంగానదీ సమీపాన గల తమసానదికి స్నానంచేయడానికి బయలుదేరి వెళ్ళాడు. అక్కడ ఒక చెట్టు కొమ్మపై ముచ్చట గొలుపుతున్న క్రౌంచ పక్షుల జంటను చూశాడు. ఇంతలో ఒక వేటగాడు క్రూర బాణంతో మగపక్షిని చంపాడు. ఆ ఎడబాటును తట్టుకోలేని అడపక్షి తల్లడిల్లిపోయింది. ఆ దృశ్యాన్ని చూసిన వాల్మీకి మనస్సు బాధపడింది. ఆ శోకంలో నుండి "మానిషాద ప్రతిష్ఠాంత్వ..... కామమోహితమ్" అనే శ్లోకం ఆయన నోటి నుండి అప్రయత్నంగా వెలువడింది. వాల్మీకి నోటినుండి ఆ మాటలు సమాన అక్షరాలు గల నాలుగు పాదాలలో లయబద్ధంగా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగించింది.

**బ్రహ్మ వాల్మీకి ఆశ్రమానికి రావటం :**

వాల్మీకి తన శిష్యులతో ఆశ్రమానికి తిరిగి వచ్చాడు. కానీ క్రౌంచపక్షి దారుణ దృశ్యం వాల్మీకి మనస్సు నుంచి వెనుదిరగడం లేదు. ఇంతలో సృష్టికర్త బ్రహ్మ వాల్మీకిని చూడటానికి ఆశ్రమానికి వచ్చాడు. వాల్మీకి బ్రహ్మకు చేయవలసిన శాస్త్రోక్త ఉపచారాలన్నీ చేశాడు. తరువాత వాల్మీకిని బ్రహ్మ ఎదురుగా కూర్చున్నాడు. బ్రహ్మ ఎదురుగా ఉన్నా క్రౌంచపక్షి బాధ వాల్మీకిని వదలడం లేదు. మనసులో 'మానిషాద' శ్లోకమే మళ్ళీ ధ్వనించింది. అన్నీ తెలిసిన బ్రహ్మ చిరునవ్వును చిందిస్తూ ఓ ఋషీశ్వరా! నీవు పలికినది శ్లోకమే. అది నా సంకల్ప ప్రభావం. ఈ ఛందస్సులోనే (అనుష్టుప్) శ్రీరామ చరిత్రను రాయమని వాల్మీకిని బ్రహ్మ అదేశించాడు. నారదుడు స్పష్టంగా వివరింపని రామకథా రహస్యాలు కూడా స్ఫురిస్తాయని, ఈ భూమండలములో పర్వతాలు, నదులు, ఉన్నంతకాలం రామాయణ గాథను జనులు కీర్తిస్తూనే ఉంటారని అశీర్వదించాడు. ఈ విధంగా బ్రహ్మ ఆదేశానుసారం, వాల్మీకి మహర్షి రామాయణ రచనకు శ్రీకారం చుట్టాడు. ఇలా శోకం నుండి శ్లోకం రామాయణ మహా కావ్యానికి కారణమైంది.

**2. దశరథునికి పుత్ర జననం గురించి వ్రాయండి. (లేదా) దశరథునికి చేసిన పుత్రకామేష్ఠి యజ్ఞ ఫలితమేమిటి? (లేదా) "రామ జనన వార్త విని అయోధ్య ఆనంద సంద్రమైంది" వివరించండి.**

**జ. దశరథుని రాజ్యపాలన :**

సరయూ నదీతీరంలో 'కోసల' అనే సుప్రసిద్ధ దేశమున్నది. అందులోని మహానగరం 'అయోధ్య'. ఆ కోసల దేశాన్ని దశరథ మహరాజు పరిపాలిస్తున్నాడు. అతడు సూర్యవంశం వాడు. మహావీరుడు ధర్మపరాయణుడు. ప్రజలను కన్నబిడ్డల వలె చూసుకొనేవాడు. ఇతని పాలనలో కోసల దేశం భోగభాగ్యాలతో విలసిల్లింది. ప్రజలు ధర్మవర్తనులై సుఖ సంతోషాలతో ఉన్నారు.

**పుత్రకామేష్ఠి యాగం :**

దశరథునకు ఎన్ని ఉన్నా సంతానం లేదన్న బాధ ఎక్కువగా ఉంది. సంతాన ప్రాప్తి కోసం అశ్వమేధ యాగం చేయాలనుకున్నాడు. మంత్రి సుమంత్రుని సలహా మేరకు ఋష్యశృంగ మహర్షిని పిలిపించాడు. ఋష్యశృంగ మహర్షి మూడు రోజుల పాటు అశ్వమేధ యాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించాడు. తరువాత దశరథుడు ఋష్యశృంగుని, పుత్రప్రాప్తి కోసం యాగం చేయమని అడిగాడు. దశరథుని అభ్యర్థనను మన్నించిన ఋష్యశృంగుడు పుత్రకామేష్ఠి యాగాన్ని ప్రారంభించాడు. హవిస్సులందుకోవటానికి బ్రహ్మాది దేవతలు, గంధర్వులు, మహర్షులు యజ్ఞశాలలో ప్రత్యక్షమైనారు.

# సంఘటనా క్రమం

**రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటనను అనుసరించి సరియైన క్రమంలో రాయండి.**

## 1. బాల కాండ

1. అ. వనవాస కాలాన్ని తన ఆశ్రమంలో గడపమని భరద్వాజ మహర్షి వారిని కోరాడు.
   ఆ. ఆ నావలో నదిని దాటి వారు అడవిలోకి ప్రవేశించారు.
   ఇ. సాయంత్రానికి సీతారామలక్ష్మణులు భరద్వాజ ఆశ్రమానికి చేరారు.
   ఈ. గంగను దాటడానికి సీతారామలక్ష్మణుల కోసం నావను ఏర్పాటు చేశాడు గుహుడు.

జ) ఈ. గంగను దాటడానికి సీతారామలక్ష్మణుల కోసం నావను ఏర్పాటు చేశాడు గుహుడు.
   ఆ. ఆ నావలో నదిని దాటి వారు అడవిలోకి ప్రవేశించారు.
   ఇ. సాయంత్రానికి సీతారామలక్ష్మణులు భరద్వాజ ఆశ్రమానికి చేరారు.
   అ. వనవాస కాలాన్ని తన ఆశ్రమంలో గడపమని భరద్వాజ మహర్షి వారిని కోరాడు.

2. అ. మిథిలలో అహల్యా గౌతముల పెద్దకుమారుడైన శతానందుడు రామ దర్శనం చేసుకున్నాడు.
   ఆ. దశరథుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గి మీద గుగ్గిలమైనాడు.
   ఇ. ఇచ్చిన మాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయ్యాడు.
   ఈ. నారద మహర్షి ఒకనాడు మునిశ్రేష్ఠుడైన వాల్మీకి ఆశ్రమానికి వచ్చాడు.

జ) ఈ. నారద మహర్షి ఒకనాడు మునిశ్రేష్ఠుడైన వాల్మీకి ఆశ్రమానికి వచ్చాడు.
   ఆ. దశరథుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గి మీద గుగ్గిలమైనాడు.
   అ. మిథిలలో అహల్యా గౌతముల పెద్దకుమారుడైన శతానందుడు రామ దర్శనం చేసుకున్నాడు.
   ఇ. ఇచ్చిన మాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయ్యాడు.

3. అ. ఇంతలో ఒక వేటగాడు క్రూరబాణంతో మగపక్షిని నేల కూల్చాడు.
   ఆ. సమీపంలో ఒక కొమ్మపైన క్రౌంచ పక్షుల జంటను చూశాడు వాల్మీకి.
   ఇ. స్నానానికి నదిలోకి దిగిన వాల్మీకి చుట్టూ వున్న ప్రకృతి అందాలకు పరవశిస్తున్నాడు.
   ఈ. అది నెత్తురోడుతూ విలవిలలాడుతూ ప్రాణాలను విడిచింది.

జ) ఇ. స్నానానికి నదిలోకి దిగిన వాల్మీకి చుట్టూ వున్న ప్రకృతి అందాలకు పరవశిస్తున్నాడు.
   ఆ. సమీపంలో ఒక కొమ్మపైన క్రౌంచ పక్షుల జంటను చూశాడు వాల్మీకి.
   అ. ఇంతలో ఒక వేటగాడు క్రూర బాణంతో మగపక్షిని నేల కూల్చాడు.
   ఈ. అది నెత్తురోడుతూ విలవిలలాడుతూ ప్రాణాలను విడిచింది.

## 2. అయోధ్యా కాండ

1. అ. కైకేయి మాటలకు స్పృహ కోల్పోయాడు దశరథుడు.
   ఆ. వశిష్ఠుని ఆదేశం మేరకు పట్టాభిషేకానికి అనువుగా సీతారాములు ఉపవాస దీక్షను తీసుకున్నారు.
   ఇ. కైకేయి స్వయంగా తెచ్చి యిచ్చిన నారచీరలను సీతారామలక్ష్మణులు ధరించారు.
   ఈ. శ్రీరాముని ఆదేశం మేరకు గుహుడు నావను సిద్ధం చేశాడు.

జ) ఆ. వశిష్ఠుని ఆదేశం మేరకు పట్టాభిషేకానికి అనువుగా సీతారాములు ఉపవాస దీక్షను తీసుకున్నారు.
   అ. కైకేయి మాటలకు స్పృహ కోల్పోయాడు దశరథుడు.
   ఇ. కైకేయి స్వయంగా తెచ్చి యిచ్చిన నారచీరలను సీతారామలక్ష్మణులు ధరించారు.
   ఈ. శ్రీరాముని ఆదేశం మేరకు గుహుడు నావను సిద్ధం చేశాడు.

2. అ. తండ్రి అంత్యక్రియలను భరతుడు నిర్వర్తించాడు.
   ఆ. వశిష్ఠుని ఆజ్ఞ మేరకు దూతలు భరత శత్రుఘ్నులను తీసుకురావడానికి వెళ్ళారు.
   ఇ. ఏడురోజులు ప్రయాణం చేసి ఎనిమిదవనాడు భరత శత్రుఘ్నులు అయోధ్య చేరుకున్నాడు.
   ఈ. మరణించిన దశరథుని దేహాన్ని ఒక తైలద్రోణిలో భద్రపరిచారు.

# లేఖలు

**1. ప్రపంచ దేశాలను వణికిస్తున్న ప్రాణాంతక వైరస్‌ల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తూ మీ సోదరుడికి లేఖ రాయండి.**

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

సోదరుడికి లేఖ

ఏలూరు,

తేది....................

ప్రియమైన సోదరుడు రామారావుకు,

సోదరా ! వైరస్ వల్ల వచ్చే వివిధ రకాల వ్యాధులు మానవ జాతిని తరతరాలుగా పీడిస్తున్నాయి. ఈ వైరస్‌లు సోకిన వ్యక్తులు తుమ్మినా, దగ్గినా పక్కన ఉన్న వారికి వచ్చే ప్రమాదం ఉంది. రోగిని తాకినా, అతని వస్తువుల్ని ముట్టుకున్నా ఈ వైరస్ శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇది ఎంత వేగంగా వస్తుందంటే చేతులు శుభ్రం చేసుకునేలోపే వచ్చేస్తాయి.

ప్రస్తుతానికి ప్రాణాంతక వైరస్‌ల బారిన పడకుండా ఉండాలంటే క్రమంగా సబ్బుతో చేతులు కడుక్కోవాలి. నోటికి మాస్కులు ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలాంటివి ఎన్నో జాగ్రత్తలు పాటించి, క్షేమంగా ఉంటావని, తోటి వారికి తెలియజేస్తావని భావిస్తున్నాను.

ఇట్లు,
మీ ప్రియమైన సోదరుడు,
కె.సుబ్బారావు.

**చిరునామా :**
టి.రామారావు,
s/o శేషయ్య, సి-71,
గాజువాక,
విశాఖపట్నం

**2. నేటి యువత చరవాణులను అతిగా వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలను తెలియజేస్తూ మిత్రునకు లేఖ రాయండి.**

మిత్రుడికి లేఖ

కడప,

తేది....................

ప్రియమైన మిత్రుడు ప్రసాద్‌కు,

మిత్రమా ! మనదేశంలో చరవాణుల వినియోగం రోజు రోజుకి పెరుగుతున్నది. ఉదయం నుంచి రాత్రి నిద్ర పోయే వరకూ యువతీ యువకులు అరచేతిలో చరవాణులను పట్టుకొని పొద్దస్తమానం వాటితోనే సమయం వృధా చేస్తున్నారు. అంతర్జాలం చౌకగా లభించడం వలన ఫేస్‌బుక్, ట్విట్టర్, యానిమేషన్ గేమింగ్, వాట్సప్ వంటి అనేకమైన యాప్‌లను అధికంగా వినియోగిస్తున్నారు. దీని వలన అవసరమైన విషయాలపై నిరాసక్తతను ప్రదర్శించడం, చదువులపై ఏకాగ్రతకు భంగం కలగడం, అశ్లీల అంశాలపై ఆకర్షితులవడం వంటి అనేక దుష్ప్రభావాలకు లోనవుతున్నారు. కళ్ళు, మెదడు, నరాలకు సంబంధించిన వ్యాధులకు లోను అవుతున్నారు.

కాబట్టి నేటి యువత చరవాణులను అవసరమైనంతవరకు సద్వినియోగం చేసుకోవడం చాలా మంచిదని నా అభిప్రాయం. దీనిపై అవగాహన పెంచుకొని తోటి స్నేహితులకు, బంధువులకు తెలియజేస్తావని భావిస్తున్నాను.

ఇట్లు,
వి.రమేష్, 10వ తరగతి
జిల్లా పరిషత్ హైస్కూలు (బోయ్స్)
కర్నూలు.

**చిరునామా :**
కె.ప్రసాద్, 10వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.
కర్నూలు.

**5. మీ పుట్టిన రోజున అనాథ శరణాలయానికి వెళ్ళి జరుపుకొన్న విధానాన్ని మీ మిత్రునికి తెలియజేస్తూ లేఖ రాయండి.**

మిత్రుడికి లేఖ

సత్తెనపల్లి,
తేది...................

ప్రియమిత్రుడు రవిసూర్యకు,

నీ లేఖ అందినది. నేను నా తల్లిదండ్రులు క్షేమంగా ఉన్నాము. నా తల్లిదండ్రులు నా పుట్టినరోజు సందర్భంగా బుధవారం రాత్రి పట్టణంలోని రామలక్ష్మి వృద్ధాశ్రమంలోనికి తీసుకువెళ్ళారు. అక్కడ ఎటువంటి ఆదరణ లేని ఎంతోమంది వృద్ధులను చూశాను. వారికి అన్ని సౌకర్యాలు ఉన్నా ప్రేమాభిమానాలు లేక బాధపడుతున్నారు. పిల్లలు పెరిగి పెద్దావాళ్ళు కావడానికి, విద్యావంతులై ప్రయోజకులుగా ఎదగడానికి కారణమైన వారిని వృద్ధాశ్రమాల్లో వదిలి వేయడం ఎంతవరకు న్యాయమనిపించింది. నేను అటువంటి వారికి ప్రేమతో పండ్లు, కొత్త వస్త్రాలు ఇచ్చాను. ప్రతి సెలవు రోజు వచ్చి వారితో ఆడుకొంటానని, కబుర్లు చెబుతానని చెప్పగానే వారు ఎంతో సంతోషించారు. నీవు కూడ అనాథశరణాలయానికి వెళ్ళి వృద్ధులను పలకరిస్తావని భావిస్తున్నాను.

ఇట్లు,
కె. జ్ఞానేష్
ప్రజ్ఞ టాలెంట్ స్కూలు
సత్తెనపల్లి.

**చిరునామా :**
జి.సూర్య,
s/o వెంకట్రావు,
కాకుమాను మండలం,
గుంటూరు జిల్లా.

**6. పదవతరగతి తర్వాత ఇంటర్మీడియట్‌లో ఏ కోర్సును తీసుకోవాలనే సంశయాత్మక విషయంపై సలహా కోరుతూ మీ మిత్రుడికి లేఖ రాయండి.**

మిత్రుడికి లేఖ

విజయనగరం,
తేది...................

ప్రాణస్నేహితుడైన సుబ్బారావుకు,

నెచ్చెలీ ! ప్రతి విద్యార్థి దశలో పదవతరగతి అనేది కీలకమైన మలుపు అతి కొద్దిరోజుల్లో పాఠశాల చదువును విజయవంతంగా మనమిద్దరము పూర్తిచేసుకోబోతున్నాము. తర్వాత ఏం చేయాలనే దానిపై తీసుకునే నిర్ణయం అన్ని విధాలా ఆలోచించి తీసుకోవాలి. మనం తీసుకొనే ఏ కోర్సు అయినా మన భవిష్యత్తును నిర్ణయించేవిగా ఉంటాయి.

నేను ఎం.పి.సీ తీసుకుంటే ఇంజనీరింగ్ వైపు వెళ్ళి ప్రజలకు ఉపయోగపడే కట్టడాలను కట్టాలని అనుకుంటున్నాను. ఒక వేళ బై.పి.సీ తీసుకుంటే వైద్యరంగంలోకి రాణించి నిరుపేదలకు ఉచిత వైద్య, వసతి కలిపించాలని భావిస్తున్నాను. ఇలా ఏ కోర్సును ఎంపిక చేసుకోవాలనే విషయంపై సందేహంగా ఉంది. దీనిపై నీ విలువైన అభిప్రాయాల్ని తెలియజేస్తావని భావిస్తున్నాను.

ఇట్లు,
నీ ప్రియ మిత్రుడు,
కె.నారాయణ

**చిరునామా :**
ఆర్.సుబ్బారావు,
s/o రామారావు,
గాంధీ రోడ్డు, బొబ్బిలి.

**7. మీ పల్లెటూరు లోని ప్రకృతి అందాలను, మానవ సంబంధాలను మీ మిత్రురాలికి తెలియజేస్తూ లేఖ రాయండి.**

మిత్రురాలికి లేఖ

ద్రాక్షారామం,
తేది..................

ప్రియమైన మిత్రురాలు కీర్తిశ్రీకి,

ప్రియమిత్రమా ! పచ్చపచ్చని పంట పొలాలతో, నిండైన పాడితో, పొలం పనులకు వెళుతున్న రైతులతో మా ద్రాక్షారామం కళకళలాడుతుంది. విశాలమైన ఇళ్ళు, ఇళ్ళ ముందు పచ్చని చెట్లు, పుష్పాల గుబాళింపు, పక్షుల కిలకిలరావాలు, చెరువులో చేపల సందడి మా పల్లెటూళ్ళో దర్శనమిస్తాయి. కల్మషం లేని ఆత్మీయ పలకరింపులు మనల్ని కట్టివేస్తాయి. లేగదూడల విన్యాసాలు, కులవృత్తుల పనితీరు పల్లెసీమకు కొత్త అందాలను అద్దుతాయి. ఇక్కడ ఉండే మనుషుల మధ్య అసూయలు ఉండవు. ఇంకా పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ఆదర్శంగా మెలగుతూ ఉంటారు.
నీవు వేసవి సెలవులకు మా పల్లెటూరును దర్శించి, ఇక్కడి ప్రకృతి దృశ్యాలను ఎంతో ఆసక్తిగా చూసి మానసిక ఆనందాన్ని పొందగలవని ఆశిస్తున్నాను.

ఇట్లు,
నీ ప్రియమిత్రురాలు,
కె.హారిక

**చిరునామా :**
కె.కీర్తిశ్రీ,
D/o సుబ్బారావు,
డాబా గార్డెన్స్,
విశాఖపట్నం.

**8. మీ పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం గూర్చి నీ మిత్రునికి లేఖ వ్రాయుము.**

మిత్రుడికి లేఖ

తిరుపతి,
తేది..................

ప్రియమైన రాజేష్‌కు,

మిత్రమా ! నేటి సమాజంలో మానవ వ్యర్థాలతో పాటు ఎలక్ట్రానిక్ వంటి రకరకాల వ్యర్థాలు కూడ అధికం అవుతున్నాయి. వీటివల్ల పర్యావరణం కలుషితమౌతుంది. ఈ ఉద్దేశ్యంతోనే భారత ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మేము మా పాఠశాలలో ప్రతి శనివారం సాయంత్రం 3 గంటలకు సామూహికంగా పాఠశాల గదులను శుభ్రం చేశాము. పిచ్చిమొక్కలను, పొదలను తొలగించాము. పాఠశాల ఆవరణలో ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించాము. మురుగు కాలువలలో మురికి నీరు పారుదలకు ఆటంకాలు కలిగించకుండా పారిశుధ్య సిబ్బందికి కొంతమంది మా పాఠశాల విద్యార్థులు సహకరించాము. కొన్ని పూలమొక్కలు నాటాము. మా ప్రధానోపాధ్యాయులు గారు పర్యావరణలో భాగంగా ప్లాస్టిక్ సంచులు వాడకం తగ్గించాలని వాటికి బదులు కాగితం సంచులు వాడాలని చెప్పారు. మీ పాఠశాలలో నీవు కూడ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుకుంటున్నాను.

ఇట్లు,
జ్ఞానేష్, 10వ తరగతి,
జిల్లా పరిషత్ హైస్కూలు
తిరుపతి.

**చిరునామా :**
ఎస్.రాజేష్, 10వ తరగతి,
బాలయోగి గురుకులం , కొప్పెర్ల,
విజయనగరం జిల్లా.

**9. విద్యాశాఖకు సంబంధించిన సమాచారం కోసం సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజా సమాచార అధికారి గారికి లేఖ రాయండి.**

సమాచార అధికారికి లేఖ

స్థలం : కాకినాడ,
తేది...................

ప్రజా సమాచార అధికారి గారికి,
కార్యాలయం పేరు : జిల్లా విద్యాశాఖాధికారి,
చిరునామా : కాకినాడ.

సమాచార హక్కు చట్టం ప్రకారం నాతో జరిపే ప్రత్యుత్తరాలన్నియు తెలుగుభాషలో ప్రతి పేజీని ఇవ్వగలరని భావిస్తున్నాను.
గమనిక : ఈ సమాచారం మరో కార్యాలయానికి సంబంధించి నట్టయితే బదలాయించగలరు.

(1) విద్యాశాఖ ప్రైవేటు స్కూళ్ళకు 2019-20 విద్యా సంవత్సరానికి సెలవు వివరాలు, ఇంకను ప్రభుత్వ గుర్తింపు లేని స్కూళ్ళను నడుపుతున్న వారిపై మీరు చేపట్టిన చర్యల వివరాలను తెలిపే అధీకృత ప్రతులు.

(2) ప్రస్తుత డి.ఇ.ఓ వారు విధులు చేపట్టిన తరువాత తనిఖీ చేసిన స్కూళ్ళ వివరాలను తెలియజేయు మరియు తనిఖీ సందర్భంలో వ్రాసిన రిపోర్టుల కాపీల నకళ్ళు. (ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్ళు)

పైన కోరిన సమాచారమంతయు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కోరుచున్నాను.

విస్వసనీయ,
పి. సాంబశివరావు,
డోరు నెం.17/7/8-1,
భానుగుడి వెనుక,
కాకినాడ.

**10.ఎ.టి.యం మిషన్ నందు జరిగిన నగదు లావాదేవీల గురించి సంబందిత బ్యాంక్ అధికారికి లేఖ రాయండి.**

బ్యాంక్ అధికారికి లేఖ

గోరంట్ల,
తేది...................

గౌరవనీయులైన గోరంట్ల ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ గారికి,

ఆర్యా !

నా పేరు అయినంపూడి వెంకటనారాయణ ఎకౌంట్ నెం.069610100080003. నేను 08-10-2020న సాయంత్రం 5 గంటలకు పట్టాభిపురం ఆంధ్రాబ్యాంక్ ఎ.టి.యం మిషన్ నందు డెబిట్ కార్డు ద్వారా పదివేల రూపాయలు తీసుకోవటానికి ప్రయత్నించాను. కానీ నాకు ఎ.టి.యం. మిషన్ నందు డబ్బు రాలేదు. డబ్బులు మాత్రం నా ఖాతా నందు తీసివేయబడ్డాయి. అందువలన దయచేసి నా ఖాతాకు సంబంధించిన లావాదేవీలను పరిశీలించి నా డబ్బులు ఖాతాలో ఉంచగలరని మనవి.

ఇట్లు,
తమ విధేయుడు
ఎ.వెంకట నారాయణ,
ఎకౌంట్ నెం. 069610100080003,
చరవాణి నెంబర్ : 9440024365

# సంభాషణలు

**1. 'గోరంత దీపాలు' కథానికలో రైలు ప్రయాణంలో వృద్ధుడికి పెద్ద మనిషికి జరిగిన సన్నివేశాన్ని రూపంతో వ్రాయండి.**

(రైలు పెట్టెలో వృద్ధుడు, పెద్ద మనిషి ప్రక్కప్రక్కన కూర్చొని ఉన్నారు. పెద్ద మనిషి ఏదో పత్రిక చదువుతుంటాడు)

వృద్ధుడు : (పెద్దమనిషిని చూసి) అరే! ఈ పెద్దమనిషి తెలుగు పత్రిక ఏదో చదువుతున్నాడు. ఈయన తొందరగా చదివి మనకిస్తే బాగుంటుంది. కానీ ఈయన పత్రికలో తలకాయ పెట్టి తీవ్రంగా చదువుతున్నాడు. ఈయన చదవడం ఎంతసేపటికి అవుతుందో ? నాకెప్పుడు ఇస్తాడో ? అయితే ఈ లోపు నేను కూడా తొంగి తొంగి చదివితే పోలా ? (మనస్సులో అనుకున్నాడు)

పెద్దమనిషి : ఏంటండీ ? మీరు తల అలా అడ్డం పెట్టి నా పత్రిక చదువుతారు. మీరు కూడా ఒక పత్రిక కొనుక్కొని చదువుకోవచ్చుగా ?

వృద్ధుడు : అబ్బే లేదండి. ఊరికినే ఏదో అలా చూశాను లేండి. (కంగారు పడి ఎటో చూస్తున్నట్లు నటించాడు). (మళ్ళీ పెద్దమనిషి పత్రికలో మునిగిపోతాడు. వృద్ధుడు మళ్ళీ చూస్తాడు).

పెద్దమనిషి : ఏమండీ ! తెలుగుదేశంలో ఏ ప్రాంతంవారో గానీ మీకు తెలుగంటే వీరాభిమానం అనుకుంటా. మీరు నా చేతిలో ఉన్న తెలుగు పత్రికను తొంగి తొంగి చూసి మరీ చదువుతున్నారు.

వృద్ధుడు : అబ్బే లేదండి ! (అంటూ మోమాటపడతాడు)

పెద్దమనిషి : ఫరవాలేదులెండి. ప్రక్కవాడి చేతిలో మన భాషా పత్రిక కనబడితే ఎవరికైనా ఆ అభిమానం ఉంటుంది. మీకు చదవాలనే ఆత్రుత ఎక్కువగా ఉన్నట్టు ఉంది. ముందు మీరు చదివిన తర్వాత నాకు ఇవ్వండి. ఆ తర్వాత నేను చదువుతాను.

వృద్ధుడు : థ్యాంక్స్ అండి ! నా ఆత్రుతను అర్థం చేసుకొని పత్రిక ఇచ్చినందుకు. అరగంటలో చదివి మీకు ఇచ్చేస్తాను.

పెద్దమనిషి : పెద్దమనిషి ఇంతలో చక్కగా నిద్రపోయాడు.

**2. శివాజీ, సోన్‌దేవుడికి జరిగిన సన్నివేశాన్ని సంభాషణా రూపంలో వ్రాయండి.**

శివాజీ – సోన్‌దేవుల సంభాషణ

సోన్‌దేవుడు : ప్రణామాలు మహారాజా !

శివాజీ : ఆ........ సోన్‌దేవా ! కళ్యాణ దుర్గాన్ని జయించిన నీకు ఇదిగో నా బహుమానం అందుకో (బహుమానాన్ని అందుకున్నాడు)

సోన్‌దేవుడు : మహారాజా ! కళ్యాణదుర్గాన్ని జయించడంతో పాటు అక్కడి సర్దార్‌లను, రాణివాసపు స్త్రీలను బంధీగా తెచ్చాను ప్రభూ !

శివాజీ : (కోపంతో) సోన్‌దేవా ! ఏంటీ రాణి వాసపు స్త్రీలను బంధీగా తెచ్చావా ? హైందువుడు ఎవడైనా ఇలా బంధించి తెస్తాడా ! నా ఆజ్ఞ నీకు తెలియదా? ప్రాణాలతో ఉండాలనకోవడం లేదా? నీ గర్వాన్ని నేను ఏంతమాత్రం సహించను.తక్షణం వారి బంధనాలు తొలగించి సభలోనికి తీసుకొనిరా!

సోన్‌దేవుడు : (ఆత్రుత పడుతూ). చిత్తం మహారాజా! (అంటూ) వారి బంధనాలు తొలగించి సభలో ప్రవేశపెట్టాడు. ప్రభూ! విజయోత్సాహములో వారిని బంధించి తీసుకువచ్చావే తప్ప, వారి మీద నాకు ఎటువంటి చెడు ఆలోచన లేదు. మీ ఆజ్ఞ అతిక్రమించాలనే సాహసం నాకు లేదు, మీ పాదాల మీద ఒట్టు.

శివాజీ : (కొంత శాంతించి) తప్పు చేశావ్ సోన్‌దేవా! స్త్రీలను గౌరవించాలి. వారిని అవమానించ కూడదు. నా సైన్యాధిపతులు ఈ విషయాన్ని బాగా గ్రహించాలి. ఈ విషయంలో నీ దోషం లేదని గ్రహించి ఈసారికి నిన్ను క్షమించి వదిలేస్తున్నాను. ఇకముందు ఇటువంటి పొరబాట్లు రానీయకుండా చూసుకో!

సోన్‌దేవుడు : చిత్తం మహారాజా! ఇటువంటి పొరబాట్లు ఇక జరగకుండా చూసుకుంటా !

# కరపత్రాలు

1. 'అమ్మ ఒడి - ఆశల ఒడి' ఆవశ్యకతపై ఒక కరపత్రాన్ని రూపొందించండి.

**అమ్మ ఒడి - ఆశల ఒడి**

ఓ తల్లులారా !

"మా లాంటి కష్టాలు మా పిల్లలు పడకూడదు. వారిని ఉన్నతంగా చదివించాలి. వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి" అని సగటు తల్లిదండ్రులు ఆలోచిస్తుంటారు. అయితే కొందరు బిడ్డలను చదివించాలనే కోరిక ఉన్నా, సామాజిక, ఆర్థిక పరిస్థితుల కారణంగా మధ్యలోనే బడి మానిపించేస్తున్నారు. బాగా ఖరీదైపోయిన కార్పోరేట్ విద్య కారణంగా వారి కలలు కల్లలుగానే మిగిలిపోతున్నాయి. పేదింటి పిల్లలకు చదువు అందని ద్రాక్షగా మారుతోంది. ఈ కారణంగా పిల్లలను బడికి పంపే తల్లుకు భరోసానివ్వాలనే సత్సంకల్పంతో మన రాష్ట్ర ప్రభుత్వం 'అమ్మ ఒడి' పథకానికి శ్రీకారం చుట్టింది. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

ఈ పథకంలో క్రింద రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూళ్ళు ఒకటి నుంచి పదోతరగతి వరకు చదువుకునే విద్యార్థుల తల్లులకు, సంరక్షకులకు ప్రతి ఏటా 15 వేల రూపాయలు ఇస్తున్నది. ప్రతి తల్లి తన పిల్లలను సంతోషంగా పాఠశాలకు పంపడానికి, బాలల భవిష్యత్తుకు మంచి పునాది ఏర్పాటు చేయడమే. ఈ పథకం లక్ష్యం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా కూడా ఒక్కరికి మాత్రమే పథకం వర్తిస్తుంది. ప్రభుత్వం జారీ చేసిన తెల్లరేషన్ కార్డు కుటుంబానికి కచ్చితంగా ఉండాలి. లబ్ధిదారులకు లేక తల్లి చెల్లుబాటు అయ్యే ఆధార్‌కార్డు ఉండాలి. విద్యార్థులకు కనీసం 75 శాతం హాజరు కలిగి ఉండాలి. గ్రామ వాలంటీర్లు సచివాలయ వ్యవస్థ ద్వారా విద్యార్థులు, లబ్దిదారులను గుర్తిస్తారు. కాబట్టి ఈ విషయాలన్నీ తెలుసుకొని ప్రతి పేద తల్లి అమ్మఒడి సాయం అందుకొని మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ గారికి కృతజ్ఞతలు తెలియజేయగలరని భావిస్తున్నాము.

ఇట్లు,
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి,
ఆంధ్రప్రదేశ్

2. మహిళల పట్ల చూపుతున్న వివక్షలను, వారి మీద జరుగుతున్న దాడులను ఖండిస్తూ మహిళలందరూ ధైర్యంగా మెలగాలని తెలియజేసేలా ఒక కరపత్రాన్ని తయారుచేయండి.

**మహిళా ! ఓ మహిళా !**

ఓ భారత మహిళామణులారా !

నీలోని నిజాలు నీవు తెలుసుకోవలసిన అవసరమున్నది. ప్రతి స్త్రీకి భారతదేశంలో సమున్నతమైన గౌరవము ఉన్నది. నవమాసాలు బిడ్డల్ని పెంచి పోషించి తల్లి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటుంది. వెంట వుండేది భార్య. ఆప్యాయతానురాగాలు పంచేది సోదరి. వీళ్ళంతా మహిళలే. అటువంటి మహిళల గూర్చి "ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారు." అంటూ భారతీయ సమాజం ప్రాధాన్యతను ఇచ్చింది. నేడు ఆధునిక సమాజంలో స్త్రీకి మహిళల పరిస్థితి దయనీయంగా ఉంది. దానికి ఎన్నో కారణాలు లేకపోలేదు.

నేటి మహిళలు తాము పని చేసే కార్యాలయాల్లో, పరిశ్రమల్లో వివక్షకు గురవుతున్నారు. అసభ్యకరమైన మాటలతో వేదన చెందుతున్నారు. కొన్ని చోట్ల రకరకాల దాడులకు గురౌతున్నారు. కాబట్టి మహిళలు విద్యావంతులై ధైర్యవంతులుగా ఉంటే వీటిని ఎదుర్కోవచ్చు. పిరికి వాళ్ళుగా స్త్రీలు ఉండకూడదు. ఆత్మరక్షణ కోసం కరాటే వంటి విద్యలను మహిళలు తప్పనిసరిగా నేర్చుకోవాలి. అన్యాయం జరిగిన తోటి స్త్రీలకు మనం అండగా నిలవాలి. అందుకోసం మనం ధైర్యంతో నిలవాలి. ధైర్యమే మనకు శ్రీరామరక్ష. స్త్రీజాతి అభివృద్ధి కోసం మనమంతా చేయి చేయి కలిపి పోరాడుదాం.

ఇట్లు,
అమరావతి మహిళాభివృద్ధి సమితి.
ఆంధ్రప్రదేశ్

# సూక్తులు - నినాదాలు

**ఈ క్రింది ప్రశ్నలకు సృజనాత్మకముగా జవాబులు వ్రాయండి.**

**(1) స్త్రీల పట్ల మనం ఎలా వ్యవహరించాలో, మన బాధ్యతలు ఏమిటో తెలిపేలా నినాదాలు - సూక్తులు వ్రాయండి.**

సూక్తులు :

1. తల్లిని మించిన దైవం లేదు.
2. స్త్రీ ఓర్పులో భూమాతవంటిది.
3. పరస్త్రీలను తల్లిగా చూడాలి.
4. త్యాగమూర్తికి మొదటిపదం మహిళ.
5. మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మహిళ.
6. పరిపూర్ణమైన సంస్కారం స్త్రీలను గౌరవించడములో ఉంది.
7. స్త్రీలు భారతీయ సంస్కృతికి ప్రతిబింబంలాంటివారు.
8. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు ఆనందిస్తారు.
9. ఇంటిని ఇల్లాలు - కంటిని రెప్పలు కాపాడతాయి.
10. సృష్టికి మూలం స్త్రీ - ప్రేమకు పెన్నిధి స్త్రీ
11. స్త్రీలు అబలలు కాదు - సబలలనే.
12. స్త్రీలే జాతి రత్నాలు - స్త్రీలే ఆణిముత్యాలు
13. స్త్రీలను అవమానపరచడం - జాతికే అవమానం
14. అమ్మలేని జీవితం - అనాథ జీవితం
15. ప్రతి మానవుడికి మొదటి గురువు తల్లి
16. స్త్రీ విద్య ప్రగతికి సోపానం.

**నినాదాలు :**

1. స్త్రీ సమాజాన్ని గౌరవిద్దాం - దేశాన్ని బాగుచేద్దాం.
2. మహిళలను గౌరవించు - మన్ననలు పొందు.
3. మహిళలను చూడు - ఆమెలో అమ్మను చూడు.
4. స్త్రీలకు రక్షణ కావాలి - స్త్రీలను బాధించేవారికి శిక్షలు పెరగాలి.
5. అమ్మ లేకుంటే దృష్టి లేదు - అమృతనం లేకుంటే మనుగడలేదు.
6. స్త్రీల సంతోషం - సంపదలకు స్వాగతం.
7. వట్టి మాటలు కట్టిపెట్టు - మహిళల రక్షణకు ఒట్టుపెట్టు
8. స్త్రీలను గౌరవించడమంటే మిమ్మల్ని మీరు గౌరవించుకోవడమే.
9. స్త్రీ అబల కాదు సబల.
10. స్త్రీలపై పురుషుల లైంగిక వేధింపులు నశించాలి.
11. ప్రతి మనిషి ఒక తల్లి బిడ్డ.
12. స్త్రీలను పూజిస్తే దేవతలను పూజించినట్లే

**(2) 'జానపదుని జాబు' - పాఠం ఆధారంగా కొన్ని నినాదాలు, సూక్తులు రాయండి.**

సూక్తులు :

1. కన్నతల్లి ఉన్న ఊరు స్వర్గం కన్నా గొప్పవి.
2. దేశ ప్రగతికి గ్రామాలే ప్రతీకలు.
3. దేశానికి గ్రామాలే గుండెకాయలవంటివి.
4. రైతే దేశానికి వెన్నెముక.
5. పల్లెల్లో వెలుగు నింపాలి - అదే మన కర్తవ్యం.
6. దేశ సౌభాగ్యానికి గ్రామాలు పట్టుకొమ్మలు.
7. మన గ్రామాలను ప్రగతి పథంలో నడపాలి, నడిపించాలి.
8. పల్లెలు అన్నం పెట్టే తల్లులు.
9. పల్లెను మరిచినోడు, తల్లిని మరచినోడు కృతఘ్నులే.

**(3) మూగ జీవాలను రక్షించాలని కోరుతూ కొన్ని నినాదాలు వ్రాయండి.**

1. మూగ జీవాలను కాపాడండి. - కారుణ్య భావాన్ని చాటండి.
2. పక్షులను వేటాడవద్దు - వన్య ప్రాణులను నశింప చేయవద్దు
3. పక్షులను రక్షించండి - పర్యావరణాన్ని కాపాడండి
4. అడవులను నరకవద్దు - ప్రాణులను చంపవద్దు
5. రంగురంగుల పక్షులు - అడవికి సోయగాలు
6. వన్యప్రాణుల హింసవద్దు - శాంతిమంత్రమే ముద్దు
7. పక్షుల కిలకిలరావాలు - ప్రకృతికి సరాగాలు
8. పక్షి జాతిని కాపాడండి - మానవత్వాన్ని చాటండి
9. వన్యప్రాణులను ప్రేమించు - పక్షులకు స్వేచ్ఛ ప్రసాదించు
10. వన్యప్రాణి సంరక్షణ - అదే మన తక్షణ కర్తవ్యం

**(4) బడి పిల్లలందరూ బడికి వెళ్ళి చదువుకోవాలని సందేశమిచ్చేలా నినాదాలు వ్రాయండి.**

1. పిల్లలు బడికి - పెద్దలు పనికి
2. పనికి ఎందుకు తొందర - చదువుకో ముందర
3. బాల కార్మికులు కాకండి - బడి పిల్లలుగా చేరండి
4. చదువుకోవడం పిల్లల హక్కు - వారికి సదుపాయాలు కల్పించడం పెద్దల బాధ్యత
5. బడిలో చదువే - బాలల బంగారు భవిత
6. బడిలో చదువుకో - జీవితాన్ని మలచుకో
7. అమ్మ ఒడి మొదటి బడి - రెండవ ఒడి పాఠశాల
8. చదువుకున్న పిల్లవాడు - నిజమైన జ్ఞానవంతుడు
9. బాల్య వయస్సులో చదువుకో - యుక్త వయస్సులో హాయిగా సంపాదించుకో
10. విద్యరాని వాడుగా ఉండకు - వింత పశువుగా మారకు

**(5) స్త్రీ సమస్యను ప్రతిబింబేలా మహిళా ఉద్యమాలపై నినాదాలు రాయండి.**

1. సమావేశంలో స్త్రీలకు పురుషులతో సమానంగా గౌరవం లభించాలి.
2. స్త్రీలకు పురుషులతో సమాన హక్కులు కావాలి.
3. మగువల చదువు - ప్రగతికి మదుపు
4. మహిళలపై పురుషుల అత్యాచారాలు నశించాలి.
5. స్త్రీకి సమాజంలో రక్షణ, గౌరవం, స్వేచ్ఛ కావాలి.
6. వరకట్న పిశాచాన్ని అంతం చేయాలి.
7. వరకట్న వేధింపులు నశించాలి.
8. చట్టసభలలో స్త్రీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి.
9. మగువ కన్నీరు ఇంటికి అరిష్టం.

# వ్యాసాలు

## విద్యార్థుల కోసం వెబ్‌సైట్

### 'విద్యాలక్ష్మి'

(విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఋణాల కోసం)

న్యూఢిల్లీ, ఆగస్టు 20, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, విద్యా రుణాల కోసం కేంద్రం www.vidyalakshmi.co.in అనే వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్నట్లు ఆర్థిక శాఖ ప్రకటనలో తెలిపింది. సింగిల్ విండో పద్ధతిలో విద్యారుణాలను అందించేందుకు రూపొందించిన మొట్టమొదటి వెబ్‌సైట్ ఇది. ప్రధానమంత్రి విద్యా లక్ష్మీ కార్యక్రమం ద్వారా విద్యారుణాలు, ఉపకార వేతనాలను ఐటీ ఆధారిత, విద్యార్థి అనుకూల సమాఖ్య ద్వారా పర్యవేక్షిస్తామని 2015-16 బడ్జెట్ ప్రసంగంలోనే ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించారు. దానిని అమలుచేసేందుకు, ఆర్థిక భారం కారణంగా ఏ విద్యార్థీ చదువును అర్ధాంతరంగా ఆపేయకూడదనే ఉద్దేశంతో ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్నట్లు రూపొందించింది. ఆర్థిక శాఖ, ఉన్నత విద్య, మానవ వనరుల శాఖ, భారతీయ బ్యాంకుల సంఘం పర్యవేక్షణలో ఈ వెబ్‌సైట్ పనిచేస్తుంది.

ఇందులో వివిధ బ్యాంకుల్లో ఇచ్చే విద్యారుణాలు సమాచారం, లోన్ అప్లికేషన్స్ సమాచారం పూర్తిగా అందుబాటులో ఉంటాయి. వివిధ రకాల బ్యాంకుల్లో రుణాల కోసం దరఖాస్తు చేసుకొనే వెసులుబాటు ఉంది. రుణాల ప్రక్రియ ఎంతవరకూ వచ్చిందో తెలుసుకునే సదుపాయం కూడా ఉంది. తమ సందేహాలు నివృత్తి చేసుకునేందుకు ఈ మెయిల్ ద్వారా కూడా సంప్రదించవచ్చు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బి.ఓ.బి, బ్యాంక్ ఆఫ్ ఇండియాతో కలిసి ఐదు బ్యాంకులు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి. ఇప్పటివరకూ 13 బ్యాంకుల్లోని 22 విద్యా రుణ పథకాలు ఇందులో నమోదయ్యాయి.

### 'కరోనా వైరస్'

వైరస్ అంటే లాటిన్ భాషలో విషం అని అర్థం. ఇది సూక్ష్మాతి సూక్ష్మమైన జీవులే కాని అత్యంత శక్తివంతమైనవి. గాలి ద్వారా పెను వేగంతో ఈ వైరస్ జంతువులు, పక్షుల్లో చేరి వాటి నుంచి మనుషులకు వస్తుంది. ఇప్పుడు ప్రపంచాన్ని వణికిస్తున్న కొత్త వైరస్ కరోనా (కోవిడ్ - 19) చైనాలోని వూహాన్ ప్రాంతంలో ఈ వైరస్ మొదటి కేసు నమోదైంది. అయితే ఇది సముద్ర ఉత్పత్తుల మార్కెట్ నుంచి వ్యాపించినట్లు భావిస్తున్నారు. ఈ వైరస్, బాధిత జీవితాల్లో ఇప్పటికే భారత్ సహా అనేక దేశాల పేర్లు చేరాయి.

కరోనా వైరస్ లక్షణాలు : కరోనా వైరస్ జంతువుల్లోను, జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందుతుంది. గాలి ద్వారా ఇతర ఇతరులకు సోకుతుంది. ఈవైరస్ సోకినట్లయితే శ్వాసపరమైన ఇబ్బందులు ఏర్పడతాయి. ఆయాసం వస్తుంది. ఛాతిలో నొప్పిగా ఉంటుంది. రెండోదశలో దగ్గు, జ్వరం వస్తుంది. మూడో దశలో అది పూర్తి రక్తహీనతగా మారుతుంది. అప్పటికి నివారించలేకపోతే శ్వాసకోశ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని ప్రాణం పోతుంది. వ్యాధి సోకిన రోజులు వైద్యశాలలో చేరి 14 రోజులపాటు ఇంకు బేటర్‌లో ఉంటే ఈ వ్యాధి నుంచి బయట పడవచ్చు.

కరోనావైరస్ బారినపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు :

కోవిడ్ -19 గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి విస్తరించే అవకాశం ఉంది కాబట్టి దగ్గొచ్చినా, తుమ్మొచ్చినా శుభ్రమైన గుడ్డ అడ్డుపెట్టుకోవాలి. చైనా, దాని సరిహద్దు దేశాల నుంచి వచ్చేవారికి కరచాలనం ఇవ్వడం, కౌగిలించుకోవడం వంటివి చేయరాదు. ఎప్పటికప్పుడు సబ్బుతో కాళ్ళు, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ముక్కు, నోటిని కప్పి ఉంచే మాస్కులు ధరించాలి. మనచుట్టూ ఉన్న పరిసరాలను వీలైనంత శుభ్రంగా ఉంచాలి. ఇలాంటి జాగ్రత్తలు పాటించి సర్వ మానవ శ్రేయస్సును కోరుకుందాం.

### 'దిశచట్టం'

నేటి సమాజంలో పురుషులకు ధీటుగా పోటీ ప్రపంచంలో నిలబడుతున్నా మహిళ ఎక్కడో ఒక చోట నిత్యం హింసకు గురవుతూనే ఉంది. మహిళలపై లైంగిక దాడులు, దౌర్జన్యాలు వంటివి రోజు రోజుకి పెరుగుతూనే ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు లైంగిక వేదింపులకు గురవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

దిశచట్టం :- కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిర్భయ చట్టం ప్రకారం నిర్భయ కేసులో దోషికి జైలు, మరణ దండన శిక్ష విధించినా, ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు బాలలపై అత్యాచారాలకు పాల్పడితే కఠిన శిక్షలు, చివరకు మరణశిక్ష కూడ విధిస్తుంది. ఈ చట్టాన్ని 2019 డిసెంబర్ 13న ఆమోదించింది. మహిళలకు సామాజిక, డిజిటల్ మాధ్యమాల ద్వారా వేధించినా, లైంగిక కోరికలు తీర్చాలని ఒత్తిడి చేసినా, ఆయా మాధ్యమాల్లో వారిని కించపరిచేలా వ్యవహరించినా, పోస్టులు చేసినా కఠిన శిక్షలు ఈ చట్టం ద్వారా విధిస్తారు. ఈ చట్టం అమలు కోసం జిల్లాకో న్యాయస్థానం, దిశ మొబైల్ యాప్, దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారు.

ప్రభుత్వం ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఇద్దరు ప్రత్యేక అధికారులను నియమించింది. స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఐ.ఏ.ఎస్ అధికారిణి కృతికా శుక్లా, కర్నూలు ఎ.ఎస్.పి గా పనిచేస్తున్న ఐపిఎస్ అధికారిణి దీపికాలను ప్రత్యేక అధికారులుగా నియమించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'సైబర్ మిత్ర' పేరుతో వాట్సాప్ నెంబర్ 9121211100కు నేరుగా ఫిర్యాదు చేసేలా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇకనుంచి ఏ అత్యాచార కేసు నమోదైనా 14 రోజుల్లో దర్యాప్తు, విచారణ పూర్తి చేసి, సరైన సాక్ష్యాధారాలు ఉంటే దోషులకు కేసు నమోదైనప్పటి నుంచి 21 రోజుల్లో ఉరిశిక్ష అమలు చేస్తారు. కాబట్టి ఈ అమాను చర్యలను నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులపైనే కాదు సభ్య సమాజం పైనా ఉంది.

## 'డిజిటల్ ఇండియా'

**ఉపోద్ఘాతము :** భారత దేశంలో సమాచార సాంకేతిక రంగ ప్రయోజనాలను సామాన్య ప్రజలకు కూడ ఉపయోగ పడటానికి కేంద్ర ప్రభుత్వము ప్రారంభించిన పథకము డిజిటల్ ఇండియా దేశవ్యాప్తంగా డిజిటల్ టెక్నాలజీని విస్తరించి సామాజిక, ఆర్థిక ప్రగతిని సాధించడంతో పాటు పౌరులు సంపూర్ణ సాధికారతను సాధించాలన్నది ఈ కార్యక్రమ లక్ష్యం. దీనిని మన ప్రధాని నరేంద్రమోది 2015 జులై 1న ప్రారంభించారు.

**డిజిటల్ ఇండియా :** భారతదేశం డిజిటల్ యుగంలోకి ప్రయాణం కొన్ని దశాబ్దాల క్రితమే ప్రారంభమైనది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సేవలన్ని ఏకీకృతం చేస్తూ ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వశాఖలు, విభాగాలు, అనేక ఇతర సంస్థలు ఇందులో భాగస్వామ్యం పొందాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఈ కార్యక్రమాన్ని సమన్వయ పరుస్తుంది. కీలకమైన మూడు అంశాలతో డిజిటల్ ఇండియా కార్యక్రమం అభివృద్ధి చెందుతుంది. 1. ప్రతి పౌరుడికి డిజిటల్ మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలి. 2. డిమాండ్‌కు తగ్గట్టుగా ఎలక్ట్రానిక్స్ మాధ్యమంలో ప్రభుత్వ, పాలన సేవలు అందించాలి. 3. దేశ వ్యాప్తంగా పౌరులందరికి డిజిటల్ సాధికారతను కల్పించాలి.

డిజిటల్ ఇండియా ద్వారా అందుబాటులోకి వచ్చే సేవలు : దేశ వ్యాప్తంగా 2.5 లక్షల గ్రామీణ ప్రాంతాల్లో బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ ద్వారా సేవలందించాలి. మొబైల్ కనెక్టివిటీ, మొబైల్ గవర్నెన్స్ సేవలు చేకూరాలి. 2020 నాటికి ఎలక్ట్రానిక్ దిగుమతులు పూర్తిగా నిలుపుదల చేయాలి. 2.5 లక్షల పాఠశాలలు, అన్ని విశ్వవిద్యాలయాలలో వైఫై సేవలు అందించాలి. అన్ని ప్రభుత్వ సేవలు ఎలక్ట్రానిక్ విధానంలో అందించాలి. విద్య, ఆరోగ్యం బ్యాంకింగ్ రంగాల్లో ఐటీ సేవలను వినియోగించే దేశాల జాబితాల్లో భారత్ మొదటి స్థానంలో ఉండాలి.

ముగింపు :- దేశంలో యువత డిజిటల్ ఇండియా ప్రయోజనాలను చక్కగా వినియోగించుకోవాలి. మనదేశం నేడు డిజిటల్ వినియోగదారులున్న మూడవ అతిపెద్ద దేశం. ఈ డిజిటల్ ప్రోత్సాహంతో ఇమిడి ఉన్న వివిధ దశలు మన ఆర్థిక వ్యవస్థను 2025 నాటికి అభివృద్ధి మార్గంలోకి తీసుకొస్తుందని అనడంలో సందేహం లేదు.

## 'కృత్రిమ మేధస్సు'

ప్రపంచంలోనే అత్యంత తెలివైన జీవి మనిషి. జ్ఞాపకాలను గుర్తుంచుకోవడం, నెమరు వేయగలగడం, సమస్యలను పరిష్కరించడం వంటి సామర్థ్యాల సమాహారమే మనిషి మేధస్సు. దీనికి ప్రతిసృష్టే కృత్రిమ మేధస్సు ఏ పరికరం దాని పర్యావరణాన్ని గ్రహించి లక్ష్యాన్ని సాధించేందుకు తోడ్పడుతుందో దానిని 'కృత్రిమ మేధస్సు' లేదా 'యంత్ర మేధస్సు' అని అంటారు. ఇది మానవులు మరియు ఇతర జంతువులు యొక్క సహజ మేధస్సు వలె ప్రదర్శించబడుతుంది. ఆలోచించడం, అర్థం చేసుకోవడం వంటి మానవ సామర్థ్యాలను యంత్రాలకు కల్పించడమే లక్ష్యంగా ఈ కృత్రిమ మేధస్సులను శాస్త్రవేత్తలు సృష్టిస్తున్నారు.

కృత్రిమ మేధస్సు - ప్రత్యేకతలు :- కంప్యూటర్లు కేవలం కోడ్ భాషలను మాత్రమే అర్థం చేసుకుంటాయి. ప్రస్తుతం వాటిని కృత్రిమ మేధస్సు సహాయంతో వివిధ భాషలను అర్థం చేసుకుని, సంభాషించేలా తీర్చిదిద్దుతున్నారు. సముద్రతీరంలో చమురు తవ్వకాలు, బొగ్గు గనులు వంటి ప్రమాదకర వాతావరణంలో మానవ వనరులకు కృత్రిమ మేధతో కూడిన యంత్రాలు ప్రత్యామ్నాయాలవుతున్నాయి. వైద్యరంగంలో కొన్ని రకాల వ్యాధులను గుర్తించేందుకు దీనిని ఉపయోగిస్తున్నారు. అక్షరాల ఆకృతిని అర్థం చేసుకొని, ఎలా రాసినా చదవగలిగే స్క్రిప్టును ఎడిటింగ్ చేయగలిగే సామర్థ్యం దీనికి ఉంది. మానవుల జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయి. పరిశ్రమల్లో ఉత్పాదకత ఇనుమడిస్తుంది. కాల్ సెంటర్లలో కృత్రిమ మేధ బాగా ఉపయోగపడుతుంది.

ఈ కృత్రిమ మేధస్సు సర్వమానవాళికి ఎంతో మేలు చేస్తున్నాయి. అదేవిధంగా మానవ సంబంధాలు తగ్గటం, ఉద్యోగాల కొరత, డేటా చౌర్యం వంటి దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి.

## పర్యావరణం - ప్లాస్టిక్

ప్రకృతిలో సమాజసిద్ధంగా లభించే పదార్థ అణువులతో కాకుండా కృత్రిమంగా తయారుచేసే అణుపుంజాలతో నిర్మితమయ్యే పదార్థమే. ప్లాస్టిక్. ఇది అందుబాటులోకి వచ్చాక వస్తువుల తయారీ అధికమైనది. కంప్యూటర్ నుండి గడియారం వరకు, జెట్ విమానాల నుండి జుట్టుకు పెట్టుకునే క్లిప్‌ల వరకు అంతా ప్లాస్టిక్‌మయం. ప్రతి చిన్నదానికి ప్లాస్టిక్‌ను విరివిగా వినియోగిస్తున్నాం. మొదటిసారిగా 1907లో ఫినాల్, ఫార్మాల్డిహైడ్‌ల సమ్మేళనంతో ప్లాస్టిక్ ఉత్పత్తిచేశారు. ఆ తర్వాత వివిధ రకాల ప్లాస్టిక్‌లను రూపొందించారు.

ప్లాస్టిక్ కబంధ హస్తాల్లో భూగోళం : ప్లాస్టిక్ కవర్లను తయారు చేయడంలో కనీస నిబంధనలు పాటించక పోవడంతో మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవడానికి లక్షల సంవత్సరాలు పడుతుంది. దీంతో మట్టి మాత్రమే కాదు భూమిలోకి. ఇంకే నీరు సైతం కలుషితమవుతుంది. దేశ వ్యాప్తంగా సంవత్సరానికి 300 వేల టన్నుల క్యారీ బ్యాగులు, వాటర్ బాటిళ్ళు, టీ కప్పులు వాడుతున్నారని ప్లాస్టిక్ నిషేధ నిపుణులు చెబుతున్నారు.

మనిషి తన సౌకర్యం కోసం తయారు చేసుకున్న ఈ పదార్థం అతనికే కాకుండా పర్యావరణానికే ముప్పుగా పరిణమించింది. ఇటీవల కాలంలో కడలి ఒడ్డుకు కొట్టుకొచ్చిన మృత తిమింగలం ఉదరంలో దొరికిన కిలోల కొద్దీ ప్లాస్టిక్ వస్తువులు మనిషి నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేశాయి. తమిళనాడులో ఆవు అనారోగ్యంతో ఉండటంతో దాని యజమాని పశువుల ఆసుపత్రికి తీసుకెళ్ళాడు. అక్కడి వైద్యులు ఏకంగా 5 గంటలపాటు శ్రమించి శస్త్ర చికిత్స చేసి 52 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను బయటకు తీశారు. ఇటువంటి పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాల గూర్చి ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేయాలి.

## ఇంటర్వ్యూ - ప్రశ్నావళి

1. పాఠశాలలో జరిగే భాషోత్సవాన్ని తిలకించటానికి ప్రముఖ శతకకవులు వచ్చారు. వారి శతకాల గురించి, రచనల గురించి, తెలుసుకోవటానికి పిల్లలు ఇంటర్వ్యూ చేయాలనుకున్నారు. మీరైతే ఏమని ఇంటర్వ్యూ చేస్తారు. దానికి అవసరమైన ప్రశ్నావళిని రూపొందించండి ?

జ. ప్రశ్నావళి :

1. మీరు శతకాలు వ్రాయటానికి ప్రేరణ ఎవరు ?
2. మీరు రచించిన రచనల్లో ప్రసిద్ధిపొందిన రచన ఏది ?
3. మీరు వ్రాసిన శతకంలో మీకు బాగా నచ్చిన పద్యం ఏమిటి ? దానికి కారణం ఏమిటి ?
4. మీ శతకాన్ని ఎవరికైనా అంకితం ఇచ్చారా ?
5. మీ శతక రచనలో సంఘంలోని దురాచారాలను ఎత్తి చూపాడానికి ప్రాధాన్యమిచ్చారు. ఇలా వ్రాయడం వల్ల సంఘంలో మార్పు వస్తుందని ఆశిస్తున్నారా ?
6. మేము కూడా శతక సాహిత్యం రాయాలంటే మేము ఏం చదవాలి ?
7. మీరు శతక పద్యాలలో ఏ అలంకారాన్ని ఎక్కువగా వాడతారు ?
8. మీరు పొందిన సత్కారాలు ఏమిటి ?
9. ప్రస్తుతం ఏమైనా శతకాలు వ్రాస్తున్నారా ?

2. ఒక ప్రముఖ స్త్రీవాద రచయిత్రి మీ పాఠశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి వస్తున్నారు. వారిని మీరు ఏమి ప్రశ్నించదలచుకున్నారో ఆ ప్రశ్నల జాబితా రాయండి ?

జ. స్త్రీ వాద రచయిత్రిని అడిగే ప్రశ్నల జాబితా :

అమ్మా! నమస్కారం! మా పాఠశాల తరపున స్వాగతం.

1. మీరు స్త్రీవాద రచయిత్రి కావటానికి ప్రేరణ ఏమిటి ?
2. స్త్రీ వాద రచయిత్రిగా మీరు సాధించిన విజయాలు ఏమిటి ?
3. మేము కూడా స్త్రీ వాద రచయితలుగా మారటానికి మీరిచ్చే సలహా ఏమిటి ?
4. స్త్రీ వాద రచయిత్రి కావటానికి మీరు ఏయే పుస్తకాలు చదివారు ?
5. గృహిణిగా, రచయిత్రిగా మీకు శ్రమ అనిపించటం లేదా ?
6. మీ స్త్రీ వాద రచనలు సమాజ అభివృద్ధికి ఏ విధంగా దోహదం చేశాయి ?
7. మీకు నచ్చిన స్త్రీ వాద రచన ఏది ?
8. స్త్రీ వాద రచయిత్రిగా మీరు పొందిన సత్కారాలు ఏమిటి ?
9. మహిళలపై జరుగుతున్న దాడులను నివారించేందుకు మీరు ఎలాంటి చర్యలు చేపట్టారు ?
10. మీ భర్తగారు స్త్రీ వాద విషయంలో మిమ్మలను ప్రోత్సహిస్తారా ?
11. మీరు రచించిన ప్రసిద్ధ రచన ఏది ? దానిలోని విషయాన్ని క్లుప్తంగా చెప్పండి ?
12. మీరు స్త్రీ వాద రచయిత్రిగా మాకు ఇచ్చే సందేశం ఏమిటి ?
13. స్త్రీల అభివృద్ధి కొరకు మీరిచ్చే సలహా ఏమిటి ?

## అపరిచితగద్యం

అపరిచిత గద్యం ఇవ్వటం జరుగుతుంది.

ఈ గద్యాన్ని ఈ క్రింది రూపాలలో అడిగే అవకాశం ఉంటుంది.

i) గద్యం ఇచ్చి, ప్రశ్నలకు జవాబులు రాయటం.

ii) గద్యం ఇచ్చి ప్రశ్నలు తయారుచేయమనటం

iii) గద్యం ఇచ్చి, బహుళైచ్ఛిక ప్రశ్నలు పూరించమనటం.

iv) గద్యం ఇచ్చి, ఖాళీలను పూరించమనటం.

v) గద్యం ఇచ్చి ఆ గద్యం ననుసరించి పట్టికలు తయారు చేయమనటం.

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

**గమనిక :** ఈ విభాగం క్రింద ఉన్న ప్రశ్నలే రావు. ఇవి కేవలం విద్యార్థులు అవగాహన కోసం ఇవ్వటం జరిగింది. ఈ అభ్యాసాలను సాధన చేస్తే ఎటువంటి ప్రశ్నలు ఇచ్చినా సులభంగా వ్రాయటం జరుగుతుంది.

**1. ఈ కింది అపరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

తెలుగు సాహిత్యంలోని పంచకావ్యాల్లో మనుచరిత్రను మొట్టమొదట లెక్కపెడతారు. ఆంధ్ర ప్రబంధ కవులలో ప్రథమ పూజ అల్లసాని పెద్దన గారికే చేస్తారు. ఆదికవులు, కవిబ్రహ్మలు, ప్రబంధ పరమేశ్వరులు, కవి సార్వభౌములు మొదలైన ఆజానుబాహులు ఎందరున్నా, మన సాహితీ రంగంలో ఒక జానెడు ఎత్తుగా కనిపించే జాణ ఆంధ్రకవితా పితామహ బిరుదాంకితులు అల్లసాని పెద్దనగారే. దీనికి కారణం కృష్ణరాయలువారు అందరికన్నా పెద్దనగారికి పెద్దపీట వేయడమే కాదు. ఆయన సహజంగా ఉన్నతుడు. దానికి కారణం ఆయనలో పూర్వకవుల శుభలక్షణాలన్నీ కేంద్రీకృతం కావటమే.

**ప్రశ్నలు :**

1. తెలుగు పంచకావ్యాల్లో మొదట లెక్కపెట్టదగిన కావ్యం ఏమిటి ?
2. 'ఆంధ్రకవితా పితామహుడు' అను బిరుదు పొందిన కవి ఎవరు ?
3. పెద్దన కవి సహజంగా ఉన్నతుడు కావటానికి కారణం ఏమిటి ?
4. పై పేరాకు శీర్షిక (పేరు)ను నిర్ణయించండి?

**జవాబులు :**

1. తెలుగు పంచకావ్యాల్లో మొదట లెక్కపెట్టదగిన కావ్యం 'మను చరిత్ర'.
2. 'ఆంధ్రకవితా పితామహుడు' అను బిరుదు పొందిన కవి 'అల్లసాని పెద్దన'.
3. అల్లసాని పెద్దన కవి ఉన్నతుడు కావటానికి కారణం ఆయనలో పూర్వకవుల శుభ లక్షణాలు ఉండటమే.
4. పై పేరాకు 'గొప్పకవి అల్లసాని పెద్దన' - అను శీర్షికను పెట్టవచ్చు.

**2. ఈ కింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

కవిత్వం, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం శిల్పం - ఈ ఐదింటిని లలిత కళలంటారు. ఈ కళల్లో కృష్ణరాయలకు తగినంత చొరవ ఉండేది. ఆయన స్థానంలో కవులు, గాయకులు, నాట్యకారులు, చిత్రకారులు, శిల్పులు ఉండేవారు. వారు తమ తమ కళలను అద్భుతరీతిలో ప్రదర్శించిన రాయల మన్ననలందుకొనేవారు. కళలు మానవుని హృదయాన్ని స్పందిపచేసే స్వభావం కలవి. కళలను ఆనందించలేనివాడు రాయిలాగే జడుడు అని చెప్పవచ్చు.

**ప్రశ్నలు :**

1. లలిత కళలు ఏవి ?
2. కవులు రాయలు మన్ననను అందుకోవటానికి కారణం ఏమిటి ?
3. సంగీతం పాడే వారిని గాయకులుంటారు. చిత్రాలను వేసేవారిని ఏమంటారు ?
4. పై పేరాకు శీర్షిక (పేరు)ను నిర్ణయించండి.

**జవాబులు :**

1. కవిత్వం, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పం - వీటిని లలిత కళలు అంటారు.
2. కవులు, రాయల మన్ననలను అందుకోవడానికి కారణం తమ తమ కళలను అద్భుతరీతిలో ప్రదర్శించడం.
3. చిత్రాలు వేసేవారిని 'చిత్రకారులు' అంటారు.
4. పై పేరాకు 'లలితకళలు - దాని ఔన్నత్యం' అను శీర్షికను పెట్టవచ్చు.

**1. క్రింది అపరిచిత గద్యాన్ని (ప్రకటనను) చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**అ) కరోనా భూతాన్ని తరుముదాం - భరోసా గల జీవితాన్ని గడుపుదాం**

ప్రజలందరికీ విజ్ఞప్తి !

చైనా దేశంలో పుట్టి ప్రపంచానికంతా విస్తరించిన మహమ్మారి కరోనా వైరస్. దీనికి ఇంతవరకు టీకా మందును కనుగొనలేదు. వృద్ధుల మీద దీని ప్రభావం ఎక్కువగా ఉంటోంది. ఇది తుమ్ము, దగ్గుల ద్వారా, కరచాలనాల ద్వారా వేగంగా వ్యాపిస్తుంది. ఏదైనా వస్తువును ముట్టుకునేముందు, ముట్టుకున్న తరువాత, చేతులను శానిటైజర్‌తో బాగా శుభ్రం చేసుకోవాలి. అలా చేస్తే ఇది మీ దరికి రాదు. కరచాలనాలు ఇవ్వకపోవడం, భౌతికదూరం పాటించడం, మాస్కులను ధరించడం, ప్రభుత్వ ఆదేశాలను తప్పకపాటిస్తూ బయట ఎక్కువగా తిరగకుండా, ఇంట్లోనే ఉండడం మొదలగు నియమాలు పాటించడం ద్వారా కరోనా వ్యాప్తిని అడ్డుకోవచ్చు.

కనుక, ప్రజారోగ్య శాఖవారి సూచనలను అనుసరించి నడుచుకొంటూ, కరోనా వైరస్ నిర్మూలనకు సహకరించవలసిందిగా కోరుచున్నాము.

స్థలం : అమరావతి, ప్రజారోగ్యశాఖ,
తేది : 10.10.2020. ఆంధ్రప్రదేశ్.

ప్రశ్నలు:

అ) కరోనా వైరస్ ఏ దేశంలో పుట్టింది ?

ఆ) కరోనా వైరస్ ప్రభావం ఎవరి మీద ఎక్కువగా ఉంటోంది ?

ఇ) ఈ ప్రకటన జారీచేసింది ఎవరు ?

ఈ) ఈ ప్రకటన ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**2. క్రింది అపరిచిత గద్యాన్ని (కరపత్రం) చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**మనబడి : నాడు - నేడు**

ప్రజలందరికీ విజ్ఞప్తి !

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టనుంది. స్కూళ్ళను చక్కటి సదుపాయాలతో తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. రాష్ట్రంలోని 45,329 ప్రభుత్వ స్కూళ్ళలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన బోధన అందించేందుకు ఉద్దేశించిన 'మనబడి నాడు-నేడు' కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నిరంతరం నీటి వసతితో మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, రక్షిత త్రాగు నీటి సరఫరా, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఫర్నిచర్, పాఠశాల భవనాలకు మరమ్మత్తులు చేసి రంగులు వేయుట, ఆకుపచ్చ సుద్ద బోర్డు, అదనపు తరగతులు, ఇంగ్లీష్ లాబ్ మరియు ప్రహరీ గోడ వంటి రాష్ట్ర కనీస మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ స్కూళ్ళలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ గారు నిర్ణయించారు. విద్యారంగంపై చేసే వ్యయం సామాజిక పెట్టుబడిగా మారి మానవ వనరుల అభివృద్ధి అని ముఖ్య మంత్రి గారు భావిస్తున్నారు. కనుక మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించగలరని మనవి.

ఇట్లు

స్థలం : అమరావతి, రాష్ట్ర విద్యాశాఖ,
తేది : 15.10.2020, ఆంధ్రప్రదేశ్.

ప్రశ్నలు:

అ) ఏ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ స్కూళ్ళలో మౌలిక సదుపాయాలు చేకూరనున్నాయి ?

జ) 'మనబడి నాడు-నేడు' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ స్కూళ్ళలో మౌలిక సదుపాయాలు చేకూరనున్నాయి.

ఆ) ఏ పాఠశాలలకు ధీటుగా ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుంది ?

జ) కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోంది.

ఇ) ఎవరి కోరిక మేరకు ఆంగ్ల మాధ్యమం బోధన కొనసాగనుంది ?

జ) విద్యార్థి కోరిక మేరకు ఆంగ్ల మాధ్యమ బోధన కొనసాగుతుంది.

ఈ) పై లేఖ ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి ?

జ) విద్యార్థి తయారు చేసిన ప్రశ్నను బట్టి మార్కులు ఇవ్వవలెను.

## స్వచ్ఛ సర్వేక్షణ్ 2019




అ) సేంద్రియ ఎరువును ఎలా తయారుచేసుకోవచ్చు

ఆ) పై కరపత్రం ఏ ఉద్దేశంతో ప్రకటించబడినది ?

ఇ) తడిచెత్త నుండి దేనిని తయారు చేయవచ్చు ?

ఈ) పై కరపత్రం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి ?

### అవయవదానం




అ) మతపరమైన అభ్యంతరాలు వేటికి ఉండవు ?

ఆ) పై కరపత్రంలో సామాజిక బాధ్యత ఏదని చెప్పవచ్చు ?

ఇ) ఏవి సకాలంలో అందుబాటులోకి వస్తే ప్రాణాల్ని కాపాడవచ్చు

ఈ) పై కరపత్రం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి ?

### పర్యావరణ పరిరక్షణ మన భాధ్యత




అ) మతపరమైన అభ్యంతరాలు వేటికి ఉండవు ?

ఆ) పై కరపత్రంలో సామాజిక బాధ్యత ఏదని చెప్పవచ్చు ?

ఇ) ఏవి సకాలంలో అందుబాటులోకి వస్తే ప్రాణాల్ని కాపాడవచ్చు

ఈ) పై కరపత్రం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి ?

**1. క్రింది లేఖను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

ఏలూరు,
10-10-2020

ప్రియమైన మిత్రురాలు గీతకి,

ఉభయకుశలోపరి ! మిత్రమా ! ముఖ్యముగా వ్రాయునది ఏమనగా కరోనా వైరస్‌కు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం సాగిస్తున్న వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, పోలీసులకు త్రివిధ దళాలు మే 3న ఘనమైన రీతిలో సంఘీభావం ప్రకటించాయి. కరోనా బాధితులకు వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రులపై వైమానిక దళం, నావికా దళానికి చెందిన హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. సుఖోయ్, మిగ్ వంటి యుద్ధ విమానాలు ప్రధాన నగరాల్లో ఫ్లైపాస్ట్‌లో పాల్గొన్నాయి. అలాగే సముద్ర తీరాల్లో యుద్ధనౌకలు విద్యుత్ కాంతులతో నిండి పోయాయి. కరోనా భయం వదలి ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలన్న స్ఫూర్తిని చాటాయి. ఆసుపత్రుల వద్ద సైనికులు ప్రత్యేక బ్యాండ్ ప్రదర్శన నిర్వహించారు. మనము కూడ అటువంటి సేవామూర్తులను గౌరవించడం మన బాధ్యతని భావిస్తున్నాను. నీకు తెలిసిన విషయములను ఉత్తరము ద్వారా తెలియజేయగలవు.

ఇట్లు
నీ మిత్రురాలు,
కీర్తిశ్రీ.

చిరునామా :
జి. గీత, 10వ తరగతి,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల,
విజయవాడ.

<u>ప్రశ్నలు :</u>

అ) ఆసుపత్రులపై పూల వర్షాన్ని ఏ దళాలు కురిపించాయి ?

జ) ఆసుపత్రులపై పూల వర్షాన్ని త్రివిధ దళాలు కురిపించాయి.

ఆ) విద్యుత్ కాంతులతో ఏవి నిండి పోయాయి ?

జ) విద్యుత్ కాంతులతో సముద్ర తీరాల్లో యుద్ధనౌకలు నిండి పోయాయి.

ఇ) కరోనా వైరస్ నివారణకు అలుపెరగని పోరాటం చేస్తున్న వారెవరు ?

జ) కరోనా వైరస్ నివారణకు వైద్యులు, నర్సులు, పోలీసు మొదలైన సిబ్బంది అలుపెరగని పోరాటం చేస్తున్నారు.

ఈ) ఈ లేఖ ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి ?

జ) విద్యార్థి ప్రశ్న తయారు చేసిన విధానాన్ని బట్టి మార్కులివ్వవలెను.

**2. క్రింది ప్రకటన చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

ప్రకటన

విజయవాడ నగర ప్రజలకు విజ్ఞప్తి. ఇంటిపన్ను చెల్లించులకు చివరి తేది. 30.10.2020. గడువులోపు పన్నులు చెల్లించని వారికి 2% అపరాధ రుసుం విధించబడును.

సకాలంలో పన్నులు చెల్లించండి - నగరాభివృద్ధికి సహకరించండి.




ఇట్లు
రెవెన్యూ విభాగం



ప్రశ్నలు :

# అపరిచిత పద్యాలు

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

కింది అపరిచిత పద్యాన్ని చదివి అర్థవంతంగా భావం రాయండి

**1.** **కోకిలమ్మ చేసికొన్న పుణ్యంబేమి**
**కాకి చేసికొన్న కర్మమేమి**
**మధుర భాషణమున మర్యాద ప్రాప్తించు**
**లలిత సుగుణజాల! తెలుగుబాల!**

**భావం:** ఓ తెలుగుబాల! కోకిల మధురంగా పాడుతుంది. అది ఎంత పుణ్యం చేసిందో! కాకి అరుపు వినడానికి ఇబ్బందిగా ఉంటుంది. అది చేసుకొన్న పాపం ఏమిటో? లోకంలో మధురమైన వాక్కు వల్ల గౌరవాన్ని పొందుతారు.

**2.** **కమలములు నీట బాసినఁ**
**గమలాప్తుని రశ్మి సోకి కమలిన భంగిన్**
**దమ తమ నెలవులు దప్పినఁ**
**దమ మిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ!**

**భావం:** ఓ సుమతీ! పద్మాలు నీటిలో నుంచి బయటకు వస్తే సూర్యరశ్మి సోకి కమిలిపోతాయి. అదే విధంగా తమ తమ స్థానాలకు కోల్పోతే తమ స్నేహితులే తమకు శత్రువులుగా మారడమనేది యథార్థం.

**3.** **గంగిగోవు పాలు గరిటెడైనను చాలు**
**కడివెడైన నేమి ఖరము పాలు**
**భక్తి గలుగు కూడు పట్టెడైనను చాలు**
**విశ్వదాభిరామ! వినురవేమ!**

**భావం:** ఓ వేమా! గంగిగోవు పాలు గరిటెడైనా రుచిగా ఉంటాయి, ఆరోగ్యాన్నిస్తాయి. గాడిద పాలు కుండనిండా తాగినా ఉపయోగం ఉండదు. అలాగే భక్తితో, నిర్మలమైన చిత్తంతో ఇతరులకు కొంచెం అన్నం పెట్టినాచాలు. అది ఎంతో పుణ్యం.

**4.** **తల నుండు విషము ఫణికిని**
**వెలయంగాఁ దోక నుండు వృశ్చికమునకున్**
**దలతోక యనక యుండును**
**ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!**

**భావం:** ఓ సుమతీ! పాము తలలో విషం ఉంటుంది. తేలుకు తోకలో విషం ఉంటుంది. దుర్మార్గుడికి తలాతోకా అని కాకుండా ఒంటినిండా విషమే ఉంటుంది. దుష్టుడు ఎల్లప్పుడూ చెడ్డపనులే చేస్తుంటాడు.

**5.** **అల్పుడెప్పుడు పల్కు నాడంబరముగాను**
**సజ్జనుండు పల్కు చల్లగాను**
**కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా**
**విశ్వదాభిరామ! వినురవేమ!**

**భావం:** ఓ వేమా! అల్పుడు డాంబికాలు, గొప్పలు మాట్లాడతాడు. మంచివాడు నెమ్మదిగా, శాంతంగా మాట్లాడుతాడు. కంచు మ్రోగినట్లుగా బంగారం మ్రోగదు కదా! అంటే అల్పుడు కంచు వంటి వాడని, మంచివాడు బంగారం వంటి వాడని అర్థం.

**6.** **సద్గోష్ఠి సిరియు నొసగును**
**సద్గోష్ఠియె కీర్తి బెంచుఁ సంతుష్టియు నా**
**సద్గోష్ఠియె యొనగూర్చును**
**సద్గోష్ఠియె పాపములను చఱచు కుమారా!**

**భావం:** మంచి వారితో స్నేహం వల్ల సంపద వస్తుంది. పేరు ప్రతిష్ఠలు కలుగుతాయి. సంతృప్తిగా జీవిస్తారు. సజ్జనులతో సహవాసం పాపములను పోగొడుతుంది. కాబట్టి ఓ కుమారా! సజ్జనులతోనే స్నేహం చేయాలి.

**7.** **అనువుగాని చోటనధికుల మనరాదు**
**కొంచెముండ టెల్ల కొదువగాదు**
**కొండ యద్దమందు కొంచెమై యుండదా**
**విశ్వదాభిరామ! వినురవేమ!**

**భావం:** ఓ వేమా! మనకు అనుకూలంగా లేని చోట తామెంతో గొప్ప వాళ్ళమని విర్రవీగకూడదు. అలాంటి చోట్ల తగ్గి ఉండాలి. దానివల్ల వచ్చే నష్టమేమీ లేదు. అంత పెద్దకొండ అద్దంలో చిన్నదిగా కనబడుతుంది కదా!

**8.** **లావుగల వాని కంటెను**
**భావింపగ నీతి పరుడు బలవంతుండౌ**
**గ్రావంబంత గజంబును**
**మావటి వాడెక్కినట్లు మహిలో సుమతీ!**

**భావం:** ఓ సుమతీ! శారీరక బలం కలవాడి కంటే నీతి పరుడు బలవంతుడు. కండ బలం కంటే బుద్ధి బలం గొప్పది. ఎలాగంటే కొండంత ఏనుగును మావటివాడు ఎక్కి నడిపిస్తున్నాడు కదా!

**9.** **కూరిమిగల దినములలో**
**నేరములెన్నడును గలుగనేరవు మఱి యా**
**కూరిమి విరసంబైనను**
**నేరములే తోచుచుండు నిక్కము సుమతీ!**

**భావం:** ఓ సుమతీ! ఇద్దరు స్నేహితులు స్నేహంగా ఉన్న రోజులలో వారికి తప్పులు కనబడవు. అదే వారిద్దరి మధ్య స్నేహం, ప్రేమ తొలగిపోతే అన్నీ నేరాలుగానే కనిపిస్తాయి. ఇది వాస్తవం.

**10.** **కలిమి గల లోభి కన్నను**
**విలసితముగ పేద మేలు వితరణి యైనన్**
**చలిచెలమ మేలు కాదా**
**కులనిధి యంభోధి కన్న గువ్వల చెన్నా!**

**భావం:** ఓ గువ్వలచెన్నా! సంపదలు ఉన్న పిసినారి కన్నా దానగుణం కల్గిన పేదవాడు మేలు. ఎలాగంటే నీటికి నెలవైన సముద్రం కన్నా చెలమ (నీటి గుంట) మేలైందికదా. ఎందుకంటే సముద్రంలోని నీరు ఉప్పగా ఉంటాయి. చెలమలోని నీళ్ళు తీయగా ఉంటాయి.

# జాతీయాలు

## ప్రశ్నలడిగే విధానం

### 1. జాతీయాలను వివరించడం 2. జాతీయాలను సొంతవాక్యాల్లో ప్రయోగించడం, 3. వాక్యంలో ప్రయోగించిన జాతీయాన్ని గుర్తించడం

ఈ గ్రామరుకు సంబంధించిన వీడియోలు QR SCAN చేయటం ద్వారా చూడవచ్చు

**జాతీయాలు :** ఒక భాషలోని నుడికారాలను 'జాతీయాలు' అంటారు. ఒక జాతికి లేదా ఒక ప్రాంతానికి పరిమితమైన వానిని 'జాతీయాలు' అనవచ్చు. వీనినే 'నానుడి, పలుకుబడులు' అని కూడ పిలుస్తారు. ఒక పదం ద్వారా మరొక అర్థం స్ఫురించడం జాతీయం ముఖ్య లక్షణం. ఇవి పదాల రూపంలో ఉండి సొంతవాక్యం నిర్మాణానికి అనుకూలంగా ఉంటాయి. దీనిని అనుసరించడానికి వీలుకాదు. ఈ జాతీయాలను ఏ ఏ సందర్భాలలో ఏ అర్థంతో ఉపయోగిస్తారో వివరంగా తెలుసుకుందాం.

| 1. పదము | 2. వివరణ | 3. సొంతవాక్యాలు |
|---|---|---|
| 1. శ్రీరామరక్ష | ఎలాంటి ఆపదలు కలుగజేయనిది. ఎల్లప్పుడు రక్షించడం (సర్వరక్షకం) అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడుతాము. | గురువు గారు నేర్పిన విద్యాబుద్ధులే నాకు జీవితంలో శ్రీరామరక్షగా నిలుస్తున్నాయి. |
| 2. చక్కదిద్దు(కొను) | ఏదైనా ఒక పనిని సరిచేసుకునే అర్థంలో ఈ జాతీయాన్ని వాడుతాము. | విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు వాటిని చక్కదిద్దే ప్రయత్నాన్ని ప్రభుత్వాలు చేస్తాయి. |
| 3. భీష్మ ప్రతిజ్ఞ | ఖచ్చితమైన తీక్షణమైన శపథం అని తెలియజేసే సందర్భంలోనిదీ జాతీయం | నేటినుంచి జన్మలో మద్యం ముట్టుకోము అని గ్రామప్రజలు భీష్మ ప్రతిజ్ఞ చేశారు. |
| 4. మిన్నందుకోవడం | అభివృద్ధి మార్గంలో దూసుకెళ్ళడం అని చెప్పే సందర్భంలో ఈ జాతీయాన్ని ఉపయోగిస్తాము | 1. మన దేశ కీర్తి ప్రతిష్టలు మిన్నందుకునేలా మన ప్రధాని కృషి చేస్తున్నారు. |
| 5. గీటురాయి | ప్రామాణికమైనది, స్వచ్ఛతను తెలిపేది అని చెప్పే సందర్భంలోనిదీ జాతీయం | 1. ప్రపంచ దేశాలలో కెల్లా భారతీయ సంస్కృతి గీటురాయిగా నిలుస్తుంది.<br>2. అహింసా మార్గాన్ని అనుసరించటం గాంధీ గారి వ్యక్తిత్వానికి గీటురాయి. |
| 6. ఆరు నూరైన | తలపెట్టిన పని అసాధ్యమని తెలిపినా, ఆటంకాలు ఎదురైనా, పట్టుదలతో సాధించటం | నా స్నేహితుడు తానను కున్న పనిని ఆరునూరైన పూర్తిచేసి తీరుతాడు. |
| 7. ఉన్నదంతా ఊడ్చుకుపోవడం | కష్టపడి సంపాదించినదాన్ని ఒక్కసారిగా కోల్పోవడం | తుఫాను వచ్చి పంట ఉన్నదంతా ఊడ్చుకుపోయింది. |
| 8. చివాట్లు పెట్టడం | మందలించడం, అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడుతాము | 1. పరీక్షకు వెళ్ళటం మాని, సినిమాకు వెళ్ళాడని అమ్మ తమ్ముడిని చివాట్లు పెట్టింది. |
| 9. కలుపుతీయటం | పనికిరాని దానిని తొలగించడం, అనవసరమైన దానిని ఏరివేయటం అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడుతాము. (ఉదా : చేలల్లో కలుపు తీయటం) | చేలో కలుపుతీయటం అశ్రద్ధ చేస్తే పంట చేతికి రాకుండా పోతుంది. |
| 10. సుగ్రీవాజ్ఞ | తప్పనిసరిగా పాటించవలసిన ఆజ్ఞ, తిరుగులేని ఆజ్ఞ అని చెప్పటానికి ఈ జాతీయాన్ని వాడుతాము. | మా నాన్నగారి మాటంటే మా ఇంట్లో అందరికీ సుగ్రీవాజ్ఞ లాంటిది. |
| 11. కబంధ హస్తాలు | ప్రమాదంతో కూడినవి. తప్పించుకోలేని (బయట పడటానికి వీలు లేకుండా ఎవరైనా దుష్టుల చేతికి చిక్కటం) అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడుతాము) | 1. మోసపూరితమైన వ్యక్తుల కబంధ హస్తాలలో చిక్కుకోరాదు. |
| 12. గజ్జెకట్టుట | కార్యరంగంలోకి దూకటం అనుకున్న పనిని సక్రమంగా చేయటానికి పూనుకున్నాడు అని చెప్పే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతాము (నాట్యం ప్రారంభించడానికి ముందు కాలికి గజ్జె కడతారు) | 1. ప్రధాని పిలుపు మేరకు నాయకులంతా స్వచ్ఛ భారత్ కోసం గజ్జె కట్టారు. |

## అభ్యాసం - 1

క్రింది జాతీయ పదాల్ని ఉపయోగించి సొంతవాక్యాన్ని రాయండి.

1) మంత్రాలకు చింతకాయలు రాలడం
2) ఉలుకూ పలుకూ లేకపోవడం
3) శ్రీకారం చుట్టు
4) స్థిత ప్రజ్ఞత
5) అగ్గిమీద గుగ్గిలం
6) అరణ్యరోదన
7) కొరివితో తలగోక్కోవడం
8) ముందు నుయ్యి వెనుక గొయ్యి
9) కన్నీరు మున్నీరు
10) పిక్కబలం చూపు
11) గుండెలో రాయిబడు
12) గతజల సేతుబంధనం
13)కుంభ కర్ణ నిద్ర
14) రామ రాజ్యం
15) చమత్కారం
16) అద్దంపట్టు
17) రామరావణ యుద్ధం
18) పునీతం కావడం.
19) చీమకుట్టిన చందం.
20) అగ్నిపరీక్ష

## అభ్యాసం - 2

క్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

1) కాలక్షేపం
2) రూపుమాపడం
3) గతాన్ని నెమరేయడం
4) చూసిరమ్మంటే కాల్చిరావడం
5) ఉలుకు పలుకు లేకపోవడం
6) వన్నెచిన్నెలు
7) మొక్కవోని దీక్ష
8) ఆరునూరైనా
9) యమలోకపు పాతకాపు
10) చిదంబర రహస్యం
11) విజయోత్సాహం
12) చెల్లాచెదరు
13) తలమీద తన్నడం
14) గొడ్డలి పెట్టు
15) ఓనమాలు దిద్దు
16) అపురూపం
17) వీధిపాలు చేయు
18) కలుపుదీయడం
19) ఉడుంపట్టు
20) ఉదతాభక్తి

ఈ క్రింది అర్థాలకు తగిన జాతీయాలను రాసి ఆ జాతీయాలతో సొంత వాక్యాలను రాయండి.

1) ఏదైన చేపట్టిన పని సంపూర్ణంగా ఫలవంతమైనది
2) అటూనిటూ విడిపోయి దూరంగా పడి ఉండడం
3) కష్టాలు వరుసగా కలగడం
4) అభివృద్ధికి ఆటంకము
5) చదువు ప్రారంభించు
6) మిక్కిలి ప్రేమగా చూసుకోవడం
7) విలువైన వాటిని నిరుపయోగం చేయడం.
8) సమాజంలో చెడును తొలగించుట
9) గట్టి పట్టుదల
10) కొద్దిపాటి సాయం

## అభ్యాసం - 3

ఈ క్రింది వాక్యాలలో గల జాతీయాలను గుర్తించి రాయండి.

1) భారతదేశం లలిత కళలకూ, పాడి పంటలకు ఆలవాలమైంది.
2) ప్రభుత్వ వసతి గృహంలోని విద్యార్థులు సెలవులు ఇవ్వగానే తల్లిదండ్రులను చూడాలని ఉవ్విళ్ళూరుతుంటారు.
3) చెరువుల సర్వేకు జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టింది.
4) ఊళ్ళో గొడవలు జరుగుతుంటే విజ్ఞులైన వారు అగ్నికి ఆజ్యం పోయరాదు.
5) కష్టాల్లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ గుండె రాయి చేసుకోవాలి.
6) వనవాస సమయంలో లక్ష్మణుడు సీతారాములకు తలలో నాలుకలా ఉండేవాడు.
7) గాంధీజీ పిలుపుతో ఎందరో భారతమాత దాస్యాన్ని తొలగించుటకు కంకణం కట్టుకున్నారు.
8) వేసవిలో పేదవాళ్ళ గుడిసెలు కొన్నైనా పరశురామ ప్రీతి అవుతాయి.
9) ఆరునూరైనా కొందరు తాము చేయాలనుకున్న పనులు చేస్తారు.
10) సచిన్ టెండూల్కర్ క్రికెట్ ఆటలో అందె వేసిన చేయి.
11) శ్రీరాముని పట్టాభిషేక వార్తవిని కళ్ళలో నిప్పులు పోసుకుంది.
12) పెద్దలు చెప్పిన మాటను పెడచెవిన పెట్టరాదు.
13) నిరక్షరాస్యత నిర్మూలనకు విద్యావంతులు హెూరా హెూరీగా కృషి చేయాలి.
14) ప్రజా స్వామ్యంలో మన ఓటే రామబాణం.
15) ఇందిరాగాంధీ మరణవార్త విని భారతీయులకు గుండె చెరువయింది.
16) నేటితరం విద్యార్థులు చూసి రమ్మంటే కాల్చి వచ్చేంత చురుకుదనాన్ని ప్రయోగిస్తున్నారు.
17) సామాన్యుల ఋణ బాధలు పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వంటివి.
18) విద్యార్థులు చెడు వ్యసనాలకు స్వస్తి చెప్పాలి.
19) మా తాతగారు కర్ణాటక సంగీతమంటే చెవి కోసుకుంటారు.
20) దుర్మార్గుడితో స్నేహం చేయడం కొరివితో తలగోక్కోవడంతో సమానం.

# ఆధునిక భాషా పరివర్తనం

## ప్రశ్నలు అడిగే విధానం

**1. ఇచ్చిన వచనాన్ని ఆధునిక వచనంలోకి మార్చటం**

**2. ఇచ్చిన ప్రాచీన వచనాన్ని బహుళైచ్ఛికం రూపంలో ఇచ్చి ఆధునిక వచనాన్ని గుర్తించమనడం**

**3. ఇచ్చిన ఆధునిక వచనాన్ని బహుళైచ్ఛిక పద్ధతి ద్వారా ప్రాచీన వచనాన్ని గుర్తించటం**

### ఆధునిక వచనంలోకి మార్చటం

ప్రాచీన గ్రంథాలలో వాడబడిన భాష కావ్యభాష. దానినే గ్రాంథిక భాష అంటారు. నేడు వాడుకలో ఉండే భాష వ్యవహారిక భాష అంటారు. దీనినే ఆధునిక భాష అంటారు.

గ్రాంథిక భాషను ఆధునిక భాషలోనికి మార్చేటపుడు క్రింది మార్పులు గమనించాలి.

1. ఎ, ఏ లకు ముందున్న 'వ' కారం లోపిస్తుంది.
   **ఉదా :** పట్టుకు + వెళ్ళాడు = పట్టుకు + ఎళ్ళాడు - పట్టుకెళ్ళాడు
2. పదాదిలోని 'వ' కారం 'ఒ' కారంగా మారుతుంది.
   **ఉదా :** వాడు వదలడు - వాడొదలడు
3. సాగుతున్న వర్తమాన కాలాన్ని సూచించే చోట 'ఉ' కారానికి బదులుగా 'ఓ' కారం వస్తుంది.
   **ఉదా :** ప్రవహిస్తూ + ఉంది = ప్రవహిస్తుంది - ప్రవహిస్తోంది
4. పదం చివర ఉండే ము, మ్ము, 'ంబు' లకు '0' (సున్నా) వస్తుంది.
   **ఉదా :** వర్షము - వర్షం, వృక్షంబు - వృక్షం, దేశంబు - దేశం
5. ని-ను, కి-కు లకు ముందున్న 'మ' కారము లోపిస్తుంది. దానికి ముందున్న అచ్చు దీర్ఘం అవుతుంది. 'ని' అనేది 'ఎన్ని'
   **ఉదా :** దేశమును - దేశాన్ని, దేశమునకు - దేశానికి దానిని - దాన్ని
6. ఇ, ఈ, ఎ, ఏ లకు ముందు 'య' చేరుతుంది.
   **ఉదా :** ఎక్కడ - యెక్కడ, ఇటు - యిటు, ఏమి - యేమి
7. ఉ, ఊ, ఒ, ఓ లకు ముందు 'వ' కారము చేరుతుంది.
   **ఉదా :** ఉండొచ్చు - వుండొచ్చు
8. రెండు పదాలు కలిపినపుడు రెండో పదం మొదట గల 'అ' లోపిస్తుంది. లేదా 'అ'కు ముందు 'ట' కారం చేరవచ్చు.
   **ఉదా :** చచ్చే + అంత - చచ్చేంత ; చచ్చేటంత
9. పొమ్ము, రమ్ము వంటి పదాలలోని 'మ్ము' లోపించి ముందు అచ్చు దీర్ఘం అవుతుంది.
   **ఉదా :** పొమ్ము - పో, రమ్ము - రా
10. 'పెట్టు' వంటి క్రియలలోని 'ప' కారం లోపిస్తుంది.
    **ఉదా :** కూడు + పెట్టాడు - కూడు + ఎట్టాడు-కూడెట్టాడు
11. వాక్యంలో ఉండే కఠిన పదాలకు బదులుగా వ్యవహారిక భాషలో ఉపయోగించే పదాలను కూడా వ్రాయవచ్చు.
    **ఉదా :** నీ యెడ దొసంగుల్లేమి భావించితిన్
    ఈ వాక్యములో 'దొసంగులు' అనే పదమును 'తప్పులు' అనే పదం ఉపయోగించుకోవచ్చు.

1. ఇవ్వీటి మీద నాగ్రహము దగునే - ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి మార్చి రాయండి.

జ. ఈ పట్టణం మీద కోపం తగునా?

2. అనృతమాడుటకంటే మౌనం మేలు - ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి మార్చి రాయండి.

జ. అబద్ధం పలకడం కన్నా మౌనం మంచిది.

3. అర్థములు నిత్యములుగావు - ఈ వ్యాక్యాన్ని ఆధునిక వచనంలోకి మార్చిరాయండి.

జ. అర్థాలు (సంపదలు) శాశ్వతం కావు.

4. హైందవ భూమినీ పగిది దుశ్చారిత్రముల్ సాగునే ? - ఈ వాక్యాన్ని ఆదునిక వచనంలోకి మార్చి రాయండి.

జ. హిందూ దేశంలో ఇలాంటి చెడ్డ పనులు సాగుతాయా?

5. జీవనము బుద్బుదప్రాయంబు - ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి మార్చి రాయండి.

జ. జీవనం నీటిబుడగతో సమానం.

6. ఆ - యేమి? యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినావా? ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి రాయండి.

జ. ఆ- ఏమిటి? పుణ్యానికి నిలయమైన ఒక రాణివాసాన్ని బందీగా తెచ్చావా?

7. యే హైందవుడైన నీ గతి నమర్యాదన్ బ్రవర్తించునే ? ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి రాయండి.

జ. ఏ హైందవుడైన ఈ విధంగా అమర్యాదతో ప్రవర్తిస్తాడా?

8. వనితా రత్నంబు లీ భవ్య హైందవ భూ జంగమ పుణ్య దేవతలు. ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి రాయండి.

జ. స్త్రీ రత్నాలు ఈ పవిత్రమైన హైందవ భూమిపై తిరిగే పుణ్యదేవతలు

9. మున్నెఱుంగమె ? పులస్త్య బ్రహ్మ సంతానం. ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి రాయండి.

జ. పూర్వం పులస్త్య బ్రహ్మ సంతానాన్ని గూర్చి తెలుసుకోలేదా?

10. మా సర్దారుడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె. ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి రాయండి.

జ. మా సర్దారుడు తొందరపడి తప్పుడు మార్గంలో వెళ్ళాడు.

11. స్త్రీ రత్నముల్ పూజ్యులే యవమానంబు ఘటింపరాదు. ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి రాయండి.

జ. స్త్రీ రత్నాలు పూజింపదగినవారు ఏ అగౌరవం కలిగించ కూడదు.

12. "మిక్కుటంబుగఁగాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండ ఖండ మమరె." ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి రాయండి.

జ. బాగా కాటుక నింపిన బరిణెలాగా విశ్వమంతా నల్లగా ప్రకాశించింది.

# కర్తరీ - కర్మణీ వాక్యాలు

ప్రశ్నలు అడిగే విధానం

**1. ఇచ్చిన కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంలోకి మార్చి రాయటం**

**2. కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంలోకి మార్చి రాయటం**

**3. ఇచ్చిన నాలుగు వాక్యాలలో కర్మణి వాక్యాన్ని గుర్తించటం**

**4. ఇచ్చిన కర్తరి వాక్య కర్మణి వాక్యంలోకి మారేటప్పుడు ఎలా మారుతుంతో ఖాళీల పద్ధతి ద్వారా పూరించమనటం**

⇨ కర్త ప్రధానంగా కలిగిన వాక్యాలను **కర్తరి వాక్యాలు** అంటారు.

⇨ కర్మ ప్రధానంగా కలిగిన వాక్యాలను **కర్మణీ వాక్యాలు** అంటారు.

కర్మణీ వాక్యాల్లో 'కర్మ' ప్రధానంగా ఉంటుంది. చేసే పనిని తెలియజేసే పదం కర్మ అయితే, ఆ పనిని చేసేవాడు కర్త. 'కర్మణి' అర్థంలో అంటే కర్మ ప్రధానంగా గల వాటిలో 'బడు' 'బడి' అనేవి క్రియకు అనుసరించి ప్రయోగించబడతాయి. దీని అసలు రూపం 'పడు' అనే ధాతువు. ఈ 'పడు' అనేది ధాతువు క్రియకు వచ్చి చేరుతుంది.

⇨ కర్తరి ప్రయోగంలో కర్తను బట్టి క్రియావచనాలు చేరతాయి.

⇨ కర్మణి ప్రయోగంలో కర్మణిని బట్టి క్రియావచనాలు చేరతాయి.

⇨ కర్తరి వాక్యంలో కర్త ప్రథమా విభక్తిలోను, కర్మ ద్వితీయా విభక్తిలో ఉండి క్రియను కలిగి ఉంటుంది.

⇨ కర్మణీ వాక్యంలో కర్త తృతీయా విభక్తిలోను, కర్మ ప్రథమా విభక్తిలోను ఉండి, క్రియ 'పడు' అనే ప్రత్యయాన్ని కలిగి ఉంటుంది.

⇨ కర్తరి వాక్యాన్ని కర్మణీ వాక్యంలోనికి మార్చేటపుడు ప్రథమా విభక్తిలో ఉన్న కర్తకు తృతీయా విభక్తి ప్రత్యయం 'చేత' అను వాక్యాలలో కర్మ ద్వితీయా విభక్తిలో ఉండకపోవచ్చు.

| వాక్యం | కర్త | కర్మ | క్రియ |
|---|---|---|---|
| కర్తరి | ప్రథమ | ద్వితీయ | తృతీయ |
| కర్మణి | తృతీయ | ప్రథమ | బడుధాతువు చేరుతుంది |

1. క్రింది కర్తరి వాక్యాలను కర్మణి వాక్యంలోకి మార్చి రాయండి.

1. జానపదుడు ఉత్తరం వ్రాశాడు
జ. జానపదునిచే ఉత్తరం రాయబడెను
2. రైతులు పంటను పండించారు
జ. రైతులచేత పంటలు పండించబడ్డాయి
3. శివాజీ స్త్రీలను గౌరవించాడు
జ. శివాజీ చేత స్త్రీలు గౌరవించబడ్డారు
4. ఎర్రన వెన్నెల పాఠాన్ని రచించాడు
జ. ఎర్రన చేత వెన్నెల పాఠం రచింపబడింది.
5. శివాజీ సోన్ దేవుడిని మందలించాడు
జ. శివాజీ చేత సోన్‌దేవుడు మందలించబడ్డాడు.
6. హనుమంతుడు సముద్రాన్ని దాటాడు.
జ. హనుమంతుని చేత సముద్రం దాటబడింది.
7. మానవుడు నైతిక విలువలను పాటించాలి
జ. మానవుని చేత నైతిక విలువలు పాటించబడాలి.
8. ఎలుక వంటకమును భక్షించెను.
జ. ఎలుక చేత వంటకము భక్షించబడెను.
9. చిత్రగ్రీవం చీమను టక్కున ముక్కుతో పొడిచింది.
జ. చిత్రగ్రీవముచే చీమ టక్కున ముక్కుతో పొడవబడెను.
10. చంద్రుడిలోని మచ్చ విష్ణువు లాగా కనిపిస్తూ అలరిస్తున్నది.
జ. చంద్రుడులోని మచ్చ విష్ణువులాగా కనిపిస్తూ అలరించబడుతుంది.
11. వ్యాసుడు భిక్షా పాత్రను పగులగొట్టెను.
జ. వ్యాసునిచే భిక్షా పాత్ర పగులగొట్టబడెను.
12. నేను రాత్రి పొలంలో జాగారం చేశాను.
జ. నాచే రాత్రి పొలంలో జాగారం చేయబడెను.
13. రావణుడు సీతను అపహరించాడు.
జ. రావణునిచే సీత అపహరించబడెను.
14. నేనెన్నో పుస్తకాలు చదివాను.
జ. నాచే ఎన్నో పుస్తకాలు చదువబడెను.
15. యాచక వృత్తి సమస్త గౌరవాన్ని హరిస్తుంది.
జ. యాచక వృత్తిచే సమస్త గౌరవం హరించబడుతుంది.

**2. క్రింది కర్మణి వాక్యాలను కర్తరి వాక్యంలోకి మార్చి రాయండి.**

1. వరిచేలో కుప్పలు వేయబడ్డాయి.
జ. వరిచేలో కుప్పలు వేశారు.
2. సుగ్రీవుడిచే వాలి యుద్ధానికి ఆహ్వానించబడెను.
జ. సుగ్రీవుడు వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు.
3. స్త్రీల సమూహంచే మాకు గొప్ప ప్రేరణ ఇవ్వబడింది.
జ. స్త్రీల సమూహం మాకు గొప్ప ప్రేరణ ఇచ్చింది.
4. ప్రతి వాళ్ళచే ప్రశ్నించబడింది చరిత్ర సాగిన క్రమం.
జ. ప్రతివాళ్ళు ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని

# ప్రత్యక్ష - పరోక్ష వాక్యాలు

ప్రత్యక్ష కథనం (Direct Speech) : ఒక వ్యక్తి చెప్పిన మాటను అలాగే చెప్తే ప్రత్యక్ష కథనం అంటారు.

పరోక్ష కథనం (In Direct Speech) ఎవరో చెప్పిన దాన్ని మన మాటల్లో చెప్తే పరోక్ష కథనం అంటారు.

| ప్రత్యక్ష | - | పరోక్ష | ప్రత్యక్ష | - | పరోక్ష | ప్రత్యక్ష | - | పరోక్ష |
|---|---|---|---|---|---|---|---|---|
| నా | - | తన | నాతో | - | తనతో | వీరి | - | వారి |
| నేను | - | తాను, తన | నన్ను | - | తనను | వీరు | - | వారు |
| నాకు | - | తనకు | మా (యొక్క) | - | తమ (యొక్క) | వీరిది | - | వారిది |
| మమ్మల్ని | - | తమని | మాకు | - | తమకు | వీరిని | - | వారిని |
| నీవు | - | వాడు, అతడు, ఆమె | నాది | - | తనది | వీటిని | - | వాటిని |
| మేము | - | తాము | మనము | - | తాము | వీరికి | - | వారికి |
| మన (యొక్క) | - | తమ (యొక్క) | మమ్ము | - | తమను | ఇలాంటి | - | అలాంటి |
| మాది | - | తమది | నీ (యొక్క) | - | అతని (యొక్క) | రేపు | - | మరునాడు |
| నిన్ను | - | అతనిని, ఆమెని | | | ఆమె (యొక్క) | ఇన్ని | - | అన్ని |
| నీది | - | అతనిది, ఆమెది | నీకు | - | అతనికి, ఆమెకు | ఈ రోజు | - | ఆ రోజు |
| ఇవి | - | అవి | ఇది | - | అది | ఈ విధంగా | - | ఆ విధంగా |
| ఇప్పుడు | - | అప్పుడు | ఇక్కడ | - | అక్కడ | | | |
| ఇట్లు | - | అట్లు | ఇలా | - | అలా | | | |

## ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంలోకి మార్చుట.

1) ప్రత్యక్ష : "ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది" అని అందరనుకుంటున్నారు.
   పరోక్ష : ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరనుకుంటున్నారు.

2) ప్రత్యక్ష : "నేను కూడా ఆలోచనలో పడ్డాను, నిజమే కదా" అని రచయిత అనుకున్నాడు.
   పరోక్ష : తాను కూడ ఆలోచనలో పడ్డానని నిజమేకదాని రచయిత అనుకున్నాడు.

3) ప్రత్యక్ష : "నేను రాసే కవిత నా మనసులోని భావాలకు తార్కాణం" అన్నాడు కవి.
   పరోక్ష : తాను రాసే కవిత తన మనసులోని భావాలకు తార్కాణమని కవి అన్నాడు.

4) ప్రత్యక్ష : "నాకు యాత్రలు చేయడం ఇష్టం" అన్నాడు.
   పరోక్ష : తనకు యాత్రలు చేయడం ఇష్టమన్నాడు రవి.

5) ప్రత్యక్ష : "చిన్నప్పటి నుండి నాకు తెలుగు భాషంటే అభిమానము" అని రాము అన్నాడు.
   పరోక్ష : చిన్నప్పటి నుండి తనకు తెలుగు భాషంటే అభిమానమని రాము అన్నాడు.

6) ప్రత్యక్ష : "నేను నేటి సినిమాలను చూడలేక పోతున్నాను" అని రవి అమ్మతో అన్నాడు.
   పరోక్ష : తాను నేటి సినిమాలను చూడలేక పోతున్నాను అని అమ్మతో అన్నాడు.

7) ప్రత్యక్ష : "సుందరకాండ చదువు" అని ఉపాధ్యాయుడు నాతో అన్నాడు.
   పరోక్ష : సుందరకాండ చదువమని ఉపాధ్యాయుడు నాతో అన్నాడు.

## పరోక్ష కథనాన్ని ప్రత్యక్ష కథనంలోకి మార్చుట.

1) పరోక్ష కథనం : తాను అన్నం తిన్నానని రాము చెప్పాడు.
   ప్రత్యక్ష కథన : "నేను అన్నం తిన్నాను" అని రాము చెప్పాడు.

2) పరోక్ష కథనం : తన జీవితంలో ఎవరినీ మోసం చేయలేదని రాము చెప్పాడు.
   ప్రత్యక్ష కథనం: "నా జీవితంలో ఎవరినీ మోసం చేయలేదు" అని రాము చెప్పాడు.

3) పరోక్ష కథనం : ఉపాధ్యాయుడు నవ్యను "స్కూల్ యూనిఫారం ధరించి రాలేదేం" అని అడిగెను.
   ప్రత్యక్ష కథనం: స్కూల్ యూనిఫారం ధరించి రాలేదేమని ఉపాధ్యాయుడు నవ్యను అడిగెను.

4) పరోక్ష కథనం : వర్షంలో గొడుగు వేసుకొని వెళ్ళలేదేమని శ్రీను తండ్రి అరిచేవాడు.
   ప్రత్యక్ష కథనం: తండ్రి శ్రీని "వర్షంలో గొడుగు వేసుకొని వెళ్ళలేదేం?" అని అరిచేవాడు.

5) పరోక్ష కథనం : తన రచనలలో తన జీవితం ఉంటుందని ఒక రచయిత తన మిత్రునితో అంటున్నాడు.
   ప్రత్యక్ష కథనం: "నా రచనలలో నా జీవితం ఉంటుంది" అని ఒక రచయిత తన మిత్రునితో అంటున్నాడు.

6) పరోక్ష కథనం : వ్యక్తికి బహువచనం శక్తిని శ్రీశ్రీ చెప్పాడు.
   ప్రత్యక్ష కథనం: "వ్యక్తికి బహువచనం శక్తి" అని శ్రీశ్రీ చెప్పాడు.

7) పరోక్ష కథనం : తాను పాట పాడనని సీత చెప్పింది.
   ప్రత్యక్ష కథనం: "నేను పాట పాడను" అని సీత చెప్పింది.

8) పరోక్ష కథనం : జనానికి కావలసింది కడుపునిండా తిండిని, కంటి నిండా నిద్ర అని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించారు.
   ప్రత్యక్ష కథనం: "జనానికి కావలసింది కడుపు నిండా తిండిని, కంటి నిండా నిద్ర అని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించారు.

# అభ్యాసం - 1

1) సోన్ దేవుడు "దేవా! నన్ను మన్నింపుము" అని శివాజీతో పలిగాడు.
2) 'నేను రామాయణం చదివాను. నాకెంతో నచ్చింది" అని రాఘవేంద్ర అన్నాడు.
3) 'వరికుప్ప' చేలో నీరు పడ్డది, నీవు రావాలి' అని రచయితతో కోటయ్య అన్నాడు.
4) 'వఅద్దైన' చేను దున్నవద్దు' అని కవి అన్నాడు.
5) "ఈ పనిలో మేము ఎందరో స్త్రీలను కలిశాము" అని రచయిత్రులు అన్నారు.
6) "హనుమంతుడే సముద్రాన్ని దాటగలడు" అని జాంబవంతుడు ప్రకటించాడు.
7) "మేమంతా సినిమాకు వెళ్ళాము" అని రవి అన్నాడు.
8) "నాకు ఆశ్చర్యం కలిగించినది వేరొక విషయము" అని రచయిత అన్నాడు.
9) "మమ్మల్ని" చులకనగా చూస్తున్నారు" అని స్త్రీలు భావించారు.
10) "నాకు శివాజి అంటే ఇష్టం" అని లత అన్నది.
11) నా పెంపుడు ఏనుగు పేరు కరి, నాకు పెంపుడు పావురం కూడ ఉంది" అని రచయిత పలికాడు.
12) "నాకు రాముడూ, భరతుడు ఇద్దరు సమానము" అని కైక అన్నది.
13) "నా సైన్యంబును తోడుగా పంపిస్తాను" అని శివాజీ అన్నాడు.
14) "డబ్బు లేని కారణముగా నా చదువు ఆగిపోయింది" అని జానపదుడు అన్నాడు.
15) "నేనెప్పుడు పుట్టానో నాకు తెలియదు" అని కుర్రవాడు అన్నాడు.

# అభ్యాసం - 2

1) క్రింది వాటిలో సరైన పరోక్ష కథనాన్ని గుర్తించండి.
అ) 'నాకు కన్నీళ్ళు వచ్చాయి' అని వృద్ధుడు చెప్పాడు
ఆ) "తమకు కన్నీళ్ళు వచ్చాయని" వృద్ధుడు చెప్పాడు
ఇ) తనకు కన్నీళ్ళు వచ్చాయని వృద్ధుడు చెప్పాడు

2) క్రింది వాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
అ) 'మేము విశాఖ పట్నం వెళ్తాము' అని కమల అన్నది.
ఆ) తాము విశాఖ పట్నం వెళ్తామని కమల అన్నది.
ఇ) "నేను విశాఖపట్నం వెళ్తాను' అని కమల అన్నది.

3) క్రింది వాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
అ) 'తనకు వసింప తగదు' అని హిరణ్యకుడు అన్నాడు.
ఆ) 'నాకు వసింప తగదు' అని హిరణ్యకుడు అన్నాడు.
ఇ) తనకు వసింప తగదని హిరణ్యకుడు అన్నాడు.

4) క్రింది వాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
అ) 'మాకు రాము మాటలపై ఎంతో గౌరవమని' అని రాజు అన్నాడు.
ఆ) 'నాకు రాము మాటలపై ఎంతో గౌరవము' అని రాజు అన్నాడు.
ఇ) తమకు రాము మాటలపై ఎంతో గౌరవమని రాజు అన్నాడు.

5) క్రింది వాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
అ) "ఇన్ని మంచి అలవాట్లు ప్రతి వ్యక్తీ కలిగి ఉండాలి" అని గురూజీ అన్నారు.
ఆ) అన్ని మంచి అలవాట్లు ప్రతివ్యక్తీ కలిగి ఉండాలని గురూజీ అన్నారు.
ఇ) "అన్ని మంచి అలవాట్లు ప్రతి వ్యక్తీ కలిగి ఉండాలి" అని గురూజీ అన్నారు.

6) క్రింది వాటిలో సరైన పరోక్ష కథనాన్ని గుర్తించండి.
అ) "మమ్మల్ని కచేరి చేయటానికి రండి" అని పూజారి పిలిచారు.
ఆ) మమ్మల్ని "కచేరి చేయటానికి రండియని" పూజారి పిలిచారు
ఇ) తమని కచేరి చేయటానికి రండని పూజారి పిలిచారు

7) క్రింది వాటిలో సరైన పరోక్ష కథనాన్ని గుర్తించండి.
అ) 'ఈ ఇల్లు వీరిది' అని సీత కమలతో అన్నది.
ఆ) ఆ ఇల్లు వీరిదని సీత కమలతో అన్నది.
ఇ) 'ఆ ఇల్లు వీరిదని' సీత కమలతో అన్నది.

8) క్రింది వాటిలో సరైన పరోక్ష కథనాన్ని గుర్తించండి.
అ) "తనకు పిల్లలంటే ఇష్టం" అని రవి అన్నాడు.
ఆ) నాకు పిల్లలంటే ఇష్టం అని రవి అన్నాడు.
ఇ) తనకు పిల్లలంటే ఇష్టమని రవి అన్నాడు.

9) క్రింది వాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
అ) కుప్ప పల్లాన్ని పడ్డదని అన్నాడు కోటయ్య
ఆ) 'కుప్ప పల్లాన్ని పడ్డది' అని అన్నాడు కోటయ్య
ఇ) "కుప్ప పల్లాన్ని పడ్డది అని" అన్నాడు కోటయ్య

10) క్రింది వాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
అ) 'మేమంతా సంతకు వెళ్ళాము' అని సీత అన్నది.
ఆ) తామంతా సంతకు వెళ్ళామని సీత అన్నది
ఇ) 'నేను సంతకు వెళ్ళాను' అని సీత అన్నది.

11) క్రింది వాటిలో సరైన ప్రత్యక్ష కథనాన్ని గుర్తించండి.
అ) తాము కడప వెళ్తున్నామని గీత అన్నది.
ఆ) 'తాను కడప వెళ్తుందని' గీత అన్నది.
ఇ) 'మేము కడప వెళ్తున్నాం' అని గీత అన్నది.

# వ్యతిరేకార్థక వాక్యాలు

## ప్రశ్నలు అడిగే విధానం

**1. ఇచ్చిన వాక్యాన్ని వ్యతిరేకార్థక వాక్యం రాయడం**
**2. కొన్ని పదాలలో వ్యతిరేకార్థక పదాన్ని గుర్తించటం**
**3. ఇచ్చిన వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఎలా మారుతుందో ఖాళీల రూపంలో పూరించడం**

ఏదైనా ఒక వాక్యానికి వ్యతిరేకమైన అర్థాన్ని ఇచ్చే వాక్యాలను వ్యతిరేకార్థక వాక్యాలు అంటారు.

1. సోన్‌దేవుడు శివాజీ ఆజ్ఞను పాటించాడు.
జ. సోన్‌దేవుడు శివాజీ ఆజ్ఞను పాటించలేదు.
2. యవనదేశ పుణ్యస్త్రీని తల్లివలె గౌరవించాడు.
జ. యవనదేశ పుణ్యస్త్రీని తల్లివలె గౌరవించలేదు.
3. శివాజీ సోన్‌దేవునిపై కోప్పడ్డాడు.
జ. శివాజీ సోన్‌దేవునిపై కోప్పడలేదు.
4. అమరావతిలో శాసనాలు లిఖించారు.
జ. అమరావతిలో శాసనాలు లిఖించలేదు.
5. బౌద్ధ భిక్షువులు ఉపాసకులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.
జ. బౌద్ధ భిక్షువులు ఉపాసకులు ఈ ఉత్సవంలో పాల్గొనలేదు.
6. నీటిబోదెకు దగ్గర ఉన్న చేలో కోటయ్య కుప్పవేశాడు.
జ. నీటిబోదెకు దగ్గర ఉన్న చేలో కోటయ్య కుప్పవేయలేదు.
7. అమ్మ, తమ్ముని పక్షం వహించింది.
జ. అమ్మ, తమ్ముని పక్షం వహించలేదు.
8. ఎలుక పాత్రలో ఉన్న అన్నం తినిపోయింది.
జ. ఎలుక పాత్రలో ఉన్న అన్నం తినిపోలేదు.
9. సంపద రహస్యంగా వచ్చి చేరుతుంది.
జ. సంపద రహస్యంగా వచ్చి చేరదు.
10. గోడలపై గుర్రాలు, జింకల చిత్రాలు గీశారు.
జ. గోడలపై గుర్రాలు, జింకల చిత్రాలు గీయలేదు.
11. వెన్నెల రాత్రిని పగలుగా మారుస్తున్నది.
జ. వెన్నెల రాత్రిని పగలుగా మార్చడం లేదు.
12. నాకు క్రికెట్ ఆడటం ఇష్టం.
జ. నాకు క్రికెట్ ఆడటం ఇష్టం లేదు.
13. ఆ సన్యాసి చెప్పగా విని బాధపడ్డాను.
జ. ఆ సన్యాసి చెప్పగా విని బాధపడలేదు.
14. ఆ రాత్రి అంతా పొలాలలో జాగారం చేశాం.
జ. ఆ రాత్రి అంతా పొలాలలో జాగారం చేయలేదు.

### అభ్యాసం - 1

క్రింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.

1) కూడి, చదివి, అరవక, తీసి
2) పాడక, చేసి, చూసి, తిని
3) కూర్చొని, తీసుకొని, చదవక, తెలిసి
4) వ్రాసి, నిలుచొని, కూర్చోక, పట్టి
5) తీసి, రాసి, పట్టుకొని, అనక
6) విని, చదివి, వెళ్ళి, తినక
7) చేసి, వచ్చి, ఆడి, చదవక
8) చవక, రండి, చూసి,స వేసి
9) రాసి, వెళ్ళక, కూర్చొని, నిలిచి
10) చేసి, పడి, ఆడక, త్రాగి

### అభ్యాసం - 2

క్రింది వాక్యాలను వ్యతిరేకార్థంలో మార్చినపుడు ఎలా మారుతుందో గమనించి ఇచ్చిన ఖాళీలు పూరించండి.

1. శివాజీ దుర్గాన్ని జయించాడు.
శివాజీ ...........................
2. అందరూ ప్రగతి సాధించాలి
అందరూ ..........................
3. అమరావతి చిరకాలం వెలుగొందాలి
అమరావతి ...........................
4. అందరూ ధర్మాన్ని ఆశ్రయించాలి
అందరూ .........................
5. హనుమంతుడు సముద్రాన్ని దాటాడు
హనుమంతుడు .....................
6. చక్రం కనుక్కొన్న రోజు చాలా ముఖ్యం
చక్రం ...........................
7. సూర్యుడు అస్తమిస్తున్నాడు
సూర్యుడు .............................
8. చిత్రగ్రీవం ఎగరటం లేదు
చిత్రగ్రీవం ........................
9. శ్రీరాముడు శివధనుస్సును విరిచాడు
శ్రీరాముడు .............................
10. శ్రీరాముడు తండ్రి మరణ వార్త విని విలపించాడు
శ్రీరాముడు తండ్రి ............................
11. రెండు యోజనాల దూరంలో 'పంచవటి' ఉంది
రెండు ................................
12. రావణుడు మారీచుడి మాటలను పెడచెవిన పెట్టాడు
రావణుడు ......................................
13. పల్లెలు కనువిందు చేస్తాయి
పల్లెలు ........................
14. 'వెన్నెల అంతట ప్రకాశించలేదు'
వెన్నెల ..........................